ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి


విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY




ఆదివారం 17 మే 2026 | సంపుటి: 28 సంచిక: 50 | Sunday 17 May 2026 | Vol.No 28 Issue No .50 | హైదరాబాద్ Hyderabad | పేజీలు: 12+12 | వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA | www.visionandhra.in

# పెట్రో ధరల పెంపు.. ప్రజల నెత్తిన పిడుగు..

- ఈ నిర్ణయంతో అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం
- ధరల పెంపు దారుణం అంటూ ఎక్స్‌లో సిఎం రేవంత్ పోస్ట్



హైదరాబాద్,మే16 : పెట్రో ధరల పెంపు వల్ల నిత్యావసరాల ధరలు పెరిగి సామాన్యుల పాలిట పిడుగుపాటు అవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై స్పందించారు. నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న పెట్రోల్, డీజిల్ ధరల పెంపు నిర్ణయం ఏ మాత్రం సమర్థనీయం కాదని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం చూపుతుందని తెలిపారు.మోదీ ప్రభుత్వ అసమర్థ పాలన, అనాలోచిత విధానాల కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందని సీఎం విమర్శించారు. ఆత్మనిర్భర్ కేవలం ఓట్లు రాల్చే నినాదమే తప్ప.. ఫలితాలు తెచ్చిన పాలసీ కాదన్నది తేలిపోయిందని సీఎం అన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు దెబ్బతిన్నాయని... యువత ఉపాధికి గ్యారెంటీ లేని పరిస్థితి దాపురించిందని వ్యాఖ్యానించారు. రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామన్న హామీ ఒట్టి మాటగా మిగిలిందన్నారు. గత పదేళ్లుగా రూపాయి విలువ పతనమవుతూ వస్తోందని... ఇప్పుడు ఆ పతనం మిగతా2లో..

## ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక

- 18నుండి 23వరకు క్రీడా పర్యాటక వారోత్సవాలు
- జిల్లా కలెక్టర్లతో సిఎస్ టెలీకాన్ఫరెన్స్



హైదరాబాద్,మే16 : ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 18 తేదీ నుండి 23వ తేదీ వరకు నిర్వహించే యువజన, క్రీడా, పర్యాటక వారోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మే 18 నుండి 23 వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమాల నిర్వహణపై స్పెషల్ సిఎస్ లు జయేష్ రంజన్, వాణి ప్రసాద్ లతో కలసి శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మిగతా2లో..

## జూన్ 25 నుంచి సర్ ప్రక్రియ

- ఇంటింటికి వెళ్లి బిఎల్‌వోల పరిశీలన
- సీఈవో సుదర్శన్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,మే16 :దేశ వ్యాప్తంగా సర్ పక్రియ ప్రారంభమైందని.. తెలంగాణలో జూన్ 25 నుంచి ఈ పక్రియ మొదలవుతుందని సీఈవో సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఇంటింటికీ వెళ్లి బీఎల్‌వో లు ప్రత్యేక సర్వే చేస్తారని అన్నారు. ప్రతి ఓటరుకూ ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తారని.. ప్రతి ఇంటినీ కనీసం మూడు సార్లు బీఎల్‌వో సందర్శిస్తారని మిగతా2లో..

## మన సంస్కృతీసంప్రదాయాలు చిరస్మరణీయం

- నెదర్లాండ్స్ పర్యనటలో ప్రధాని మోడీ
- మోడీకి ప్రవాసభారతీయులు ఘన స్వాగతం
- సెమీ కండక్టర్ల విషయంలో భారత్ దూసుకెళ్తోందని వెల్లడి
- యూనికార్న్ సంస్థలు వందకు చేరాయని ప్రకటన



న్యూఢిల్లీ,మే16 : సెమీకండక్టర్ల విషయంలో భారత్ కీలక ముందడుగు వేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారతదేశం అభివృద్ధిలో దూసుకెళ్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో ఉందని చెప్పారు. దేశంలో ప్రస్తుతం నెలకు 20 బిలియన్ డాలర్ల డిజిటల్ ట్రాన్సాక్షన్లు జరుగుతున్నాయని తెలిపారు. భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే ఉండేవని.. ప్రస్తుతం అవి 100కు చేరాయన్నారు. సెమీకండక్టర్ల అంశంలోనూ భారత్ ముందడుగు వేసిందని.. ఆ దిశగా పనులు కూడా జరుగుతున్నాయని పేర్కొన్నారు. నెదర్లాండ్స్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ.. ది హేగ్ నగరంలో ప్రవాస భారతీయులను కలిశారు. వారితో మాటామంతీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐలపై ప్రశంసలు కురిపించారు. లక్ష్యాలను అధిగమించి వారు పని చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా సాంస్కృతిక మిగతా2లో..

## విదేశీ పర్యటనలపై పన్ను అంటూ కథనాలు

- ఓ టీవీ ఛానల్ కథనంపై మోడీ స్పందన,
- అలాంటిదేమీ లేదంటూ ఎక్స్‌లో పోస్ట్



న్యూఢిల్లీ,మే16 : విదేశీ పర్యటనలపై కూడా కేంద్ర ప్రభుత్వం పన్ను లేదా సర్‌చార్జ్ విధించేందుకు యోచిస్తోందంటూ వచ్చిన వార్తలపై ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. ఆ కథనంలో నిజమనేదే లేదని తేల్చి చెప్పారు. పశ్చిమాసియా ఘర్షణలతో ముడిచమురు ధరలు పెరగడం, రూపాయి మారకం విలువ అంతకంతకూ పతనం అవుతున్న నేపథ్యంలో ఆర్థిక రంగంపై ఒత్తిడి తగ్గించేందుకు ప్రభుత్వం విదేశీ పర్యటనలపై మిగతా2లో..

## పోలీసులకు లొంగిపోయిన భగీరథ

- లాయర్ల సమక్షంలో అప్పగించానన్న బండి
- నార్సింగ్ వద్ద అదుపులోకి తీసుకున్నట్లు పోలీసుల వెల్లడి



హైదరాబాద్,మే16 : పోక్సో కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి సాయి భగీరథ్ ఎట్టకేలకు పోలీసుల మిగతా2లో..

## మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు

- నమ్మకమైన బ్యాంక్‌గా స్త్రీనిధి ఎదగాలి
- మంత్రి సీతక్క సూచన

హైదరాబాద్,మే16 : ఉద్యోగులు హక్కులతో పాటు విధులు కూడా గుర్తుంచుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. స్త్రీనిధి సంస్థను అందరం కాపాడుకోవాలన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు స్త్రీనిధి తోడ్పాటు అందిస్తోందని వెల్లడించారు. మైక్రో ఫైనాన్స్ బాధల నుంచి మహిళలకు విముక్తి కోసం స్త్రీనిధి ఏర్పాటయిందని తెలిపారు. ఇప్పటివరకు రూ.24 వేల కోట్ల రుణాలు పంపిణీ చేసిన స్త్రీనిధి అని చెప్పారు. 32 లక్షల మహిళలకు మిగతా2లో..



## ఉగ్రవాదులను ఉసికొల్పితే అంతే సంగతులు

- భూమ్మీద ప్రపంచ పటంలో పాక్ ఉండదు
- పాక్‌ను నేరుగా హెచ్చరించిన ఆర్మీ చీఫ్ ద్వివేదీ



న్యూఢిల్లీ,మే16 : ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తూ భారత్‌పై దాడులు కొనసాగిస్తే ప్రపంచపటంలో పాకిస్థాన్ అస్తిత్వమే ప్రమాదంలో పడుతుందని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది హెచ్చరించారు. భౌగోళికంగా ఉండాలా లేక చరిత్రలో కలిసిపోవాలా అనేది పాకిస్థాన్ తేల్చుకోవాలని వార్నింగ్ ఇచ్చారు. భారత్‌పై దాడులు చేసే ఉగ్రవాద సంస్థలకు మద్దతు ఇవ్వడం ఆపాలని ఆయన పాక్‌ను హెచ్చరించారు. దేశ భద్రత విషయంలో భారత్ ఎలాంటి రాజీకీ వెళ్లదని, అవసరమైతే కఠిన చర్యలు తీసుకునేందుకు భారత సైన్యం సిద్ధంగా ఉందని ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు. ఉగ్రవాదులను, వారి మిగతా2లో..

## ఐసిస్ టెర్రరిస్ట్ అబూ బిలాల్ అల్ మినుకీ హతం

- నైజీరియాతో కలసి అంతమొందించిన అమెరికా
- మోస్ట్‌వాంటెడ్ ఉగ్రవాదిని అంతమొందించినట్లు ట్రంప్ ప్రకటన



వాషింగ్టన్,మే16 : ఉగ్రసంస్థ ఐసిస్‌కు చెందిన మరో మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టును మట్టుపెట్టామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ప్రకటించారు. నైజీరియా దళాలతో కలిసి అమెరికా దళాలు ఐసిస్ టెర్రరిస్టు అబూ బిలాల్ అల్ మినుకీని మిగతా2లో..


## నీట్ పేపర్ లీక్ వ్యవహారం

- ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించండి
- మోడీని డిమాండ్ చేసిన రాహుల్



న్యూఢిల్లీ,మే16 : సంచలనం సృష్టించిన 'నీట్' ప్రశ్నాపత్రం లీక్‌కు సంబంధించి కేంద్రంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ శనివారంనాడు విమర్శలు కొనసాగించారు. తక్షణం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం మిగతా2లో..

## ఏపీ ఐసెట్-2026 ఫలితాల విడుదల




అమరావతి,మే16 : ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించిన ఏపీ ఐసెట్–2026 ఫలితాలను మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా పరీక్షలో మొత్తం 91.41 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు వెల్లడించారు. ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఈ పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు హాజరయ్యారు. ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. విద్యార్థులు తమ హాల్‌టికెట్ నంబర్ ద్వారా ఫలితాలను చెక్ చేసుకోవచ్చని సూచించారు.

## పేదరికం లేని సమాజామే లక్ష్యం

- స్వచ్ఛత మన జీవితంలో భాగం కావాలి,
- ఎక్కువమంది పిల్లలే మనకు సంపద
- స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సిఎం చంద్రబాబు



శ్రీకాకుళం,మే16 : పేదరికం లేని సమాజం చూడాలనేదే తన కోరిక అని సీఎం చంద్రబాబు అన్నారు. సమాజం మారితే స్వచ్ఛాంధ్ర సాకారమవుతుందని చెప్పారు. శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు.. స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తలసరి ఆదాయం పెంచాలనేది తన ప్రధాన లక్ష్యమన్నారు. సంపద సృష్టించి పేదవాళ్లకు పంచాలి. ఆర్థిక అసమానతలు తగ్గించాలి. ప్రభుత్వానికి మంచిపేరు వచ్చిందంటే అది అధికారుల వల్లే వస్తుంది. స్వచ్ఛాంధ్ర– స్వర్ణాంధ్రతో స్వచ్ఛత వైపు అడుగులు వేస్తున్నాం. స్వచ్ఛమైన ఆలోచనలు చేయాలి. అదే మనకు మిగతా2లో..

## కాకినాడ జిల్లాలో ఘోర ప్రమాదం

- రోడ్డు దాటుతున్న కూలీలపై దూసుకెళ్లిన టిప్పర్
- ప్రమాదంలో నలుగురు మహిళా కూలీల దుర్మరణం
- ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన డిప్యూటి సిఎం



కాకినాడ,మే16 : జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కోవూరు బ్రిడ్జి వద్ద శనివారం జరిగిన ఒక ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు ఉపాధి హామీ కూలీలు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. రోడ్డు దాటుతున్న కూలీలను..



టిప్పర్ లారీ బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం సంభవించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉపాధి హామీ పనుల నిమిత్తం కూలీలు రోడ్డు దాటుతున్నారు. అదే సమయంలో వేగంగా దూసుకొచ్చిన ఓ టిప్పర్ మిగతా2లో..

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువతలో క్రీడా స్ఫూర్తి, దేహదారుఢ్యం, సామాజిక చైతన్యం, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకై ఈ కార్యక్రమాలను చేపట్టినట్టు తెలిపారు. అదేవిధంగా పర్యాటక ప్రాంతాలపై ప్రజల్లో పెద్ద ఎత్తున చైతన్యం కల్పించాలని, పర్యాటక ప్రాంతాలను ప్రజలు సందర్శించేలా తగు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రధానంగా స్పోర్ట్స్ కార్యక్రమాలను రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో నిర్వహించాలన్నారు. ప్రతీ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, యువజన సంఘాలను భాగస్వామ్యం చేయాలన్నారు. ఈనెల 18న నిర్వహించే 'ఫిట్- తెలంగాణా థీమ్ తో రాష్ట్ర , జిల్లా కేంద్రాలలో 5ఐ రన్, అదేవిధంగా అన్ని మండల కేంద్రాలలో వ్యాకథాన్, యోగ తదితర కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. తెలంగాణలో పర్యాటక రంగానికి ఉన్న అపారమైన అవకాశాలను ప్రపంచానికి చాటి చెప్పేందుకు ఈ వారోత్సవాలు దోహదపడతాయని, దీనిలో భాగంగా ఈ వారం రోజులు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని అన్ని మ్యూజియంలలో ఉచిత ప్రవేశం కల్పించనున్నట్టు వెల్లడించారు. అదేవిధంగా జిల్లాల్లో కొనసాగుతున్న ధాన్యం కొనుగోళ్లపై కూడా జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోళ్లలో ఎక్కడ జాప్యం లేకుండా, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

# జూన్ 25 నుంచి సర్ ప్రక్రియ

చెప్పారు. కొత్త ఓటర్ల వివరాలను ఫారం-6లో ప్రత్యేకంగా నమోదు చేస్తారన్నారు. వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లోనూ ఎన్యుమరేషన్ అవకాశం ఉందని తెలిపారు. హెల్ప్‌లైన్ 1950తో పాటు కాల్ యువర్ బిఎల్‌వో సదుపాయం కల్పించినట్లు చెప్పారు. ఎన్యుమరేషన్ దశలో ఫారం తప్ప అదనపు పత్రాలు అవసరం లేదని సీఈవో తెలిపారు. ఫారం ఇచ్చిన వారందరి పేర్లు డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో చేర్చుతారని, ఫారం ఇవ్వని ఓటర్ల జాబితా బూత్ వారీగా ప్రదర్శిస్తారని తెలిపారు. డ్రాఫ్ట్ రోల్స్ తర్వాత అభ్యంతరాలను స్వీకరిస్తామని చెప్పారు. పుట్టిన తేదీ ఆధారంగా పత్రాల సమర్పణకు నిబంధనలు వర్తిస్తాయన్నారు. 1987 జూలై 1కు ముందు పుట్టిన వారికి ఒకే పత్రం సరిపోతుందని.. 1987 - 2004 మధ్య పుట్టిన వారికి తల్లిదండ్రుల వివరాలు కూడా తప్పనిసరి అని చెప్పారు. 2004 తర్వాత జన్మించిన వారికి తల్లిదండ్రుల పత్రాలు తప్పనిసరన్నారు. 2002లో రాష్ట్రంలో సర్ చేశారని సీఈవో తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండాలన్నదే ఎస్ఐఆర్ ఉద్దేశమన్నారు. రాష్ట్రంలో 3.45 కోట్ల ఓటర్లు, 35 వేల పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. పొలిటికల్ పార్టీలకు కూడా దీనిపై సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎన్యుమరేషన్ తర్వాత డ్రాఫ్ట్ విడుదల చేస్తామని.. అందులో చూసుకొని ఓటర్లు మార్పు, చేర్పులు చేసుకోవచ్చని సీఈవో సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి సర్వే, జూలై 31న డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా విడుదల ఉంటుందని అన్నారు. జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుంది. అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితా విడుదల విడుదల చేస్తారు.

## విదేశీ పర్యటనలపై పన్ను అంటూ కథనాలు

తాత్కాలికంగా పన్ను విధించేందుకు యోచిస్తోందని సీఎన్‌బీసీఒక కథనాన్ని ప్రసారం చేసింది. ఈ కథనంపై ప్రధాని ఘాటుగా స్పందించారు. 'ఇది పూర్తిగా అసత్యం. ఈ కథనంలో వాస్తవమనేదే లేదు. విదేశీ పర్యటనలపై ఆంక్షలు విధించే ప్రశ్నే లేదు. వ్యాపార నిర్వహణ, ప్రజల జీవనాన్ని మరింత సౌకర్యవంతంగా మార్చేందుకు మేము కట్టుబడి ఉన్నాము' అని ప్రధాని ఎక్స్ వేదికగా స్పష్టతనిచ్చారు. ప్రధాని పోస్టు తరువాత ఆ వార్తా ఛానల్ కూడా తన కథనాన్ని ఉపసంహరించుకుంది. తమ కథనంలో కచ్చితత్వం లోపించిందని అంగీకరించింది. ఈ తప్పిదానికి విచారం వ్యక్తం చేస్తున్నామంటూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టింది. దేశంలో ఇంధన రంగంలో గడ్డు పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ప్రధాని శుక్రవారం యూఏఈలో పర్యటించారు. భారత్‌లో వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలకు సంబంధించి యూఏఈతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. దేశీయ ఇంధన రంగ భద్రత, ధరల హెచ్చుతగ్గుల నుంచి రక్షణ దిశగా ఈ ఒప్పందం కుదిరింది.

## మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు

రుణాలు అందించిందని స్పష్టం చేశారు. తెలంగాణ మహిళలకు నమ్మకమైన బ్యాంక్‌గా స్త్రీనిధి ఎదగాలన్నారు. ఇతర రాష్ట్రాలు కూడా తెలంగాణ స్త్రీనిధి మోడల్‌ను అనుసరిస్తున్నాయని.. మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడుతున్న స్త్రీ నిధి బ్యాంక్‌పై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. తప్పుడు ఆరోపణలు వస్తే వెంటనే వెరిఫై చేసి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అప్పుడు ఆరోపణలతో సంస్థ ప్రతిష్ట దెబ్బతినకూడదని మంత్రి వివరించారు. మహిళల అభివృద్ధే సమాజ అభివృద్ధికి పునాది అని చెప్పారు. చిన్న వ్యాపారాలు, గృహాధారిత ఉపాధికి ప్రభుత్వం ప్రోత్సాహం అందింది. ఆదివాసీ మహిళల ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తున్నాం. స్త్రీనిధి మహిళల కోసం మహిళల ఆధ్వర్యంలో నడిచే సంస్థ. స్త్రీనిధిని కాపాడుకోవాలి. ఉద్యోగ అనుకూల ప్రభుత్వం మా ప్రభుత్వం. స్త్రీ నిధి ఏర్పాటులో, దాన్ని విజయవంతం చేయడంలో కృషిచేసిన విద్యాసాగర్ రెడ్డికి అభినందనలు. నూతన నాయకత్వంలో ఈ సంస్థ మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నానని మంత్రి సీతక్క వెల్లడించారు.

# పేరికం లేని సమాజామే లక్ష్యం

మంచి చేస్తుంది. అలవాట్లు మారాలి.. తద్వారా సమాజం మారుతుంది. గత 16 నెలలుగా స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర నిర్వహిస్తున్నాం. వ్యర్థాల నుంచి కరెంట్ ఉత్పత్తి చేస్తున్నాం. ఒకప్పుడు నా పాదయాత్రల సమయంలో చెత్తే ఎక్కువ కనిపించేది. చెత్త నుంచి సంపద సృష్టించడానికి పార్కులు ఏర్పాటు చేశాం. సింగిల్ యూజ్ ఎ÷-లాస్టిక్‌ను నిషేధించాలి. గత 23 నెలల్లో రాష్ట్రానికి రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలతో మన పిల్లలకు 24 లక్షల ఉద్యోగాలు వస్తాయి. విశాఖకు గూగుల్ తీసుకొచ్చాం. పరిశ్రమలతో ఉత్తరాంధ్రకే వలసలు రావాలని చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు కుటుంబ నియంత్రణ పాటించాలని చెప్పాం. పిల్లలే సంపద అని ఇవాళ చెబుతున్నా. మూడో బిడ్డ పుట్టిన వెంటనే రూ.30 వేలు ఇస్తాం. నాలుగో బిడ్డ పుడితే.. రూ.40 వేలు ఇస్తాం. పిల్లలు భారమనుకోకూడదు.. వాళ్లే సంపద అని గుర్తించాలి. తల్లికి వందనం కింద రూ.15 వేలు అందిస్తున్నాం. భగవంతుడు కరుణిస్తే.. ఈ మొత్తాన్ని పెంచుతాం అని అన్నారు. గత ఐదేళ్లు గొడ్డలి పార్టీ చేసిన అరాచకం చూశాం. ప్రజల ఆస్తులన్నీ మార్చేసి గందరగోళం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల భూముల జోలికి ఎవరూ రాకుండా చర్యలు చేపట్టాం. భూ తగాదాలు లేకుండా చేసే బాధ్యత కూటమి ప్రభుత్వానిది.

# ఉగ్రవాదులను ఉసికొల్పితే అంతే సంగతులు

మద్దతుదారులను భారత్ ఒకే విధంగా పరిగణిస్తుందని, అందరిపై కఠిన చర్యలు తీసుకుంటుందని పునరుద్ఘాటించారు. అలాగే గతేడాది పహల్గాం దాడికి ప్రతిస్పందనగా నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' గురించి కూడా ద్వివేది మాట్లాడారు. పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాల ఉనికిని 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ప్రపంచానికి తెలియజేశాం. ఉగ్ర స్థావరాలకు సంబంధించిన ఆధారాలు అందజేశాం. పాకిస్థాన్ ఇప్పటికైనా తన తీరు మార్చుకోవాలి. ఆపరేషన్ సిందూర్ రెండో వెర్షన్ మరింత తీవ్ర స్థాయిలో ఉంటుంది. భారత ప్రభుత్వం ఎప్పుడూ దేశ పౌరుల రక్షణ, శ్రేయస్సు విషయంలో రాజీ పడదు. తన మార్గంలో ఎవరైనా అడ్డంకులు సృష్టిస్తే దీటుగా స్పందిస్తుంది' అని ద్వివేది తేల్చి చెప్పారు. ఒవకేళ పాకిస్థాన్ ఉగ్రవాదులను పోషించి, వాళ్లను ఇండియా మీదకు ఉసి గొల్పుతే, అప్పుడు ఆ దేశం ఈ భూమ్మీద ఉండాలా లేదా అన్న అంశాన్ని వాళ్లే నిర్ణయించు కోవాల్సి ఉంటుందన్నారు. చరిత్రలో ఆ దేశానికి స్థానం ఉండాలంటే ఉగ్రవాదులను పెంచి పోషించరాదన్నారు. మానేక్‌షా సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఒకవేళ ఆపరేషన్ సింధూర్ చేపట్టడానికి దారి తీసిన పరిస్థితులు మళ్లీ వస్తే ఏం చేస్తారని ఆయన్ను ప్రశ్నించారు. జనరల్ ద్వివేది తన వ్యాఖ్యల్లో పాకిస్తాన్‌కు నేరుగా వార్నింగ్ ఇచ్చారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఇండియా నిలుస్తుందన్నారు. గత ఏడాది మే 7వ తేదీన పాక్‌పై ఆపరేషన్ సింధూర్ చేపట్టిన విషయం తెలిసిందే. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్న ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశారు. ఆ తర్వాత పాక్ దాడులు చేసినా.. ఇండియా వాటిని తిప్పికొట్టింది. సుమారు 88 గంటల పాటు రెండు దేశాలు యుద్ధం కొనసాగించాయి. మే 10వ తేదీ రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ జరిగింది.

## పెట్రో ధరల పెంపు.. ప్రజల నెత్తిన పిడుగు..

పరాకాష్ఠకు చేరిందని అన్నారు. ఈ పరిస్థితుల్లో ఇరాన్ - ఇజ్రాయిల్ యుద్ధాన్ని సాకుగా చూపి పెట్రోల్, డీజిల్ రేట్లను పెంచడం సామాన్యుల నడ్డి విరచడమే అంటూ విరుచుకుపడ్డారు. ప్రపంచంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపామని ఘనంగా ప్రకటించుకుంటున్న మోదీ ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఎలా సమర్థించుకుంటుందని రేవంత్ ప్రశ్నించారు. ఇటీవల జరిగిన నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంత ఎన్నికలకు ముందు మోదీ ప్రభుత్వం 'పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచం' అని పదే పదే ప్రకటించిందని గుర్తుచేశారు. ఫలితాలు వచ్చి పది రోజులు కూడా గడవకముందే రూ.3 కు పైగా ధరలు పెంచడం ప్రజల నమ్మకాన్ని వంచించడమే అని అన్నారు. కేవలం ఓట్ల కోసం, ఎన్నికల్లో విజయం కోసం మోదీ అబద్ధాలు చెబుతారని ప్రజలు భావిస్తున్నారని... ఇది విశ్వాస ఘాతుకం అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ రేవంత్ రెడ్డి ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## మన సంస్కృతీసంప్రదాయాలు

# చిరస్మరణీయం

కార్యక్రమాలతో ప్రధానికి ఘనస్వాగతం లభించింది. ప్రవాస భారతీయులతో కరచాలనం, మాటామంతీ నిర్వహించారు. నెదర్లాండ్స్ నాయకత్వంతో ఎప్పుడు మాట్లాడినా ప్రవాస భారతీయులను ఎంతో ప్రశంసించేవారని ప్రధాని గుర్తు చేసుకున్నారు. హేగ్ నగరం భారతీయ స్నేహానికి సజీవ చిహ్నంగా మారిందన్నారు. కాలం మారినా.. భారతీయ సంస్కృతి మారలేదని కొనియాడారు. ఈ సందర్భంగా ఈయూ దేశాలనుద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. డిజిటల్ చెల్లింపుల్లో భారత్ అగ్రస్థానంలో ఉంది. నెలకు 20 బిలియన్ డాలర్ల విలువైన డిజిటల్ చెల్లింపులు జరుగుతున్నాయి. భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే ఉండేవి. ఇప్పుడు 100కిపైగా ఉన్నాయి. భారత్‌లో సెమీ కండక్టర్ ప్లాంట్ల పనులు జరుగుతున్నాయి. మేడిన్ ఇండియా చిప్‌లు తయారవుతున్నాయి. ఏఐ సమ్మిట్, జీ20 సమావేశాలను విజయవంతంగా నిర్వహించగలిగాం. భారత్‌లో 90 కోట్ల మంది ఓటర్లుగా నమోదయ్యారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో 64 కోట్ల మంది ఓటు వేశారు. ఈయూ దేశాల జనాభా మొత్తం కలిపినా 64 కోట్ల మంది కూడా లేరని మోదీ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. 'ఇంతటి ప్రేమ, ఉత్సాహాన్ని చూసి నెదర్లాండ్స్‌లో ఉన్నానన్న సంగతి ఒక్క క్షణం మర్చిపోయాను. భారతదేశంలోనే ఓ ఉత్సవానికి హాజరైనట్లు అనిపించింది. భారత స్నేహానికి ది హేగ్ సజీవ చిహ్నంగా మారిందని అనిపిస్తోంది. నేను నెదర్లాండ్స్ నాయకత్వంతో మాట్లాడిన ప్రతిసారీ వారు ప్రవాస భారతీయులను ప్రశంసిస్తూనే ఉంటారు. నెదర్లాండ్స్ సమాజానికి, ఆర్థిక వ్యవస్థకు మీరు చేసిన సేవకు ప్రతి భారతీయుడు గర్వపడుతున్నాడు. మీ పూర్వీకులు ఇక్కడికి వచ్చినప్పుడు ఎన్నో విషయాలను వదిలేశారు. కానీ కొన్ని విషయాలు ఎల్లప్పుడూ వారితోనే ఉండిపోయాయి. భారతదేశ మట్టి పరిమళం, పండుగల జ్ఞాపకాలు, భక్తి గీతాల రాగాలు, పూర్వీకులు అందించిన విలువలు వారితోనే ఉన్నాయి. కాలక్రమేణా ఎన్నో సంస్కృతులు కనుమరుగయ్యా యనే వాస్తవానికి మానవ చరిత్రే సాక్ష్యం. కానీ భారతదేశ విభిన్న సంస్కృతి ఇప్పటికీ మన ప్రజల హృదయాల్లో బలంగా ఉంది. తరాలు మారాయి, దేశాలు మారాయి, పరిసరాలు మారాయి, కానీ కుటుంబ విలువలు, మనం ఒక సమూహానికి చెందినవారమనే భావన ఎన్నడూ మారలేదు. సరిగ్గా 12 ఏళ్ల క్రితం ఇదే రోజున, 2014 మే 16న లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. దశాబ్దాల తర్వాత భారతదేశంలో సంపూర్ణ మెజారిటీతో స్థిరమైన ప్రభుత్వం ఏర్పడింది. అప్పటి నుంచి కోట్లాది మంది భారతీయుల నమ్మకం నన్ను ఆగనివ్వదు, అలసిపోనివ్వదు' అని చెప్పుకొచ్చారు.

# కాకినాడ జిల్లాలో ఘోర ప్రమాదం

లారీ వారిపైకి దూసుకెళ్లింది. లారీ వేగాన్ని నియంత్రించలేకపోవడంతోనే ఈ ఘోర ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. చనిపోయిన కూలీలు.. సత్యవతి, కృష్ణమ్మ, చిట్టెమ్మ, అన్నవరంగా గుర్తించారు. వీరంతా స్థానిక చీడిగ ప్రాంతానికి చెందినవారని పోలీసులు తెలిపారు. క్షతగాత్రులను అత్యవసర చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (ఉఉఉ)కి తరలించారు. వీరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనతో మృతుల గ్రామాల్లో విషాద ఛాయలు అలముకున్నాయి. రోడ్డు ప్రమాదంపై రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి పొంగూరు నారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పొట్టకూటి కోసం పనులకు వెళ్తున్న నలుగురు మహిళా కూలీలు ఈ ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందడం అత్యంత బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు మంత్రి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమాద ఘటనపై సమాచారం అందిన వెంటనే మంత్రి నారాయణ స్థానిక అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి ఎలాంటి లోటు రాకుండా, తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా యంత్రాంగాన్ని, వైద్య అధికారులను ఆయన ఆదేశించారు. ప్రభుత్వం వారికి అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి నారాయణ భరోసా ఇచ్చారు. ఘోర రోడ్డు ప్రమాదంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో నలుగురు మహిళా ఉపాధి హామీ శ్రామికులు మృతి చెందడం బాధాకరమని అన్నారు. చీడిగ గ్రామానికి చెందిన ఆరుగురు మహిళా శ్రామికులు రోడ్డు దాటుతుండగా టిప్పర్ ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్టు అధికారులు చెప్పారని డిప్యూటీ సీఎం తెలిపారు. పని ప్రదేశంలో ఇలాంటి విషాదకర ఘటన జరగడం తీవ్రంగా కలచివేసిందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కాకినాడ జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించినట్లు వెల్లడించారు. బాధితులు పూర్తిగా కోలుకునే వరకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని చెప్పారు. మృతి చెందిన శ్రామికుల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం పెంచిన పరిహారం రూ.4 లక్షలను త్వరితగతిన అందజేస్తామని తెలిపారు. లాగే రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.2 లక్షల సహాయంతో పాటు పీఎం సురక్ష యోజన, పీఎం జీవన్ జ్యోతి యోజన కింద లభించే బీమా మొత్తాన్ని కూడా అందిస్తామని పేర్కొన్నారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా రహదారుల పక్కన జరుగుతున్న ఉపాధి పనుల వద్ద భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా జాతీయ రహదారులు, బైపాస్ రోడ్లు, ట్రాఫిక్ అధికంగా ఉండే ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి వాహనాల వేగ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచించారు.


# జవహర్ నగర్ చోరీ కేసును ఛేదించిన పోలీసులు

- **నేపాలీ దంపతులతో పాటు మరొకిరి అరెస్ట్**
- **నిందితుల నుంచి నగదు, బంగారం స్వాధీనం**
- **వివరాలు వెల్లడించిన డిసిపి సుమతి**

హైదరాబాద్,మే16 : సికింద్రాబాద్‌లోని జవహర్‌నగర్‌లో జరిగిన చోరీ కేసును పోలీసులు ఛేదించారు. వృద్ధ దంపతులను కట్టేసి ఇంట్లో చోరీ చేసిన నేపాలీ ముఠాలో కీలక నిందితులను అరెస్ట్ చేశారు. ఈ నెల 12న జరిగిన చోరీలో నేపాలీ దంపతులు మమత, రమేశ్‌తోపాటు సబీనాను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి బంగారం, వెండి, నగదును స్వాధీనం చేసుకున్నారు. 8 మంది నేపాలీ ముఠా సభ్యులు చోరీ చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసు వివరాలను మల్కాజ్‌గిరి సీపీ సుమతి మీడియాకు వెల్లడించారు. ఈ చోరీ కేసును 250కి పైగా సీసీటీవీ ఫుటేజీలను విశ్లేషించడంతో లభించిన క్లూస్ ఆధారంగా 72 గంటల్లో ఈ కేసును ఛేదించినట్లు మల్కాజ్‌గిరి సీపీ సుమతి వెల్లడించారు. పక్కా ఎ÷-లాన్‌తో ఇంట్లోకి ప్రవేశించి చోరీకి తెగబడిన ఈ ముఠాలో నలుగురిని అరెస్టు చేశామని, మిగతా వారి కోసం గాలిస్తున్నట్లు చెప్పారు. మీనా అలియాస్ మమత పుట్టిన రోజు వేడుకల కోసం మిగతా వారు వచ్చారని యజమానులను నమ్మించి.. వృద్ధ దంపతులను కట్టేసి ఈ ముఠా చోరీకి పాల్పడిందని వివరించారు. ఇకపై ఇంటి యజమానులు ఎవరైనా పనిలో పెట్టుకొనేవారి వివరాలను తాము రూపొందించిన యాప్‌లో నిక్షిప్తం చేయాలని సుమతి సూచించారు. జవహర్‌నగర్‌లోని కౌకూర్ గోల్ఫ్ ఎన్‌క్లేవ్‌లో విశ్రాంత ప్రొఫెసర్ మురళీధర్ మోహన్ (68), భార్య డాక్టర్ విజయలక్ష్మి (58) నివాసం ఉంటున్నారు. నమ్మకంగా పనికి కుదిరిన నేపాలీ దంపతులు పుట్టిన రోజు వేడుకలు చేసుకుంటామని చెప్పారు. యజమాని ఇంట్లో చోరీ చేసేందుకే నేపాలీ వాళ్లను మమత, రమేశ్ రప్పించారు. అర్ధరాత్రి దాటాక ఇంటి యజమానులు మురళీధర్, విజయలక్ష్మి దంపతులను కట్టేసి చోరీకి పాల్పడ్డారు. దాదాపు 75 తులాల బంగారం, 20 కిలోల వెండి, రూ. 30వేల నగదు, 3 వేల డాలర్లతో నేపాలీ ముఠా పరారైంది.

# బెంగాల్లో ఇక చట్టబద్ధమైన పాలన

- **పోలీస్ సంక్షేమ బోర్డు రద్దు చేస్తున్నట్లు ప్రకటన**
- **బెంగాల్ సిఎం సువేందు అధికారి వెల్లడి**




కోల్‌కతా,మే16 : పశ్చిమబెంగాల్ ను గత పాలకుల ఇష్టానుసారం పాలించే వారని , ఇప్పుడు ఆ స్థానే చట్టబద్ధ పాలనను రాష్ట్రంలో తీసుసు వచ్చామని ముఖ్యమంత్రి సువేందు అధికారి అన్నారు. సీఎంగా పగ్గాలు చేపట్టిన తర్వాత దక్షిణ 24 పరగణాల జిల్లాలోని డైమండ్ హార్బర్‌లో తొలిసారి పోలీస్ అడ్మినిస్ట్రేషన్ మీటింగ్‌లో శనివారంనాడు ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ సంక్షేమ బోర్డును రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. పోలీసు సంక్షేమ బోర్డు ఒక రాజకీయ పార్టీకి 'బ్రాంచ్ ఆర్గనైజేషన్'గా మారినందునే దీనిని రద్దు చేస్తున్నామని తెలిపారు. 'ఒక మంచి ఉద్దేశంతో పోలీసు సంక్షేమ బోర్డు ఏర్పాటయింది. అయితే చివరికి అది పార్టీ అనుబంధ సంస్థగా మారిపోయింది. అది పోలీసు సంక్షేమానికి ఉపయోగపడిందా లేదా అనేది నాకు తెలియదు. కానీ, అక్రమపద్ధతిలో ఉద్యోగాల ఎక్స్‌టెన్స్‌కు మార్గంగా మారింది. కొందరు వ్యక్తిగతంగా లబ్దిపొందారు. అందుకే ఆ బోర్డును ఇవాళ రద్దుచేస్తున్నాం' అని సువేందు చెప్పారు. పోలీసు సంస్కరణలకు అవసరమైన కొత్త విధివిధానాలను మూడు నెలల్లో రూపొందించేందుకు చీఫ్ సెక్రటరీ సారథ్యంలో అత్యున్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. పోలీసులు వేధింపులకు పాల్పడితే సాధారణ పౌరుడు సైతం పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయవచ్చని, చట్టం అందరికీ సమానమని సువేందు అన్నారు. ఈ-రిక్షాలు, అటోరిక్షా డ్రైవర్లు, హాకర్ల నుంచి ఒక వర్గం పోలీసులు కానీ, స్థానిక గ్రూపులు కానీ డబ్బులు వసూలు చేస్తుంటే ఎలాంటి పరిస్థితుల్లోనూ సహించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. సుంకాల పేరుతో సొమ్ములు వసూలు చేయడం కానీ, రోడ్లపై వాహనాలు నిలిపివేయడం కానీ చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఇదే సమయంలో విధి నిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బంది రక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని చెప్పారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఉన్న పోలీసు అధికారులపై దాడులు జరిగితే సహించేది లేదని, ఇందుకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వ ఆస్తుల విధ్వంసానికి ఎవరు పాల్పడినా వారి వ్యక్తిగత సేవింగ్స్‌ను నష్టపరిహారాన్ని చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# నీట్ పేపర్ లీక్ వ్యవహారం

'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. ప్రశ్నాపత్రాల లీకేజీతో 22 లక్షల మంది నీట్ విద్యార్థులు నష్టపోయారని, అయినప్పటికీ ప్రధాని దీనిపై పెదవి విప్పడం లేదని విమర్శించారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను తక్షణం తొలగిస్తారా? స్వయంగా ప్రధానమంత్రే ఇందుకు బాధ్యత వహిస్తారా? అని ప్రశ్నించారు. 'మోదీ జీ... ధర్మేంద్ర ప్రధాన్‌ను ఇప్పుడే తొలగించండి' అని ఆ ట్వీట్‌లో రాహుల్ పేర్కొన్నారు. వైద్యకళాశాలల్లో అడ్మిషన్ల కోసం మే 3న నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ-కమ్-ఎంట్రన్స్ పరీక్షలో అవకతవకలు వెలుగుచూడటంతో దీనిని రద్దు చేశారు. దీంతో దేశంలోని నలుమూలల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. జూన్ 21 తిరిగి పరీక్షలు నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీనిపై రాహుల్ విమర్శలు గుప్పిస్తూ, నీట్ పరీక్షల కోసం రెండేళ్ల పాటు 22 లక్షల మంది విద్యార్థులు రేయింబవళ్లూ కష్టపడ్డారని, వారి కఠోర శ్రమ బూడిదలో పోసిన పన్నీరయిందని అన్నారు. పరీక్షలకు రెండ్రోజుల ముందే నీట్ పేపర్ వాట్సాప్‌లో డిస్ట్రిబ్యూట్ అయిన విషయం యావద్దేశానికి తెలుసునని చెప్పారు. దీనితో తనకెలాంటి సంబంధం లేదని ధర్మేంద్ర ప్రధాన్ చెబుతున్నారని అన్నారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ, యూనివర్శిటీ అధికారుల కుమ్మక్కు కావడం వల్లే విద్యావ్యవస్థకు తీవ్రనష్టం జరిగిందని ఆరోపించారు. ప్రతిభ ఆధారంగా కాకుండా సైద్ధాంతిక అనుబంధాల ఆధారంగానే వైస్ ఛాన్సలర్ల నియామకాలు జరుగుతున్నాయని అన్నారు. వైస్ ఛాన్సలర్ కావడానికి ఎలాంటి స్జబెక్ట్ నాలెడ్జ్ అవసరం లేదని, ఆర్ఎస్ఎస్‌కు చెందిన వారైతే చాలని, ఈ విషయం యావద్దేశానికి తెలుసునని అన్నారు. ఆర్ఎస్ఎస్ ఐడియాలజీ లేకుంటే ఎప్పటికీ వైస్ ఛాన్సలర్లు కాలేరని అన్నారు. దేశంలో 80 సార్లు పేపర్ లీక్‌లు జరిగాయని, రెండు కోట్ల మంది యువత భవిష్యత్తు నాశనమైందని లెక్కలు చెప్పారు. పేపర్ లీకేజీలకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించాలని మరోసారి డిమాండ్ చేశారు.

# ఐసిసి టెర్రరిస్ట్ అబూ బిలాల్ అల్ మినుకీ హతం

అంతం చేశాయని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఐసిస్ కార్యకలాపాలను పర్యవేక్షించే అతడు సంస్థలో నెం.2 నాయకుడిగా ఉండేవాడని ట్రంప్ చెప్పారు.ఆఫ్రికాలో దాక్కుంటే తనను ఎవరు ఏమీ చేయలేరని అతడు భావించాడని అన్నారు. కానీ అతడి సమాచారం తమకు నిత్యం అందుతూనే ఉందన్న విషయాన్ని మాత్రం పసిగట్టలేకపోయాడని ఎద్దేవా చేశారు. ఆఫ్రికా ప్రజలకు అతడి పీడ విరగడయ్యిందని కూడా ట్రంప్ వ్యాఖ్యానించారు. అతడి ఉగ్రనీడ తొలగిపోయిందని చెప్పారు. అబూ బిలాల్ అంతంతో ఐసిస్ గ్లోబల్ కార్యకలాపాలకు కూడా పెద్ద దెబ్బతగిలిందని చెప్పారు. ఈ మిషన్‌లో అమెరికా దళాలకు సహకరించిన నైజీరియా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అమెరికా, నైజీరియా సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించాయి. అతడి మృతితో ప్రపంచవ్యాప్తంగా ఐసిస్ కార్యకలాపాలు మరింత బలహీనమవుతాయని ట్రూత్‌లో ట్రంప్ పోస్టు పెట్టారు. నా ఆదేశాల మేరకు అమెరికా బలగాలు, నైజీరియా భద్రతా బలగాలు ఐసిస్ అగ్ర కమాండర్ అబు-బిలాల్ అల్-మినూకిని మట్టుబెట్టాయి. ఐసిస్‌లో రెండో అత్యున్నత హోదాలో ఉన్న మినూకి ఆఫ్రికాలో దాక్కోగలనని భావించాడు. కానీ మా గూఢచార వర్గాలు అక్కడా ఉన్నాయనే విషయం తెలుసుకోలేక పోయాడు. ఇక అతడు ఆఫ్రికా ప్రజలను భయభ్రాంతులకు గురిచేయలేడు. అమెరికన్లు లక్ష్యంగా ఆపరేషన్లకు ప్లాన్ చేయడంలో సహకరించలేడు. అమెరికాతో కలిసి పనిచేసిన నైజీరియా ప్రభుత్వానికి థాంక్స్' అని ట్రంప్ రాసుకొచ్చారు. నైజీరియాలో జన్మించిన మినూకి ఇస్లామిక్ స్టేట్ వెస్ట్ ఆఫ్రికా ప్రావిన్స్ సీనియర్ కమాండర్. ఇస్లామిక్ స్టేట్ తరఫున టెర్రర్ సెల్స్‌కు సూచనలు ఇవ్వడం, అంతర్జాతీయ నిధులను దారి మళ్లించడం వంటి కార్యకలాపాల్లో పాల్గొనేవాడు. ఆ ఆరోపణలతో 2023లో అమెరికా అతడిని ఉగ్రవాదిగా గుర్తించింది.

# పోలీసులకు లొంగిపోయిన భగీరథ

ఎదుట లొంగిపోయారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కుమారుడు భగీరథ్‌ను అడ్వకేట్ల సమక్షంలో పోలీసులకు అప్పగించారు. చట్టం మీద గౌరవంతోనే భగీరథ్‌ను పోలీసులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు. చట్టం ముందు అందరూ సమానమే.. చట్టానికి అందరూ లోబడి ఉండాల్సిందే అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ..'నా కుమారుడు భగీరథ్‌పై పోక్సో కేసు ఆరోపణలు వచ్చాయి. చట్టాలపై ఉన్న గౌరవంతో అడ్వకేట్ల ద్వారా పోలీసుల విచారణకు అప్పగించాను. నేను ఇంతకు ముందే చెప్పా.. చట్టం ముందు నా బిడ్డ అయినా, సామాన్యుడైనా సమానమే. అందరం చట్టాలకి లోబడి ఉండాల్సిందే. మా అబ్బాయి ఏ తప్పూ చేయలేదని పదేపదే చెబుతున్నాడు. వాస్తవానికి ఫిర్యాదు రాగానే స్టేషన్‌లో అప్పగిద్దామని అనుకున్నా. లాయర్లను సంప్రదించి మా వద్ద ఉన్న ఆధారాలను నా కుమారుడు వారి ముందుంచాడు. వాటిని చూసి కేసు కొట్టేస్తారని.. బెయిల్ తప్పకుండా వస్తుందని లాయర్లు చెప్పారు. అందుకే కొంత జాప్యం జరిగింది. ఈరోజు కూడా బెయిల్ వస్తుందనే లాయర్లు చెబుతున్నారు. అయితే ఇంకా జాప్యం చేయడం సరికాదని అనుకున్నా. ఆ ఉద్దేశంతో మా అబ్బాయిని తీసుకొచ్చి లాయర్ల ద్వారా విచారణ కోసం అప్పగించాను. న్యాయ వ్యవస్థపై సంపూర్ణమైన నమ్మకం ఉంది. సోమవారం నాడు కోర్టు ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉన్నప్పటికీ.. న్యాయ వ్యవస్థపై ఉన్న గౌరవంతో ఇంకా ఆలస్యం కావొద్దని విచారణకు అప్పగించా' అని తెలిపారు. అయితే పోలీసుల కథనం మరోలా ఉంది. నార్సింగ్ పోలీస్ అకాడమీ సమీపంలో భగీరథను అదుపులోకి తీసుకున్నామని చెబుతున్నారు. అక్కడి నుంచి అతడిని పేటబషీరాబాద్ స్టేషన్‌కు తరలించామని డిసిపి రమేశ్ రెడ్డి వెల్లడించారు.

విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

## సంపాదకీయం

# ఆర్థిక కార్యాచరణ అత్యవసరం !

నాలుగు రాష్ట్రాలఅసెంబ్లీ ఎన్నికలు ముగిశాక బిజెపిలో కనిపించినంత ఆనందం మిగతా పార్టీల్లో కనిపించలేదు. కేరళలో అధికారం దక్కించుకున్నా కూడా కాంగ్రెస్ లో అంతటి ఆనందం కనిపించలేదు. బెంగాల్ దక్కడంతో బిజెపిలో ఎక్కడలేని ఆనందం, ఉత్సాహం కనిపించింది. ఆ ఆనందాన్ని ప్రజలతో పంచుకునేందుకు బిజెపి సిద్ధంగా లేదు. ఎందుకంటే పెట్రో,డీజిల్ ధరలు పెంచడం, ఆర్థిక వ్యవస్త రోజురోజుకూ కుదేలవ్వడంతో ప్రజల్లో ఒకింత నిరాసక్తి కనిపిస్తోంది. కొత్తగా రెండు రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలోకి వచ్చింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ ఆనందంలో ఉండగానే దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర కష్టనష్టాల నెదుర్కొంటున్న వాస్తవాన్ని గుర్తించారు. హైదరాబాద్ పర్యటనలో ఆయన చేసిన వ్యాఖ్యలు రానున్న ముప్పును ముందే గమనించి చేసిన హెచ్చరికగా గుర్తించాలి. ఈ క్రమంలో ఒక్క బంగారం దిగుమతులే కాకుండా దేశీయ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీస్తున్న ఆహార దిగుమతులను కూడా నిలిపి వేయడం మంచిదని ప్రధాని ఎంత త్వరగా గుర్తిస్తే అంత మంచిది. ఆర్థిక వ్యవస్థ రానున్న రోజుల్లో మరింత బలహీనం కానుందన్న కఠోర సత్యాన్ని మోడీ ఒప్పుకున్నారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు చేసిన తప్పులకు ప్రజలు త్యాగాలు చేయాలని ప్రధానమంత్రి పిలుసపునిస్తున్నట్లుగా ఉంది. అందువల్ల రాజకీయ నాయకులకు సంబంధించి విప్లవాత్మక మార్పులు తీసుకుని వస్తే తప్ప సంక్షోభాన్ని గట్టెక్కలేమని ప్రధాని మోడీ గుర్తించడం లేదు. ఇరాన్‌పై అమెరికా,ఇజ్రాయెల్ సంయుక్త దాడులతో మొదలు పెట్టిన యుద్ధం ప్రారంభమై ఈ నెలాఖరుకు మూడు నెలలు పూర్తవుతాయి. ఫిబ్రవరి 28న మొదలైన ఈ యుద్ధం ఇప్పట్లో ముగుస్తుందనడానికి లేదు. ట్రంప్ రోజుకో మాట మాట్లాడుతున్నారు. ఆయన తీరు చూస్తుంటే యుద్ధం ఆగిపోయే సూచనలు కానరావడం లేదు. పశ్చిమాసియాలోని దేశాలన్నీ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఆ యుద్ధంలో పాల్గొంటూనే ఉన్నాయి. ఈ క్రమంలో చమురు సరఫరా నిలిచి పోయింది. హోర్ముజ్ జలసంధి వద్ద అమెరికా ,ఇరాన్‌లు పట్టుబిగించాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 107 డాలర్లుగా ఉన్నది; రూపాయి మారకం విలువ డాలర్‌కు రూ.96కు చేరువలో ఉన్నది. రూపాయి విలువ ఎన్నడూ ఇంతగా పతనం కాలేదు. నిత్యం దాని ధర పతనం అవుతూనే ఉంది. దీనికి కారణం ఇబబడిముబ్బడిగా దిగుమతులే కారణమని చెప్పనక్కరలేదు. విదేశీ మారక నిల్వలు తగ్గిపోతున్నాయి. అధికారికంగా వినియోగ ధరల సూచీ ద్రవ్యోల్బణం 3.5శాతం కాగా ఆహార ద్రవ్యోల్బణం 4.33శాతంగా ఉంది. గృహావసరాల ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ.913 కాగా కమర్షియల్ సిలిండర్ ధర రూ.3077 నుంచి రూ.3237 దాకా ఉంటోంది; డబ్ల్యూపీఐ ద్రవ్యోల్బణం 8.3శాతంగా ఉంది. ఇవన్నీ కూడా మన ఆర్థిక దౌర్బల్యాన్ని సూచిస్తున్నాయి. నేరుగా ఇవన్నీ ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతున్నవని గుర్తించాలి. దీనిని తట్టుకుని నిలబడేందుకు ధరలు పెంచడం మార్గం కాదు. ప్రజల్లో కొనుగోలు శక్తి పెరగడానికి చర్యలు తీసుకోవడం లేదు. దేశీయంగా ఆహార వస్తువులను ప్రజలకు నేరుగా, చౌకగా అందించే ప్రణాళికలు చేయడం లేదు. తెలుగు రాష్ట్రాలను తీసుకుంటే ఇక్కడ వరి, మిర్చి, శనగ,మక్కజొన్న తదితర పంటలు విపరీతంగా పండుతున్నాయి. ఇవి పండిస్తున్న రైతులకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. అలాగే కొనుగోలుదారులకు సరసమైన ధరలకు వస్తువులు దక్కడం లేదు. ఈ వ్యత్యాసాన్ని ప్రభుత్వాలు గుర్తించడం లేదు. బంగారం దిగుమతులను నిలిపివేయడంతో పాటే ఇతర నిత్యావసరాల దిగుమతులను కూడా నిలిపివేయాలి. దేశీయంగా పండుతున్న పంటలకు పోటీగా వస్తున్న ఆహారా ధాన్యాల దగుమతులపై ఆంక్షలు విధించాలి. అలాగే మనవద్ద గోదాముల్లో మూలుగుతున్న ఆహార ధాన్యాలను ఉచితంగా కాకుండా ప్రజలకు సరసమైన ధరలకు అందించాలి. అలాగే అన్ని విషయాలలోను పొదుపు పాటించి తీరాలి. ఇంధన వినియోగం, వంటనూనెలు, ఎరువులు మొదలైన వాటి వినియోగంలో పొదుపు అవసరమే. అందుకోసం అనవసర దిగుమతులను పూర్తిగా నిరోధించాలి. అననింటికి మించి ప్రజాప్రతినిధుల దుబారాలపై ఆంక్షలు విధించాలి. జీతభత్యాలు, ఉచిత పథకాలపైనా కొంతకాలం ఆంక్షలు విధించాలి. ఈ విషయంలో పాలకులు ముఖ్యంగా ప్రధాని మోడీ ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది. అడ్డూ అదుపూ లేకుండా ఇంధన వినియోగానికి కారణ మవుతున్న కాన్వాయ్‌లను రద్దు చేయాలి. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు విదేశీ మారకద్రవ్యం నిల్వలను మళ్లీ సమృద్ధం చేయడానికి కఠిన చర్యలు అవలంబిం చాల్సిందే. ఇవన్నీకూడా ఎమర్జెన్సీ కింద అమలు కావాలి. ద

రూపాయి మారకం రేటును స్థిరీకరించకుంటే మన విదేశీమారక నిల్వలు హరించకు పోతాయి. అందుకోసం రూపాయి మారకం రేటు స్థిరపరచేందుకు అనవరమైన చర్యలను తక్షణం అమలు చేయాలి. దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సమిష్టి నిర్ణయాలు అవసరం. ఆర్థిక నిపుణులతో చర్చించాలి. క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి సూచనలు సలహాలు తీసుకోవాలి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కఠిన చర్యలకు ఉపక్రమించాలి. తక్షణ ప్రాతిపదికన చేపట్టవలసిన చర్యలపై సలహాలు ఇచ్చేందుకు తలపండిన ఆర్థికవేత్త నేతృత్వంలో ఒక నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేయాలి. ఇలా గ్రామాల నుంచి పట్టణాల వరకు నిరంతరంగా అభిప్రాయాలను సేకరించి, క్రోడీకరించాలి. మన దేశ వనరులు, వినియోగం, దిగుమతులను విశ్లేషించాలి. ఎక్కడ ఖర్చులు తగ్గించవచ్చో అన్నది ప్రజలతో పాటు, మేధావుల నుంచి సూచనలు స్వీకరించాలి. అప్పుడే మనకు ఒక పరిష్కారం దొరుకుతుంది. అంతే తప్ప కాన్వాయ్‌లలో ఒకటి రెండు కార్లను తగ్గించడం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ చక్కబడదని ప్రధాని మోడీ త్వరగా గుర్తిస్తే మంచిది.

# బండి భగీరత్‌తో వైరల్ ఫోటో తొలగించండి

మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి,మే 16 (విజన్ ఆంధ్ర) : బండి సంజయ్ కుమారుడు బండి భగీరత్‌కు సంబంధించిన కేసులో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫోటోలపై కొత్త వివాదం నెలకొంది. సోషల్ మీడియాలో విస్తృతంగా షేర్ అవుతున్న ఫోటోలు అసలు బాధితురాలివి కావని, వేరే అమ్మాయి ఫోటోలను ప్రచారం చేస్తున్నారని సమాచారం వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ఆ అమ్మాయి కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ కుమార్తెకు ఈ కేసుతో ఎలాంటి సంబంధం లేకపోయినా, సోషల్ మీడియాలో ఆమె ఫోటోలను వైరల్ చేయడం వల్ల మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటోందని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ఆ అమ్మాయి తల్లి ప్రత్యకంగా విజన్ ఆంధ్ర ప్రతినిధి తో మాట్లాడుతూ "కొంత మంది యూట్యూబర్స్ అత్యుత్సాహం తో ఫోటోస్ షేర్ చేసి ఇన్స్టాలో పెట్టారు .దయచేసి మా అమ్మాయి ఫోటోలను వెంటనే తొలగించండి. అసత్య ప్రచారం వల్ల మా కుటుంబం తీవ్రంగా బాధపడుతోంది" అని విజ్ఞప్తి చేశారు.సంబంధిత మీడియా ఛానల్స్ గురించి పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ కూడా ఇచ్చాము అన్నారు. నిర్ధారణ లేకుండా సోషల్ మీడియాలో ఫోటోలు, వ్యక్తిగత వివరాలు షేర్ చేయడం వల్ల అమాయకుల జీవితాలు దెబ్బతినే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇటువంటి విషయాల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పోలీసులు కూడా పలుమార్లు సూచిస్తున్నారు..

# బీహార్ నుంచి తెచ్చి బాలానగర్‌లో గంజాయి విక్రయం

- విక్రయిస్తూ పట్టుబడ్డ బీహార్ వ్యక్తి: 3.150 కేజీల గంజాయి సీజ్
- సెల్‌ఫోన్, హోండా ఆక్టివా స్వాధీనం ఎక్సైజ్ సీఐ విప్లవరెడ్డి బృందం దాడి
- చిన్న ప్యాకెట్లుగా చేసి రూ.400కు అమ్మకం: నిందితుడు ఉపేందర్



జడ్చర్ల, మే 16, (విజన్ ఆంధ్ర): బీహార్ నుంచి గంజాయి తీసుకొచ్చి బాలానగర్‌లో విక్రయిస్తున్న వ్యక్తిని ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మహబూబ్‌నగర్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నరసింహారెడ్డి జడ్చర్ల ఎక్సైజ్ కార్యాలయంలో మీడియాకు వివరాలు వెల్లడించారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలో గంజాయి విక్రయిస్తున్నట్లు ఎక్సైజ్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో సీఐ విప్లవరెడ్డి ఆధ్వర్యంలో ఎస్సైలు కార్తీక్ రెడ్డి, నాగరాజు బృందంతో కలిసి దాడి చేసి విచారించారు. పట్టుబడిన వ్యక్తిని బీహార్ రాష్ట్రం పాట్నాకు చెందిన ఉపేందర్‌గా గుర్తించారు. అతని వద్ద నుంచి 3.150 కేజీల గంజాయి, ఒక సెల్ ఫోన్, హోండా ఆక్టివా వాహనాన్ని సీజ్ చేశారు. ఉపేందర్‌ను విచారించగా బీహార్ నుంచి గంజాయి తీసుకొచ్చి మూడు నుంచి నాలుగు గ్రాముల చొప్పున చిన్న ప్యాకెట్లుగా చేసి ఒక్కో ప్యాకెట్ రూ.400కు విక్రయిస్తున్నట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. ఎవరైనా ఎక్కడైనా గంజాయి విక్రయించినా, కొన్నా వెంటనే 9030019943, 8712658866 సెల్ ఫోన్ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నరసింహారెడ్డి కోరారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్సైలను, వారి బృందాన్ని ఆయన అభినందించారు.

# మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

- ఎమ్మెల్యే పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి .మే 16 : (విజన్ ఆంధ్ర) : మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్, మాత్ర శ్రీ నగర్ కాలనీలలో రూ. 75 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే యు. జి .డి .నిర్మాణం పనులకు జలమడలి అధికారులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన పీఏసీ చైర్మన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని, పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మెరకు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో ఈ రోజు గోకుల్ ప్లాట్స్, మాత్ర శ్రీ నగర్ కాలనీలలో రూ. 75 లక్షల రూపాయల తో యూ.జీ.డీ పైప్ లైన్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని ,అత్యవసరం ఉన్న చోట , నిత్యం పొంగుతున్న ప్రాంతలలోప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ,కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని తెలిపారు మాదాపూర్ డివిజన్ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, యు జి డి పైప్ లైన్ వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , అధికారులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు జీఎం హరిశంకర్, డిజిఎం నరేందర్, మేనేజర్ సలోమని మరియు నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ కొత్తగూడెం మిల్లినియం సెక్రటరీగా నగేష్

- సేవా కార్యక్రమాల్లో చురుకైన నగేష్‌కు లభించిన కీలక బాధ్యత



కొత్తగూడెం బ్యూరో మే 17(విజన్ ఆంధ్ర) : సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన 7వ నెంబర్ బజారు, 15వ డివిజన్ వాసి అయిన లయన్ పగడాల నగేష్‌ను లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం మిల్లినియం నూతన సెక్రటరీగా 2026-2027 సంవత్సరానికి జరిగిన క్లబ్ జనరల్ బాడీ సమావేశంలో సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం విశేషంగా నిలిచింది. సేవే ధ్యేయంగా ముందుకు సాగుతున్న లయన్స్ క్లబ్‌లో నగేష్ గత కొంతకాలంగా వివిధ సేవా కార్యక్రమాల్లో క్రియాశీలకంగా పాల్గొంటూ క్లబ్ అభివృద్ధికి విశేష కృషి చేశారు. విద్యార్థులకు సహాయం, వైద్య శిబిరాలు, రక్తదాన కార్యక్రమాలు, పేదలకు ఆర్థిక సహాయం, విపత్తుల సమయంలో సహాయక చర్యలు వంటి అనేక సేవా కార్యక్రమాల్లో ఆయన చూపిన చొరవ సభ్యుల ప్రశంసలను అందుకుంది. నాయకత్వ లక్షణాలు, సేవాభావం, సభ్యులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ అందరినీ కలుపుకొని పనిచేసే తత్వం కారణంగానే నగేష్‌పై సభ్యులు పూర్తి విశ్వాసం ఉంచి సెక్రటరీ బాధ్యతలను అప్పగించినట్లు క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు, స్నేహితులు, అభిమానులు నగేష్‌కు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం మిల్లినియం మరింత సేవా కార్యక్రమాలు నిర్వహించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. లయన్ పగడాల నగేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి సెక్రటరీగా ఎన్నుకున్న క్లబ్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. క్లబ్ అభివృద్ధితో పాటు సమాజ సేవకు మరింత ప్రాధాన్యత ఇస్తూ అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని పేర్కొన్నారు.

# చిన్నారులలో సృజనాత్మకతను ఆవిష్కరిస్తున్న బాల భవన్

- కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్, మే 16 :( విజన్ ఆంధ్ర ) చిన్నారులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తూ, వారిలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించేందుకు బాల భవన్ ఆధ్వర్యంలో వేసవిలో నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాలు ఎంతగానో ఉపయుక్తంగా నిలుస్తున్నాయని జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి ప్రశంసించారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా విద్యా వారోత్సవాలను పురస్కరించుకుని జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోని బాల భవన్ లో శనివారం "కళా వైభవం - కలర్స్ ఆఫ్ చైల్డ్ హుడ్" కార్యక్రమాన్ని నిర్వహించారు. నగర మేయర్ ఉమారాణి, కలెక్టర్ ఇలా త్రిపాఠి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. బాల భవన్ లో శిక్షణ పొందుతున్న బాలబాలికలు తమ సృజనను చాటుతూ అందంగా ఆకట్టుకునే రీతిలో తయారు చేసిన కళాకృతులు, ఎంతో హృద్యంగా గీసిన కళాకృతులను ఆసక్తితో తిలకించారు. చక్కటి పెయింటింగ్స్ గీసిన 7వ తరగతి విద్యార్థి సాయి రుధిర్ కళా నైపుణ్యాన్ని కలెక్టర్ మెచ్చుకుంటూ, చిన్నారికి బహుమతిని అందించి ప్రోత్సహించారు. పేరిణి, కోలాటం నృత్యాలతో అలరింపజేసిన చిన్నారులను, వెంట్రిలాక్విజంతో ఆకట్టుకున్న జాదూ యుగంధర్ రంగనాథ్ ను సైతం కలెక్టర్ ప్రశంసించారు. ప్రస్తుత వేసవి శిక్షణ తరగతులలో బాల భవన్ లో 720 మంది చిన్నారులకు ప్రవేశాలు కల్పించగా, వారికి శాస్త్రీయ సంగీతం, నృత్యం, మిమిక్రీ, కర్రసాము, డ్రాయింగ్, యోగా, మ్యాజిక్ తదితర 30 అంశాలలో అందిస్తున్న అందిస్తున్న శిక్షణ కార్యక్రమాల గురించి నిర్వాహకులను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. సభా వేదిక దిగి కలెక్టర్ చిన్నారుల మధ్యకు వెళ్లి వారికి ఆయా అంశాలపై ప్రశ్నలు వేస్తూ సమాధానాలు రాబట్టారు. చిన్నారులు అందరికీ చాక్లెట్లు పంచుతూ, ప్రతిభ చాటిన బాలబాలికలకు బహుమతులు అందించారు. బాలభవన్ ద్వారా చక్కటి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని సంబంధిత అధికారులను అభినందించారు. చిన్నారులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు తమ పిల్లలను బాల భవన్ లో చేర్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ శిక్షణ ద్వారా పిల్లల్లోని సృజనాత్మకత వెలుగులోకి వస్తుందని, వారికి ఇష్టమైన అంశాలలో తర్ఫీదు ఇవ్వడం వల్ల నైపుణ్యాలు మరింతగా మెరుగవుతాయని అన్నారు. వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని, ఆహ్లాదకర వాతావరణంలో చిన్నారులు ఉల్లాసంగా ఉత్సాహంగా ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. చక్కగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరాలని, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని చిన్నారులకు ఉద్బోధించారు. నగర మేయర్ ఉమారాణి మాట్లాడుతూ, నేటి చదువులు ఎంతో ఒత్తిడితో కూడుకుని ఉంటున్నాయని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో బాల భవన్ ద్వారా అందిస్తున్న వేసవి శిక్షణ కార్యక్రమాలు చిన్నారులకు ఎంతో ఆహ్లాదాన్ని అందిస్తూ, వారిలో సృజనాత్మకతను, నైపుణ్యాల అభివృద్ధికిదోహదపడుతున్నాయని అన్నారు. ఈ తరహా అవకాశాలను పిల్లలు సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు చొరవ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి పి. అశోక్, బాల భవన్ సూపరింటెండెంట్ ఉమాబాల, మాజీ పర్యవేక్షకుడు ప్రభాకర్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# "ఆనంద భైరవి" ఆధ్వర్యంలో ఎస్. పి. శైలజ కి 'ఆశాభోస్లే' పురస్కారం ప్రధానం



హైదరాబాద్ మే 2026, విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ.విశ్వనాథ్ ) : తెలంగాణ భాష సంస్కృతిక శాఖ సౌజన్యంతో ప్రముఖ సాంస్కృతిక, సాంఘిక సంస్థ "ఆనంద భైరవి" 14 వ వార్షికోత్సవాని పురస్కరించుకొని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు సుమధుర నేపద్య గాయని "శారదా సాయి" నేపథ్యంలో దాదాసాహెబ్పలే అవార్డు గ్రహీత, పద్మవిభూషణ్, ప్రఖ్యాత గాయనీమణి 'ఆశాభోస్లే' కి నివాళి అర్పిస్తూ నిర్వహించిన సినీ సంగీత విభావరి ప్రేక్షకులను విశేషంగా అలరించింది, పాటల పల్లకిలో విహరింపజేసింది. శుక్రవారంనాడు రవీంద్రభారతి మెయిన్ ఆడిటోరియం, హైదరాబాద్ లో కన్నుల పండుగగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రఖ్యాత గాయని ఎస్. పి. శైలజ హాజరై 'ఆశాభోస్లే' పురస్కారాన్ని అతిథుల చేతుల మీదుగా అందుకున్నారు. తన సుస్వరమైన కంఠంతో గాయని ఎస్. పి. శైలజ, కార్యక్రమం నిర్వాహకురాలు శారదా సాయి, ప్రముఖ గాయకులు షాహ్నవాజ్, కల్లేపల్లి మోహన్, డాక్టర్ బంటి లతో కలసి శ్రవణానందకరంగా, సుమధురంగా 'ఆశాభోస్లే' పాటలు పాడి ప్రేక్షకుల మనస్సులను దోచుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గాయని శైలజ, మేడిది సుబ్బయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద పిల్లలకు బట్టలను అందజేశారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా సంచాలకుడు, భాషా, సాంస్కృతిక శాఖ, తెలంగాణ, డాక్టర్. ఏనుగు నరసింహారెడ్డి, ఐఎఎస్, విశిష్ట అతిథులుగా ఏలూరి శ్రీనివాస రావు స్టేట్ ప్రెసిడెంట్, తెలంగాణ గజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ అసోసియేషన్, సెక్రెటరీ జనరల్ సెంట్రల్ టిజిఇజె.ఎస్. హైదరాబాద్, దోనేపూడి చక్రపాణి అసిస్టెంట్ డైరెక్టర్, హార్టీకల్చర్, హెచ్ ఎమ్ డి ఎ,, సంగుమారి చంద్రశేఖర్ ఫౌండర్ చైర్మన్, తిరుమల కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, ప్రత్యేక అతిథిగా ఎన్. రామచందర్ రావు బిజెపి రాష్ట్ర శాఖ అధ్యక్షుడు హాజరై గాయని ఎస్. పి. శైలజకు శుభాకాంక్షలు తెలిపారు, శారదా సాయి బృందాన్ని అభినందించి, ప్రశంశించారు. అలాగే, ఋతు రాగాలు సేమ్, ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్, ఫిజీషియన్, గాయకుడు డాక్టర్ 'బంటి' కి, గాయకుడు 'షాహ్నవాజ్' కి, ప్రముఖ గాయకుడు 'కల్లేపల్లి మోహన్' లకు ఆనందభైరవి బెస్ట్ మ్యూజీషియన్స్ అవార్డులను, చైర్మన్ మేడిది సుబ్బయ్య ట్రస్ట్ 'మేడిది వెంకటేశ్వరరావు' కి ఆనందభైరవి విత్య సేవానిరతి పురస్కారం అలాగే, కళాసేవ, సేవారత్న కళాబంధు 'వడ్లకొండ వెంకట్రావు' కి ఆనందభైరవి గెస్ట్ స్టార్ పురస్కారం, వర్ధమాన చిత్రనిర్మాత, స్క్రీన్ రైటర్, గీత రచయిత్రి, ఆధ్యాత్మిక నిపుణురాలు , చిత్ర దర్శకురాలిగా తన తొలి అడుగు వేస్తున్న 'రజిత కల్పద' కు ఆనంద భైరవి విశిష్ట పురస్కారాన్ని ప్రదానం చేసి గౌరవించి ఘనంగా అతిథులు సత్కరించారు. ఈ కార్యక్రమానికి చక్కటి వ్యాఖ్యానాన్ని గాయని యోగిత అందించారు.

# వరి ధాన్యం తరలింపు ముమ్మరం చేయాలి

- అదనపు కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశం



వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 16 (విజన్ ఆంధ్ర) : జిల్లాలోని ప్రతి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైనన్ని లారీలను అందుబాటులో ఉంచి, ధాన్యాన్ని వేగంగా మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ వరి కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం రవాణా, సహా పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో లారీ ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు, సంబంధిత శాఖల అధికారులు, వీసీ ద్వారా కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వరి కొనుగోలు కేంద్రాల వద్ద లారీల అందుబాటు, ధాన్యం రవాణా ప్రక్రియ, తదితర అంశాలపై సెంటర్ల వారీగా సమీక్ష నిర్వహించారు. ప్రతి వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఇప్పటికి ఎన్ని లారీ లు వచ్చాయి, ఇంకా ఎన్ని లారీలు అవసరం ఉన్నాయనే వివరాల్ని ఆరా తీశారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైనన్ని లారీలను అందుబాటులో ఉంచి, రైతులు ఇబ్బందులు పడకుండా ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు ప్రభుత్వ అవసరం మేరకు వాహనాలను సమకూర్చాల్సిందేనని ఆదేశించారు. ప్రస్తుత అవసరాల మేరకు నిర్దేశించిన కొనుగోలు కేంద్రాలకు అదనపు లారీ లను పంపాలని ఆదేశించారు. అవసరమైతే సిమెంట్, ఇసుక లారీలను కూడా సమకుర్చుకోవాలని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం నిల్వలు పెరగకుండా వేగవంతంగా రవాణా నిర్వహించాలని, రవాణా విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మిల్లుల వద్ద అన్లోడింగ్ విషయం లో ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలనీ, పోలీస్ అధికారుల సమన్వయంతో అన్లోడింగ్ చేయించడం జరుగుతుందని తెలిపారు. అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని తెలిపారు. అదేవిధంగా, కొనుగోలు కేంద్రాల్లో నిర్దేశిత లక్ష్యం ప్రకారం వరి ధాన్యం కొనుగోళ్లు జరగాలని ఆదేశించారు. రైతులు తెచ్చిన ధాన్యాన్ని వేగంగా తూకం వేయాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేవలం ఆయా కేంద్రాలకు కేటాయించిన మిల్లులకు మాత్రమే తరలించాలని, అలా కాదని ఇష్టం ఉన్నట్లు వ్యవహరించి, అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేసిన తర్వాత ధాన్యం మిల్లుకు చేరిన వెంటనే ట్రక్ షీట్ తెప్పించుకొని రైతులకు ఖాతాల్లో వేగంగా నగదు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, జిల్లా మేనేజర్ ఆంజనేయులు, జిల్లా రవాణా శాఖ అధికారిని మానస, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జులు, ఇతర అధికారులు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# పలు సమస్యలపై వినతిపత్రాన్ని అందజేసిన జర్నలిస్ట్ నాయకులు



జనగామ, మే15(విజన్ ఆంధ్ర): జనగామ కలెక్టరేట్లోకి జర్నలిస్టుల వాహనాలను అనుమతించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టి యూ డబ్ల్యూ జె) రాష్ట్ర అధ్యక్షులు విరహత్ ఆలీ కి జనగామ జర్నలిస్టులు వినతిపత్రంను అందజేశారు. శనివారం హైదరాబాద్ నుంచి వరంగల్‌కు వెళ్తున్న సందర్భంగా జనగామలో ఆగిన విరహత్ ఆలీ స్థానిక జర్నలిస్టులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టరేట్‌కు సమాచార సేకరణ కోసం వచ్చే జర్నలిస్టుల వాహనాల పార్కింగ్ విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జర్నలిస్టులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా కలెక్టరేట్‌లోకి జర్నలిస్టుల వాహనాలకు అనుమతి కల్పించాలని, ప్రజలకు సేవలందించే మీడియా ప్రతినిధులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు.అదేవిధంగా అక్రిడెషన్ కమిటీలో ఈ జిల్లాకు సంబంధించిన వారికి అవకాశం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో టి యూ డబ్ల్యూ జె జిల్లా అధ్యక్షులు ఇర్రి మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి సురిగల బిక్షపతి, కోశాధికారి ఓరుగంటి సంతోష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పార్నంది వెంకటస్వామి, సీనియర్ జర్నలిస్టులు కన్నా పర్శారాములు, శ్రీభాష్యం శేషాద్రి, కాసాని ఉపేందర్,తిప్పారపు ఉపెందర్, ఉల్లెంగుల మణికుమార్, జంపాల శ్రీనివాస్, రాణా ప్రతాప్, ఆశిష్ తదితరులు పాల్గొన్నారు.

## టిజిఎస్ జిజిసిఎఫ్ ఎల్ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్యకు శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి మహబూబ్‌నగర్ ఎమ్మెల్యేలు



గద్వాల మే 16 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర గొర్రెలు మరియు మేకల అభివృద్ధి సహకార సమాఖ్య చైర్‌పర్సన్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సరిత తిరుపతయ్య ని హైదరాబాద్ లోని సమాఖ్య కార్యాలయంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు యేన్నాం శ్రీనివాస్ రెడ్డి (మహబూబ్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్),తుడి మేఘరెడ్డి (వనపర్తి శాసనసభ్యులు),జి. మధుసూదన్ రెడ్డి (దేవరకద్ర శాసనసభ్యులు),డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి (నాగర్ కర్నూలు శాసనసభ్యులు) మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛాలు అందించి, ఘనంగా సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. సరిత తిరుపతయ్య నాయకత్వంలో రాష్ట్ర పశుసంవర్ధక రంగం మరింత వృద్ధి సాధించాలని, ఆమె సేవలు రాష్ట్రంలోని గొర్రెలు, మేకల పెంపకందారులకు, పశుసంవర్ధక రంగానికి ఎంతో ఉపయోగపడాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు ఆకాంక్షించారు.

## విద్యార్థులు కళా రంగాల్లోనూ ప్రతిభ చాటాలి

**- విద్యా వారోత్సవాల్లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**




గద్వాల మే 16 (విజన్ ఆంధ్ర) : విద్యార్థులు చదువుతోపాటు కళా రంగాల్లోనూ ప్రతిభ చాటాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో శనివారం ఆర్ట్, క్రాఫ్ట్, కల్చరల్ డే కార్యక్రమాలను ఐడిఓసి సమావేశపు మందిరంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఏ రంగంలో రాణించాలన్న సృజనాత్మకతను అలవర్చుకోవాలని, నూతన ఆవిష్కరణలకు కృషి చేయాలన్నారు. విద్యార్థులతోపాటు పలువురు ఉపాధ్యాయులు తయారుచేసిన క్రాఫ్ట్, ఆర్ట్ వస్తువులు అలంకరణకు, కానుకలుగా ఇచ్చేందుకు కూడా వినియోగించవచ్చన్నారు. విద్యార్థులు నృత్య, నాటక ప్రదర్శనలతో పేరు ప్రఖ్యాతులు సంపాదించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయా కళల్లో రాణించిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో విజయలక్ష్మి, సెక్టోరియల్ అధికారులు మైఖేల్, ప్రసాద్, జ్యోతి, కర్రెప్ప, వివిధ మండలాల విద్యాధికారులు, పలువురు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐజ లో గురుకుల పాఠశాల ఏర్పాటుకు భవనాలను పరిశీలించిన ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, జోనల్ ఆఫీసర్, ప్రిన్సిపల్



అలంపూర్ మే 16 (విజన్ ఆంధ్ర) : ఐజ ప్రభుత్వ ఎస్సీ బాలుర గురుకుల పాఠశాల ఐజ లొ కాకుండా ప్రస్తుతం ఎర్రవల్లిలో నిర్వహించడం జరుగుతుందని, ఐజ మండలానికి చెందిన యువత పాఠశాలను ఐజ పట్టణంలోనే నిర్వహించాలని ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నుషిత, జోనల్ ఆఫీసర్ విద్యుల్లత, పాఠశాల ప్రిన్సిపల్ రామాంజనేయులు అలాగే ఐజ పట్టణ యువకులు రాజు, మల్లికార్జున్ రఘు గౌడ్, మధు కుమార్ (న్యాయవాది), ఏసన్న, లెనిన్, బాబుల ఆధ్వర్యంలో మూడు భవనాలను పరిశీలించడం జరిగింది. అన్ని సౌకర్యాలు కలిగిన ఒక భవనాన్ని జిల్లా కలెక్టర్ అనుమతి మేరకు ఎంపిక చేయనున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు నుషిత ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిక కాగానే ఎస్సీ బాలుర గురుకుల పాఠశాలను ఐజ లో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

## భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలి

**- విద్యార్థి సాత్విక్ ను అభినందించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్...**



నిజామాబాద్ మే16:( విజన్ ఆంధ్ర) ఒలంపియాడ్ సైన్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సాత్విక్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని సుభాష్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి పాఠశాల విద్యతో పాటు ఇతర సబ్జెక్టుల విజ్ఞానాన్ని నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే క్రీడల్లోనూ తర్ఫీదు పొందాలని సూచించారు. వేసవి సెలవులను వృధా చేయకుండా ప్రతి విద్యార్థి ఏదో ఒక రంగంలో శిక్షణ పొందాలన్నారు. పేద విద్యార్థులకు తన వంతు ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. తమ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థి సాత్విక్ ఉత్తమ ప్రతిభను కనబరచడం సంతోషంగా ఉందన్నారు.

## విద్యా విధానంలో విశ్వసనీయత పతనమవ్వడాన్ని సూచిస్తుంది "నీట్ 2026"



హైదరాబాద్ 2026, ( ఆకెళ్ళ విశ్వనాథ్ ) : ఒక 150 పేజీల "పిడిఎఫ్" వల్ల 22.8 లక్షల విద్యార్థుల కలలు ఆవిరైపోయాయి, బందీగా మారాయి. నీట్ పేపర్ లీక్ ఒక కుంభకోణం కాదు, అది వ్యవస్థాగత పతనం. భారతదేశం గతంలో అన్నో అవినీతి కుంభకోణాలు, పరిపాలనా వైఫల్యాలు, సంస్థాగత అవమానాలను చూసింది. కానీ నీట్-యూజీ 2026 ను దేశవ్యాప్తంగా రద్దు చేయడం అనేది ఒక విభిన్నమైన విపత్తు ఇది. దాదాపు 22.8 లక్షల మంది విద్యార్థులపై ప్రభావం చూపే నీట్-యూజీ 2026 ను దేశవ్యాప్తంగా రద్దు చేయడం, భారతదేశపు అత్యంత కీలకమైన విద్యా కేంద్రంలో విశ్వసనీయత చారిత్రాత్మకంగా పతనమవ్వడాన్ని సూచిస్తుంది. వాట్సాప్‌లో ప్రచారంలో ఉన్న 150 పేజీల "గెస్ పేపర్" పిడిఎఫ్ లీక్ అయిందన్న ఆరోపణలు, అసలు పరీక్షతో గణనీయమైన సారూప్యతను కలిగి ఉండటంతో, వైద్య సీట్లను అక్రమ సరుకుల్లా అమ్మే ఒక వ్యవస్థీకృత బ్లాక్-మార్కెట్ విధానాన్ని బట్టబయలు చేశాయి. 5,000కు పైగా కేంద్రాలలో ఒకే షిఫ్ట్‌లో జరిగిన ఈ లీక్, ప్రమాదకరమైన 'సింగిల్ పాయింట్ ఆఫ్ ఫెయిల్యూర్' వ్యవస్థను బట్టబయలు చేసింది. బయోమెట్రిక్ తనిఖీలు, ఏఐ నిఘా,సిగ్నల్ జామ్మర్లు ఉన్నప్పటికీ, సరఫరా గొలుసులోని అవినీతి సాంకేతికతను అధిగమించింది. ఈ సంక్షోభం ఒక్కచోట జరిగినది కాదు, ఇది దశాబ్ద కాలంగా ఉన్న వ్యవస్థాగత బలహీనతకు నిదర్శనం. నీట్ పరిక్షలో బహుళ-దశల కంప్యూటర్ ఆధారిత విధాన ప్రక్రియ మారేంత వరకు, ప్రతిభ అనేది బేరసారాలకు అతీతంగానే మిగిలిపోతుంది.

## కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌ను కలిసి పూల మొక్కను అందించిన డీఆర్డీఏ పిడి

కామారెడ్డి బ్యూరో మే 16 (విజన్ఆంధ్ర) : అదనపు డీఆర్డీఏ ఈజీఎస్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన కుటుంబరావు శనివారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.



## యువజన క్రీడలు, టూరిజం వారోత్సవాలను విజయవంతం చేయాలి

**- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**



వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 16 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మే, 18 నుండి 23 వరకు నిర్వహించనున్న యువజన క్రీడలు, టూరిజం వారోత్సవాలను లైన్ డిపార్ట్మెంట్ అధికారులు, మండల స్థాయి అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. శనివారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యచరణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వివరిస్తూ మే, 18 నుండి 23 వరకు యువజన క్రీడలు, టూరిజం వారోత్సవాలను నిర్వహించాల్సి ఉందని, యువజన క్రీడలు, టూరిజం వారోత్సవాలను లైన్ డిపార్ట్మెంట్ అధికారులు, సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా మే 18వ తేదీన ఫిట్ అండ్ యాక్టివ్ తెలంగాణ కార్యక్రమం సందర్భంగా ఉదయం 6.30 గంటలకు ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానం నుండి వయా బస్ డిపో పాలిటెక్నిక్ కళాశాల మైదానం వరకు 2 కి.మీ. రన్ ఉంటుంది. యువ టూరిజం క్లబ్ లను జాగృతం చేసే గోడ పత్రిక ఆవిష్కరణ ఉంటుంది. రెండవ రోజు కెరీర్ అండ్ స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమం, చారిత్రాత్మక పురాతన కట్టడాల పై అవగాహన కార్యక్రమం ఉంటుంది. మూడవ రోజు యూత్ లీడర్ షిప్ సమ్మిట్, టూరిజం కు సంబంధించి హెరిటేజ్ వాక్ , లోకల్ గైడ్ వాలంటీర్ల రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాలుగవరోజు స్పోర్ట్స్ డే సందర్భంగా పెబ్బేరు లో ఫుట్ బాల్ క్రీడలు నిర్వహించబడును. ఐదవ రోజు యూత్ ఫర్ క్లీన్ తెలంగాణ, పర్యాటక ప్రాంతాల్లో స్వచ్ఛదనం కార్యక్రమం ఉంటుంది. ఆరవ రోజు ఉద్యోగ సాధన, టూరిజం బ్రాండ్ కిట్ విడుదల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమాలను రోజు వారిగా జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాల్లో నిర్వహించి విజయవంతం చేయాలని సూచించారు. యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి సుధీర్ కుమార్ రెడ్డి, డి.ఈ.ఓ అబ్దుల్ ఘని, ఇండస్ట్రియల్ అధికారి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలి

**- ఐసీఏఆర్ ఆధ్వర్యంలో రైతులకు టార్పాలిన్ కవర్ల పంపిణీ**



వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 16 (విజన్ ఆంధ్ర) గ్రామస్తుడిగా పుట్టిన ఊరికి ఎంతో కొంత మేలు చేసినప్పుడే కన్నతల్లి రుణం తీర్చుకున్నట్లవుతుందని, అందరం కలిసికట్టుగా ఉంటేనే గ్రామాభివృద్ధి సాధ్యమని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని భారత చిరుధాన్యాల పరిశోధన సంస్థ సౌజన్యంతో శనివారం వనపర్తి మండలం అప్పాయిపల్లి గ్రామంలో రైతులకు ఉచిత శిక్షణా కార్యక్రమం, టార్పాలిన్ కవర్ల పంపిణీ చేపట్టారు. గ్రామ సర్పంచ్ పద్మా విష్ణు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఐసీఏఆర్ ప్రధాన శాస్త్రవేత్తలు డా. ఏ. కళైసేకర్, డా. కె. శ్రీనివాస బాబు మార్గదర్శకత్వం వహించారు. ఐసీఏఆర్ సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్ జక్కుల భగవంతు యాదవ్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 100 మంది ఎస్సీ సన్న, చిన్నకారు రైతులకు ఆధునిక వ్యవసాయంపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ... రైతులు సాంప్రదాయ పంటలతో పాటు చిరుధాన్యాల (మిల్లెట్స్) సాగుపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. పంట మార్పిడి పద్ధతులను పాటించడం ద్వారా తెగుళ్ల ఉధృతి తగ్గి, అధిక దిగుబడితో పాటు ఆశించిన లాభాలు సాధించవచ్చని వివరించారు. శిక్షణ అనంతరం అర్హులైన 100 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ. 3,500 విలువ చేసే టార్పాలిన్ కవర్లను ఉచితంగా పంపిణీ చేశారు. అప్పాయిపల్లి గ్రామానికి చెందిన భగవంతు యాదవ్ ఐసీఏఆర్ సంస్థలో పని చేస్తూ, తన సొంత ఊరి రైతుల మేలు కోసం ఈ కార్యక్రమాన్ని పట్టుబట్టి నిర్వహించడం పట్ల గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు ఆయనను ఘనంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ డీసీసీబీ ఉపాధ్యక్షులు డి. శంకర్రావు, మాజీ సర్పంచ్ డి. రామారావు, ఉప సర్పంచ్ దాసు, తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు మాధవరావు, నాయకులు డి. ఆనందరావు, ఎస్. నాగేంద్రం, వార్డు సభ్యురాలు వి. రామచంద్రి, గ్రామ కార్యదర్శి నర్మద, వ్యవసాయ అధికారి కురుమయ్య, రెవెన్యూ అధికారి వెంకటన్న పాల్గొన్నారు. అలాగే ఐసీఏఆర్ శాస్త్రవేత్తలు డాక్టర్ జీవిత, డాక్టర్ రాజశేఖర్, సిబ్బంది కోమలితో పాటు గ్రామ రైతులు చిన్న వెంకటన్న, జె. రాములు, వి. శ్రీనివాసులు, కె. ఆంజనేయులు, కె. బాలస్వామి, జె. తిరుపతయ్య, ఆర్. బాలకృష్ణయ్య, పెంటమ్మ, సంధ్యమ్మ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## షెడ్యూల్ ప్రకారం ఓటరు జాబితా తయారు చేయాలి

**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**




గద్వాల్ మే 16 (విజన్ ఆంధ్ర) : ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించి మ్యాపింగ్ ప్రక్రియను పూర్తిచేసి, ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకారం ఫైనల్ ఓటర్ జాబితాను తయారు చేయాల్సి ఉందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)పై శనివారం హైదరాబాద్ నుంచి ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 76.54 శాతం మ్యాపింగ్ పూర్తయిందన్నారు. గద్వాల పురపాలికలో 52.99 శాతం మాత్రమే కావడంతో మెరుగైన పనితీరు కనబరచాలని ఆదేశించారు. గద్వాల మున్సిపాలిటీలో వార్డుల వారీగా సూపర్వైజర్లు, బిఎల్వోలు, వార్డ్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించాలన్నారు. బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించేందుకు ఈనెల 19న రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఫైనల్ ఓటర్ జాబితా అక్టోబర్ 1న ప్రచురించాల్సి ఉన్నందున జూన్ 15 నుంచి 24వ తేదీ వరకు పూర్తికాని మ్యాపింగ్ ప్రిపరేషన్ చేపట్టాలన్నారు. జూన్ 25 నుంచి జూలై 24 వ తేదీ వరకు బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికి తిరిగి ఓటరు జాబితాను సమగ్రంగా రూపొందించేందుకు అవసరమైన ఓటర్ల డాక్యుమెంట్స్ సేకరించాల్సి ఉంటుందన్నారు. జూలై 24 లోగా పోలింగ్ స్టేషన్ల రేష్నలైజేషన్, జూలై 31 న ఎలక్టోరల్ డ్రాఫ్ట్ ప్రచురించాల్సి ఉంటుందన్నారు. డ్రాఫ్ట్ సంబంధించి జూలై 31 నుంచి ఆగస్టు 30వ తేదీ వరకు క్లేమ్స్, అభ్యంతరాలను స్వీకరించాలన్నారు. సెప్టెంబర్ 28 లోగా క్లేమ్స్, అబ్జెక్షన్స్ డిస్పోజల్ చేసి అక్టోబర్ 1న ఫైనల్ ఎలక్ట్రోరల్ పబ్లికేషన్ చేయడం జరుగుతుందన్నారు. కలెక్టరేట్లో, ఆర్డీవో కార్యాలయంలో ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసరావు, సి సెక్షన్ పర్యవేక్షకులు మంజుల, గద్వాల్ తహసిల్దార్ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదుకు సంబంధిత శాఖలు సంసిద్ధంగా ఉండాలి

**- ఈ ప్రక్రియ మే 15 నుండి జూన్ 16 వరకు పూర్తి చేయాలి-కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

కామారెడ్డి బ్యూరో మే16, (విజన్ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర గవర్నర్, తెలంగాణ రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ప్రతాప్ శుక్ల సూచనలు, గవర్నర్ కార్యదర్శి ధాన కిషోర్ ఉత్తర్వుల మేరకు జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నమోదు ప్రక్రియ ప్రారంభించి ముమ్మరం చేసినట్లు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు.. ఈ కార్యక్రమం మే 15 నుండి జూన్ 16 వరకు ప్రత్యేక సభ్యత్వ నమోదు డ్రైవ్ నిర్వహించబడుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక రిజిస్ట్రేషన్ డ్రైవ్ ని సమర్థవంతంగా అమలు చేసేందుకు జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ వై గిరి, రెడ్ క్రాస్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్, స్పెషల్ ఆఫీసర్ గా కార్మిక శాఖ సహాయ కమిషనర్ డాక్టర్ శశి కుమార్, జిల్లా న్యూడల్ ఆఫీసర్ గా కలెక్టర్ నియమించారు. రెడ్ క్రాస్ సంస్థ తరపున కామారెడ్డి జిల్లా బాధ్యులుగా రాజన్న వ్యవహరిస్తున్నారు జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తమ పరిధిలోనికి, ప్రభుత్వ ఉద్యోగులు గడువులోగా సభ్యత్వం తీసుకునే విధంగా తోడ్పడాలని కోరారు. సాధారణ ప్రజలు, వైద్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మే 15 నుండి జూన్ 16 వరకు జరిగే ఈ ప్రత్యేక డ్రైవ్ లో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పెద్ద ఎత్తున పాల్గొని, సమాజ సేవా సంస్థలో భాగమవ్వాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ ప్రక్రియ కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయం నోడల్ రిజిస్ట్రేషన్ కేంద్రంగా పనిచేస్తుందని, ప్రతి ఒక్కరు విధిగా, బాధ్యతగా, రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యత్వం తీసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రెడ్ క్రాస్, మొబైల్ యాప్ ద్వారా ఈ సభ్యత్వ ప్రక్రియను తెలుసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## విద్యారంగ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్**



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి మే 16: (విజన్ ఆంధ్ర) ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వ విద్యా సంస్థలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా కృషి చేస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో చేపట్టిన విద్యా వారోత్సవాలలో భాగంగా జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన "కళా నైపుణ్య, సాంస్కృతిక దినోత్సవం" (కళాయవనిక) కార్యక్రమానికి అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలలో అభివృద్ధి పనులు చేపట్టి సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు చేపడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలో విద్యతో పాటు నైపుణ్యాలు, భాషా పరిజ్ఞానం, క్రీడలు వ్యక్తిగత విజయానికి పునాదులని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు సృజనాత్మక రంగాలలో రాణించాలని, సామాజిక సేవ బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో సౌకర్యాలు కల్పిస్తూ నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా చేస్తున్న విద్యా బోధనతో ప్రభుత్వ పాఠశాలలలో ఫలితాలు అద్భుతంగా వస్తున్నాయని, ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలల వైపు విద్యార్థులు అడుగులు వేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల హస్తకళలు, చిత్రలేఖనాలు, సాంస్కృతిక ప్రదర్శనలను అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈనెల 18న ప్రజావాణి రద్దు

**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



గద్వాల మే 16 (విజన్ ఆంధ్ర) : ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈనెల 18న రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దిశా కమిటీ సమావేశము, భారీ వరదలు, విపత్కర సంఘటనలు సంభవించే సమయంలో సంబంధిత శాఖల అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై ఈనెల 18న జిల్లాలో మాక్ ఎక్సర్సైజ్ నిర్వహిస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం మొత్తం అక్కడే ఉంటున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి సహకరించాలని కోరారు. ఈనెల 25న యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలియజేసినారు.

## ఉద్యోగుల ఆరోగ్యం కోసం హైదరాబాద్ సెయిలింగ్ అనెక్స్ వెల్‌నెస్ కార్యక్రమం



హైదరాబాద్, మే 16 (విజన్ ఆంధ్ర) : టెంపెస్ట్ అడ్వర్టైజింగ్ సంస్థ తన ఉద్యోగుల ఆరోగ్యం, ఫిట్‌నెస్ కోసం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 21 రోజుల హెల్త్ ఛాలెంజ్ 'క్యాటథాన్' ముగింపు వేడుకలు నగరంలో సెయిలింగ్ అనెక్స్‌లో ఘనంగా నిర్వహించినట్లు టెంపెస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ తురాబ్ లక్డావాలా శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవ స్ఫూర్తితో ప్రారంభమైన ఈ 'క్యాటథాన్' పోటీలలో టెంపెస్ట్ సంస్థకు చెందిన హైదరాబాద్, ముంబై, బెంగళూరు, పుణే శాఖల ఉద్యోగులు పాల్గొన్నట్లు తెలిపారు. ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ ఐఏఎస్, గౌరవ అతిథిగా యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ ఆఫ్ తెలంగాణ వైస్ ఛాన్సలర్ డా.కిషోర్ గోపినాథన్(పీహెచ్‌డీ) మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఆఫీస్ సంస్కృతిలో భాగంగానే ఆరోగ్యం, ఫిట్‌నెస్‌కు కూడా ప్రాధాన్యత ఇవ్వడం ఎంతో ముఖ్యమని చెప్పారు. ఈ ఛాలెంజ్‌లో మూడు వారాల పాటు అత్యధిక అడుగులు నడవాలనే లక్ష్యంతో ఒకరితో ఒకరు పోటీ పడి మొదటి మూడు స్థానాల్లో నిలిచిన రేఖా ఓస్వాల్, ప్రసాద్ బి పవార్, అనంత కుండోజ్వార్ తదితరులకు అవార్డులు అందజేశారు.

## సాహితీ రంగానికి శారదా అశోకవర్ధన్ మృతి తీరని లోటు

**-బాలచెలిమి ప్రధాన సంపాదకులు, ప్రచురణకర్త మణికొండ వేదకుమార్**



హైదరాబాద్, మే 16 (విజన్ ఆంధ్ర) : తెలుగు సాహితీ రంగానికి శారదా అశోకవర్ధన్ మృతి తీరని లోటు అని బాలచెలిమి(పిల్లల వికాస పత్రిక) ప్రధాన సంపాదకులు, ప్రచురణకర్త మణికొండ వేదకుమార్ అన్నారు. ఆమె సాహితీ లోకానికి సుపరిచితమైన వ్యక్తి అని కొనియాడారు. ఆమె మరణంపై ఒక ప్రకటనలో ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ ఆకాశవాణి శ్రోతలకు, దూరదర్శన్ ప్రేక్షకులకు, నాటకాలు, నాటికలు, సంగీత రూపకాలు, పాటలు, నవలలు, కథల ద్వారా విశిష్టమైన సాహిత్య సేవ అందించారని గుర్తు చేశారు. బాలసాహిత్య అభివృద్ధికి ఆమె చేసిన కృషి ప్రశంసనీయం అన్నారు. గత మూడున్నర దశాబ్దాలుగా బాలచెలిమితో ఆమెకు ఆత్మీయ అనుబంధం కొనసాగిందని పేర్కొన్నారు. ఆమె రచనలు బాలచెలిమిలో ప్రచురితం అయ్యాయని, బాలల సాహిత్య వర్క్‌షాప్‌లలో ఆమె అందించిన సహకారం, అనేక సందర్భాల్లో అందించిన మార్గదర్శనం చిరస్మరణీయమని తెలిపారు. పిల్లల సాహిత్యానికి అంకితభావంతో ఆమె చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# పెట్రోల్, డీజిల్, కమర్షియల్ గ్యాస్ ధరల పెంపు వెంటనే వెనక్కి తీసుకోవాలి

**- మేడిపల్లి మండల సిపిఐ పార్టీ కార్యదర్శి రచ్చ కిషన్**

**- కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సిపిఐ ఆందోళన**




బోడుప్పల్,మే 16(విజన్ ఆంధ్ర) : పెంచిన ఇంధన, గ్యాస్ ధరలను వెనక్కి తీసుకుని ప్రజలపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించాలని మేడిపల్లి మండల సిపిఐ పార్టీ కార్యదర్శి రచ్చ కిషన్ డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన పెట్రోల్, డీజిల్, కమర్షియల్ గ్యాస్ ధరలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మేడిపల్లి మండల సిపిఐ పార్టీ కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో బుధవారం బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని ఉప్పల్ బస్ డిపో వద్ద ఆందోళన చేశారు.ఈ సందర్భంగా రచ్చ కిషన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వరుసగా ఇంధన ధరలను పెంచడం వల్ల సామాన్య ప్రజలు, రైతులు, కార్మికులు, చిన్న వ్యాపారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల ప్రభావంతో నిత్యావసర వస్తువుల ధరలు కూడా భారీగా పెరిగి ప్రజలపై అదనపు భారం పడుతోందన్నారు. ముఖ్యంగా కమర్షియల్ గ్యాస్ ధరల పెంపుతో చిన్న హోటల్ వ్యాపారులు, చిన్న స్థాయి వ్యాపార సంస్థలు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు.లేని పక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు వి.బి. బాలరాజ్, మండల సహాయ కార్యదర్శి సిహెచ్ మాధవి, బీకేఎంయూ మండల అధ్యక్షుడు భూతం ఐలయ్య, కార్యదర్శి కె. మహాలక్ష్మి, మండల కౌన్సిల్ సభ్యులు నర్సమ్మ, ఇస్తారి, జి. సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

# తోటకూర అజయ్ యాదవ్ కృషి ఫలితం బోడుప్పల్ అభివృద్ధికి కొత్త ఊపు

**- అంబేద్కర్ విగ్రహంవరంగల్ ప్రధాన రహదారికి రూ.3 కోట్లు**

**- పాలకవర్గం లేకున్న ప్రజాపాలన లక్ష్యం**

బోడుప్పల్,మే16(విజన్ ఆంధ్ర ) : బోడుప్పల్ నగర అభివృద్ధిలో కీలకంగా భావిస్తున్న ప్రధాన రహదారుల విస్తరణ అభివృద్ధి పనులకు కొత్త ఊపు వచ్చింది.బోడుప్పల్ అంబేద్కర్ విగ్రహం నుండి వరంగల్ ప్రధాన రహదారి వరకు ఉన్న రహదారి అభివృద్ధి పనులకు రూ. 3 కోట్ల నిధులు మంజూరై టెండర్ల దశకు చేరుకున్నాయని మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తెలిపారు.ఎన్నో సంవత్సరాలుగా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న ఈ రహదారి సమస్య పరిష్కార దశకు చేరుకోవడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా బోడుప్పల్చిలుకానగర్ రోడ్డు, బంగారు మైసమ్మ దేవాలయం నుండి చెంగిచెర్ల వరకు ఉన్న ప్రధాన రహదారి పనులు కూడా త్వరలో పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్



బాబును మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి,కాంగ్రెస్ నేత పక్కీర్ హరినాథ్ రెడ్డి కలిసి మర్యాదపూర్వకంగా కలసి ధన్యవాదాలు తెలిపారు. నగర అభివృద్ధికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి శ్రీధర్ బాబు,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్లయాదవ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అజయ్ యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న రహదారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు చెప్పారు.ముఖ్యంగా వరంగల్ ప్రధాన రహదారి నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ఉన్న రహదారి ట్రాఫిక్ సమస్యలు,ప్రమాదాలకు కేంద్రంగా మారిందని,ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సమస్య పరిష్కారానికి కృషి చేసినట్లు వివరించారు.ఇప్పటికే కొన్ని కీలక పనులు పూర్తయ్యాయని రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్థంబాల తొలగింపు పనులు కూడా త్వరలో పూర్తి కానున్నాయని తెలిపారు.పనులు పూర్తయిన వెంటనే రహదారి పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి వచ్చి వేలాది మంది ప్రజలకు ఊరట కలిగించనుందని పేర్కొన్నారు.అలాగే బోడుప్పల్ నుండి చిలుకానగర్ వరకు,బంగారు మైసమ్మ దేవాలయం నుండి చెంగిచెర్ల వరకు వెళ్లే ప్రధాన రహదారులు అభివృద్ధి చెందడంతో పరిసర కాలనీల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. పాలకవర్గం లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పటికప్పుడు ముందుండి పని చేస్తానని ప్రాంత అభివృద్ధే తన లక్ష్యమని మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ స్పష్టం చేశారు.

# బాలల రక్షణలో పోక్సో చట్టం కీలకం

**- పోక్సో చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి.**

**- తల్లిదండ్రులు తమ పిల్లల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి - జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**



నారాయణపేట మే 16 ( విజన్ ఆంధ్ర) : పిల్లలపై లైంగిక నేరాలను అరికట్టేందుకు అమలులో ఉన్న పోక్సో చట్టం గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ శనివారం ఒక ప్రకటన తెలిపారు. పిల్లల రక్షణ, వారి హక్కుల పరిరక్షణ కోసం ఈ చట్టం ఎంతో కీలకమని పేర్కొన్నారు. పిల్లలపై లైంగిక దాడులు, వేధింపులు, దుర్వినియోగం వంటి నేరాలకు పాల్పడిన వారిపై పోక్సో చట్టం కింద కఠిన శిక్షలు విధించబడతాయని తెలిపారు. ఈ చట్టం ప్రకారం 18 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి ఒక్కరినీ పిల్లలు గా పరిగణిస్తారని, వారిపై జరిగే ఏ విధమైన లైంగిక నేరమైనా తీవ్రంగా పరిగణించబడుతుందని స్పష్టం చేశారు. పిల్లలపై జరిగే నేరాలను దాచిపెట్టడం లేదా రాజీ ప్రయత్నాలు చేయడం చట్టవిరుద్ధమని, ఇలాంటి కేసుల్లో తప్పనిసరిగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ హెచ్చరించారు. బాధితులకు న్యాయం చేయడంలో పోలీసులు అత్యంత సున్నితంగా, వేగంగా స్పందిస్తారని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలతో స్నేహపూర్వకంగా మాట్లాడి, మంచి-చెడు స్పర్శల గురించి అవగాహన కల్పించాలని సూచించారు. పిల్లలు ఇంటి దగ్గర ఉన్న, పక్క ఇంట్లో వదిలి వెళ్లిన, పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీలు మరియు ఇతర విద్యాసంస్థలు తల్లిదండ్రులు తమ పిల్లల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎస్పీ తెలిపారు. సమాజంలో ఎక్కడైనా పిల్లలపై అనుమానాస్పద ఘటనలు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు డయల్ 100 కు లేదా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. పోక్సో చట్టం అమలులో పోలీస్ శాఖ కట్టుదిట్టంగా వ్యవహరిస్తుందని, పిల్లల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ పిల్లల రక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పిల్లల భద్రత మనందరి బాధ్యత అనే సందేశంతో సమాజం అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ కోరారు.

# మహిళల భద్రత మనందరి బాధ్యత

**- షీ టీం ఎస్సై కుమారి సునంద**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 16 ( విజన్ ఆంధ్ర): మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ డా. పి శబరిష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈరోజు కురవి పోలీస్ స్టేషన్ పరిధిలోని అయ్యగారి పల్లి గ్రామం నందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (100 రోజుల పని) కింద పనిచేస్తున్న మహిళా , పురుష కార్మికులకు మరియు గ్రామ ప్రజలకు మహబూబాబాద్ షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్సై కుమారి. సునంద మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో మహిళలు ఎదుర్కొనే వేధింపులు, అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను ఎలా సంప్రదించాలి వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే ప్రస్తుత కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాలు, ఫోన్ కాల్స్, న్యూ మోసాలు, సోషల్ మీడియా మోసాలు మరియు ఆన్‌లైన్ వేధింపుల నుండి ఎలా జాగ్రత్తగా ఉండాలో వివరించారు. బాల్య వివాహాల వల్ల కలిగే చట్టపరమైన మరియు సామాజిక సమస్యలను తెలియజేస్తూ, బాల్య వివాహాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరి బాధ్యతను గుర్తు చేశారు. మహబూబాబాద్ షీ టీం నెంబర్:




8712656935, అత్యవసర నెంబర్: Dial 100/112, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్: 1930, మహిళ హెల్ప్ లైన్ నెంబర్: 181/1091. చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్1098, రోడ్డు భద్రతపై మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం, ట్రాఫిక్ నియమాల పాటింపు, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. అదేవిధంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటి వల్ల ఆరోగ్య మరియు కుటుంబ సమస్యలు తలెత్తుతాయని వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో 160 మంది మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద పనిచేసే కార్మికులు గ్రామ ప్రజలు, షీ టీం సిబ్బంది అరుణ, పార్వతి, రమేష్ పాల్గొన్నారు.

## హుస్నాబాద్ నుండి కొత్తపల్లి రోడ్డు నిర్మాణం పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హైమావతి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి 16 మే : హుస్నాబాద్ నుండి కొత్తపల్లి వరకు 77.20కోట్లతో నాలుగు వరసల రోడ్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ కె హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రోడ్ వెంబడి చెట్లు కటింగ్, పొదల తొలగింపు ప్రక్రియ దాదాపు పూర్తి అయిందని ఎలక్ట్రిక్ స్తంభాల షిఫ్టింగ్ పనులు సైతం వేగంగా కొనసాగుతున్నట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్, కాంట్రాక్టర్ జాయింట్ పర్యవేక్షణ చేసి మున్సిపల్ ప్రాంతాల్లో పెండింగ్ లో ఉన్న చెట్లు కటింగ్, మార్కింగ్ చేసిన వరకు నివాసాలను తొలగించే ప్రక్రియ పూర్తి చెయ్యాలని ఆదేశించారు. రోడ్ పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత కాల వ్యవధిలోపు నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట ఆర్డీఓరామ్మూర్తి,తహసిల్దార్ లక్ష్మా రెడ్డి, విద్యుత్ శాఖ డిఈ, తదితరులు ఉన్నారు.

# రెడ్ క్రాస్ సొసైటీని బలోపేతం చేయాలి

**- కలెక్టర్ కే హరిత....**



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి మే 16 (విజన్ ఆంధ్ర) జిల్లాల్లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో పెద్ద మొత్తంలో సభ్యులను చేర్పించి సొసైటీని బలోపేతం చేయడానికి ముందుకు రావాలని కలెక్టర్ కె హరిత అన్నారు శనివారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశం మందిరంలో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వం, బలోపేతంపై అధికారులు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి అదన కలెక్టర్ లోకల్ బాడీ యువరాజ్ మార్మట్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాల్లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యత్వం పొందడం ద్వారా సొసైటీని బలోపేతం చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు సొసైటీలలో పాట్రాన్ గా సభ్యత్వం కొరకు 25 వేలు వైస్ పాట్రాన్ గా సభ్యత్వంకు 12వేల500 రూపాయలు జీవితకాల సభ్యులుగా సభ్యత్వానికి వెయ్యి రూపాయలు సంవత్సరకాల సభ్యత్వానికి 100 రూపాయలు రుసుము కట్టి సభ్యత్వం పొందాలన్నారు జిల్లాల్లో సర్పంచులు కౌన్సిలర్లు ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు పరిశ్రమల యాజమానులు ఉపాధ్యాయులు ఉద్యోగులు బార్ అసోసియేషన్ సభ్యులు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు మండల స్థాయి అధికారులు మండల ప్రముఖులతో రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యత్వం చేయించాలని అన్నారు ప్రతి ఒక్కరు సభ్యత్వం తీసుకోవడం ద్వారా సొసైటీని బలోపేతం చేయవచ్చన్నారు ఆ దిశగా అధికారులు కార్య చరణ రూపొందించాలన్నారు ఈ కార్యక్రమములో అధికారులు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## గృహగణన నమోదు ప్రక్రియను పరిశీలించిన ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి



మల్కాజిగిరి, మే16, (విజన్ ఆంధ్ర): మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో శనివారం చేపట్టిన గృహ గణన కార్యక్రమాన్ని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన కోరారు. శనివారం ఆయన ఈస్ట్ ఆనంద్ బాగ్ లో పర్యటించి, క్షేత్రస్థాయిలో ఈ నమోదు ప్రక్రియను పరిశీలించారు. గృహగణన నమోదు ప్రక్రియను సమగ్రంగా చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. దీనికి స్పందించిన అధికారులు మాట్లాడుతూ... మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో మొత్తం 4 వార్డులు ఉండగా, 281 హౌస్ లిస్టింగ్ బ్లాక్స్ (హెచ్ ఎల్ బీ ఎస్) ఏర్పాటు చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమం నిర్వహణలో 281 మంది ఎన్యూమ రేటర్లు, 39 మంది సూపర్వైజర్లు విధులు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వినయకృష్ణ రెడ్డి మాట్లా డుతూ తమ ఇంటి వద్దకు వస్తున్న ఎన్యూమరేటర్స్ కి ప్రజలు అందరూ సహకరిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్, డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజక్క పేట విశ్వబ్రాహ్మణ నూతన గ్రామ అధ్యక్షుడుగా పిన్నోజి ప్రభాకర్

విజన్ ఆంధ్ర దుబ్బాక రిపోర్టర్ : సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం రాజక్క పేట గ్రామంలోని విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు పిన్నోజి ప్రభాకర్ మాట్లాడుతూ మా విశ్వబ్రాహ్మనులను కూడా ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా అదుకోవాలని కోరారు. గ్రామాలలో మా విశ్వబ్రాహ్మణులకు ఉపాధి లేక వలసలు పోవడం జరుగుతుంది అన్నారు. ప్రతి నెల మాకు పెన్షన్ కూడా ప్రభుత్వం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు పిన్నోజి ప్రభాకర్, ఉపాధ్యక్షుడు సంగోజి సుదర్శన్, క్యాషియర్ సంగోజి మహేందర్, కార్యదర్శి పిన్నోజి బాలకృష్ణ పాల్గొన్నారు.

# ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధం

**- జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక.**




నారాయణపేట ప్రతినిధి మే 16 (విజన్ ఆంధ్ర) : భవిష్యత్తు లో వచ్చే ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం కార్యాచరణ ను సిద్ధం చేసుకున్నట్లు జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక తెలిపారు. పర్యావరణ విపత్తులను ఎలా ఎదుర్కోవాలి? ఎలా సన్నద్ధం కావాలని శనివారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మక్తల్ నియోజక వర్గం కృష్ణానది లో ప్రవాహం పెరిగి వరదలు, వరద ఉధృతి వచ్చే ప్రమాదం ఉంటుందని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, భవిష్యత్తు లో ప్రమాదాలు సంభవిస్తే ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఆయా ప్రభుత్వ శాఖలు ఏ విధంగా స్పందించాలి?. తీసుకోవాల్సిన ముందస్తు కార్యాచరణ ఏమిటి అన్నదానిపై చర్చించారు. సమావేశంలో రూపొందించుకున్న కార్య చరణతో ఈ నెల 18 న ఉదయం 8 గంటల నుంచి జిల్లాలోని ఎంపిక చేసిన 7 ప్రాంతాల్లో మాక్ డ్రిల్ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మాక్ డ్రిల్ కు ఎలా సిద్ధం కావాలి, డ్రిల్ లో ఏం చేయాలి అనే విషయాలపై కలెక్టర్ అధికారులకు తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. సోమవారం ఉదయం మాక్ డ్రిల్ చేసేందుకు జిల్లాలోని నదీ పరివాహక ప్రాంతమైన హిందూపూర్, వాసు నగర్ లో 5 ప్రాంతాలతో పాటు మక్తల్ నియోజక వర్గ కేంద్రంలోని ఎల్లమ్మ కుంట కాలనీ, మక్తల్ ఏరియా ఆసుపత్రి ని ఎంపిక చేసినట్లు ఆమె వెల్లడించారు. అంతేకాకుండా జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్, మక్తల్ రిలీఫ్ క్యాంప్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు కలెక్టర్ కృష్ణా నదిలో ఎన్ని క్యూసెక్కుల నీళ్ళు వస్తే వరద ఉధృతి పెరుగుతుందని? వరద సమాచారం వచ్చిన వెంటనే తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. 7లక్షల క్యూసెక్కుల నీళ్ళు ఎగువన ఉన్న నారాయణ పూర్ నుంచి వస్తే మూడు గంటలలోపు కృష్ణా నదికి వరద ఉధృతి పెరుగుతుందని, నదీ పరివాహక ప్రాంతాలు జల మయం అయ్యే ప్రమాదం ఉందని కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఎస్. డీ. సీ రాజేందర్ గౌడ్, ఎఫ్ ఆర్ వో సురేష్ రెడ్డి, ఏవో శ్రీధర్, ఆర్టీవో మేఘా గాంధీ, సీపీఓ ఖాఫూ వాహన్, పశు సంవర్ధక శాఖ అధికారి ఈశ్వర్ రెడ్డి, సీఐ శివ శంకర్, కలెక్టరేట్ అధికారిని కల్యాణి, సంబంధిత అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీశనేశ్వర జయంతి వేడుకలు...

**వేలాదిగా శనీశ్వర స్వామిని దర్శించిన భక్తులు....**



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) మే16 శ్రీ పరాభవ నామ సంవత్సరం వైశాఖమాసం మాసం కృష్ణ పక్షం అమావాస్య శనివారం, నాడు బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శ్రీశనేశ్వర స్వామికి భక్తులచే శని గ్రహదోష నివారణకు స్వామివారికి తిలతైలా అభిషేకలు భక్తితో వేదమంత్రచరణల మధ్య జరిగాయి. శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనీశ్వర జయంతి సందర్భంగా అమావాస్య తిథిలోశనివారం నాడు ప్రత్యేకంగా తిలతైల అభిషేకాల పూజలు, అష్టోత్తరపూజలు, అర్చనలునిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుండి వేలాది భక్తులు స్వామివారిని దర్శించి కృపాకటాక్షాలు పొందారని అన్నారు.ఈ మాసంలో స్వామివారిని కొలిచిన అత్యధిక సంతృప్తి పొంది విశేష ఫలితాన్ని భక్తులకు ఇస్తారని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు జన్మ రిత్యా,గోచార రీత్యా శనిగ్రహ దోష నివారణకు స్వామివారిని శక్తిమేరకు పూజించాలని అన్నారు. ఈ ఆలయంలో గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు,దీపారాధన నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచేనిర్వహించారు.అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీచేశారు.ఈకార్యక్రమం లో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, గ్రామ సర్పంచ్ఓ.సుగుణమ్మ,కమిటీ సభ్యులు కెంచె రాజేష్, ప్రభాకరచారి,పుల్లయ్య, అడ్వకేట్ వీర శేఖర్ చారి, శ్రీకాంత్ రెడ్డి,ఆలయ అర్చకులు శాంతి కుమార్, ఉమమహేశ్వర్,సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచి పేదల నడ్డి విరిచిన కేంద్రం..

**సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు**



సూర్యాపేట మే 16:(విజన్ ఆంధ్ర) : కేంద్రం లో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, సి ఎన్ జి గ్యాస్ ధరలు పెంచి పేదల నడ్డి విరిచిందని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో వాణిజ్య భవన్ సెంటర్లో ఆటోలను తాళ్లతో లాగుతూ వినూత్న నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలతో ఇబ్బంది పడుతున్న సామాన్యులు తాజాగా పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో పేద మధ్య తరగతి ప్రజలపై మరింత భారం పెరిగింది అన్నారు. కేంద్ర ప్రభుత్వం ధరలను పెంచబోమని అబద్ధాలు ప్రచారం చేస్తూ ప్రజల నమ్మిస్తూ ఎన్నికలు ముగిసిన వెంటనే ధరలను పెంచుతూ మోసం చేస్తున్నారని విమర్శించారు. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు పెరగడంతో ఇక్కడ కూడా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచుతున్నామని మాట్లాడుతున్న బిజెపి ప్రభుత్వం అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ తగ్గినప్పుడు ఎందుకు ఇక్కడ ధరలు తగ్గించలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని మోడీ సర్కార్ కార్పొరేట్ వర్గాలకు ఊడిగం చేస్తూ పేదల సంక్షేమాన్ని విస్మరిస్తుందని అన్నారు. గడిచిన 12 ఏళ్లుగా ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్ శక్తుల కనుసన్నల్లో పాలకులు ముందుకు సాగుతున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక చర్యలను ప్రతి ఒక్కరూ నిరసించాలని పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించని ఎడల ప్రజా ఆగ్రహాన్ని గురికాక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ అనంతుల మల్లేశ్వరి, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబు, గీత పనివారాల సంఘం జిల్లా అధ్యక్షులు రేగటి లింగయ్య, పట్టణ కార్యవర్గ సభ్యులు చామల అశోక్ కుమార్, దీకొండ శ్రీనివాస్, పట్టణ మైనార్టీ నాయకులు ఎండి పాషా, ఏఐవైఎఫ్ గౌరవ పట్టణ అధ్యక్షులు కుక్కడప్పు శౌరి, పట్టణ కార్యదర్శి ఎడెల్లి శ్రీకాంత్, పూన్నం రమేష్ , అయితే గాని కామేష్, గురు స్వామి, మహిళా సంఘం నియోజకవర్గ నాయకురాలు పొదిల వెంకటమ్మ, దంతాల పద్మ రేఖ, దేశ గాని హేమలత, సివిల్ సప్లై హమాలీ నాయకుడు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగ సందర్భంగా పీస్ కమిటీ సమావేశం

**- శాంతియుత వాతావరణంలో పండుగ నిర్వహించుకోవాలి**

**- ఉప్పల్ డీసీపీ సురేష్ కుమార్**




బోడుప్పల్,మే16(విజన్ ఆంధ్ర) : బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఉప్పల్ డీసీపీ సురేష్ కుమార్ సూచించారు. శుక్రవారం మేడిపల్లిలోని ఎం.కే.బి.ఆర్ ఫంక్షన్ హాల్లో మేడిపల్లి డివిజన్ పరిధిలోని మేడిపల్లి, పోచారం,ఘట్‌కేసర్,చర్లపల్లి పోలీస్ స్టేషన్ల పరిధికి చెందిన ప్రజలతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఉప్పల్ ఏ డీసీపీ వెంకట రమణ,మేడిపల్లి ఏసీపీ మోహన్ కుమార్, పాల్గొని మాట్లాడారు.పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.ఏదైనా అనుమానాస్పద ఘటన లేదా సమస్య తలెత్తిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఎవరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకూడదని,సామరస్య వాతావరణాన్ని కాపాడాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.పండుగ వేళ పోలీసు శాఖతో ప్రజలు సహకరించి శాంతిభద్రతలు పరిరక్షించడంలో భాగస్వాములు కావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడిపల్లి సీఐ చింత శంకరయ్య, పోచారం, ఘట్‌కేసర్, చర్లపల్లి పోలీస్ స్టేషన్ల సీఐలు, ఎస్ఐలు,ప్రజాప్రతినిధులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మద్దూరు వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



నారాయణపేట మే 16 ( విజన్ ఆంధ్ర) : నారాయణ పేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలోని మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో నిల్వ ఉన్న ధాన్యం బస్తాలను చూసి మిల్లులకు తరలించాలని ఆదేశించగా, దొడ్డు రకం వడ్లు ఎక్కువగా ఉన్నాయని, కోస్గి ధనలక్ష్మి రైస్ మిల్లు యజమాని బస్తాలను పంపించ వద్దు అని చెప్పి కేవలం కోస్గి మండలానికి చెందిన కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే బస్తాలను మాత్రమే మిల్లుకు తెప్పించుకుంటున్నారని కేంద్రం నిర్వాహకులు కలెక్టర్ కు తెలిపారు. స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారికి ఫోన్ చేసి మాట్లాడి మద్దూరు కేంద్రానికి చెందిన ధ్యానం బస్తాలను మిల్లు లో దించుకునేలా చూడాలని ఆదేశించారు. కేంద్రానికి ఇంతవరకు 16 వేల బస్తాలు విక్రయానికి వచ్చాయని, ఇంకా 5 నుంచి 7 వేల బస్తాలు వచ్చే అవకాశం ఉందని నిర్వాహకులు కలెక్టర్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దూరు తహసిల్దార్ మహేశ్, పుర కమిషనర్ శ్రీకాంత్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఊట్కూర్ లో భక్తులతో కిటకిటలాడినదేవాలయాలు.



ఊట్కూర్, మే 16 ( విజన్ ఆంధ్ర) ఊట్కూర్ మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో దేవాలయాలు శనివారం అమావాస్య కావడంతో భక్తులతో కిటకిటలాడాయి. తెలంగాణ కర్ణాటక సరిహద్దులో పర్యాటక క్షేత్రం గా భాసిల్లుతున్న శ్రీ శంకర్ లింగేశ్వర స్వామి, ఊట్కూర్ లో అయ్యప్పస్వామి, మూగ బసవేశ్వరస్వామి, వీరభద్రేశ్వర స్వామి, కాళికామాత, శ్రీ అంబా భవానిమాత, ఈశ్వర్ మందిరం శివాలయం, బిజ్వార్ అంబాత్రేయ క్షేత్రం పులిమామిడి రామలింగేశ్వర స్వామి దేవాలయం, కొల్లూర్ నరసన్న తాత, నిడుగుర్తి గుట్టపై శివాలయం, శిరిడి సాయిబాబా దేవాలయాలతో పాటు పలు ఆలయాల్లో పురోహితులు భక్తులు అభిషేకాలు అర్చనలు ప్రత్యేక పూజలునిర్వహించారు. అమావాస్య పర్వదినం పురస్కరించుకొని దేవాలయాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాలునిర్వహించారు.

**బిజ్వార్ పడమటి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు...**

శని జయంతి సందర్భంగా బిజ్వార్ శ్రీ పడమటి ఆంజనేయ స్వామికి పూజారి రవి కుమార్ జోషి తైల లేపనం చేసి ప్రత్యేక పూజలు చేశారు. శని దేవుని పుట్టిన రోజు అమావాస్య మరియు శని వారం కలిసి రావడం వలన స్వామి వారిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఈ కార్యక్రమం లో భక్తులు హెచ్. నర్సింహా, తిరుపతి, కేశవులు, రాజా గౌడ్, శ్రీనివాస్ రెడ్డి,బాలంజ నేయులు, తిరుమలేష్, సీతాంజనేయులు, హన్మేష్, ఆంజనేయులు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యంతోనే ముందుకు సాగవచ్చు.



నారాయణపేట మే 16 (విజన్ ఆంధ్ర) : లక్ష్యంతోనే ముందుకు సాగవచ్చునని కృషి పట్టుదల ఓర్పు తో దేనినైనా సాధించవచ్చునని కష్టంతో కాకుండా ఇష్టంతో అనుకున్న పనిని సులభంగా సాధించ వచ్చుననిజిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ ఎం గోవిందరాజు అన్నారు శనివారం బాలకేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాలు కళా వైభవం ఆర్ట్ కల్చరల్ డే కార్యమానికి డి ఈవో ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలిక్కి తీసేందుకు సంస్కృతి సాంప్రదాయ కళలు దోహద పడతాయని చిన్నారులు వేసవి సెలవులు వృధా చేయకుండా బాలకేంద్రంలో 41రోజులపాటు వివిధ కళాంశాల పై వేసవి శిక్షణ నిర్వహిస్తున్నామని తమకు నచ్చిన కళలు నేర్చుకోవాలని అన్నారు అంతకుముందు నృత్యం పాటలు డ్రాయింగ్ క్రాఫ్ట్ పోటీలలో గెలుపొందిన విజేతలకు జ్ఞాపిక ప్రశంసాపత్రాలను అందించారు ఈ కార్యక్రమంలో సి యంవో రాజేంద్ర కుమార్ ఎయంవో విద్యాసాగర్ సెక్టోరల్ అధికారి నాగార్జున్ రెడ్డి మిడ్డె మిల్స్ అధికారి యాదయ్య శెట్టి బాలకేంద్ర సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి వసంత్ కుమార్ సంగ నర్సింహులు జ్ఞానమృత శ్రీకాంత్ ఏడికే సాయినాథ్ ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి,పీర్జాదిగూడలో మౌలిక వసతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**- జోనల్ కమిషనర్‌కు కాంగ్రెస్ నేత తుంగతుర్తి రవి వినతి**



బోడుప్పల్,మే16(విజన్ ఆంధ్ర) : మేడిపల్లి, పీర్జాదిగూడ డివిజన్ల పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ పీర్జాదిగూడ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి శనివారం ఉప్పల్ జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి కాలనీ,బీపీఎం కాలనీతో పాటు పలు కాలనీల ప్రజలు కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిందని,మురుగునీరు రోడ్లపైకి వచ్చి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తోందని అన్నారు.డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.అలాగే గుంతల మయంగా మారిన అంతర్గత రహదారులను వెంటనే మరమ్మతులు చేసి కొత్త సీసీ రోడ్లు నిర్మించాలని కోరారు.వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని కాలనీలకు క్రమబద్ధంగా స్వచ్ఛమైన తాగునీటి సరఫరా చేపట్టాలని జోనల్ కమిషనర్‌ను కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ చంద్రశేఖర్ చింతం,వైస్ ప్రెసిడెంట్ గోపిరెడ్డి కృష్ణారెడ్డి,జాయింట్ సెక్రటరీ జగతి శ్రీనివాస్,జలగం శరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చెంచుల జీవనోపాధి అభివృద్ధికి టీజీఐఎల్పీ కీలకం

**- జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్,**



నాగర్‌కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): మే 15 జిల్లా లోని ఆదివాసి గిరిజన అత్యంత పేద, వెనుకబడిన వర్గాల జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న తెలంగాణ ఇన్‌క్లూజివ్ లైవ్లీహుడ్స్ ప్రోగ్రాం (టీజీఐఎల్పీ)నుసమర్థవంతంగా అమలు చేసి చెంచు గిరిజన కుటుంబాలను ఆర్థికంగా స్వావలంబన దిశగా తీసుకెళ్లాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని మల్లాపూర్ పెంట గ్రామాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి, అత్యంత పేదరిక పరిస్థితుల్లో జీవిస్తున్నట్లు గుర్తించిన 34 చెంచు కుటుంబాలతో సమావేశమై వారి సమస్యలను నేరుగా కలెక్టర్ తెలుసుకున్నారు. కుటుంబాల జీవన విధానం, ఉపాధి అవకాశాలు, ఆరోగ్య పరిస్థితులు, పిల్లల విద్య, తాగునీటి సౌకర్యాలు వంటి అంశాలపై సమగ్రంగా ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. చెంచు గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తరతరాలుగా అడవులపై ఆధారపడి జీవిస్తున్నచెంచుకుటుంబాలను ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధిలోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. టీజీఐఎల్పీ కార్యక్రమం ద్వారా ఎంపిక చేసిన కుటుంబాలకు స్థిరమైన జీవనోపాధి అవకాశాలు కల్పించి, వారిని స్వయం ఆదాయం పొందే స్థాయికి చేర్చాలని అత్యంత పేదరికంలో ఉన్న కుటుంబాలను కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారులుగానే కాకుండా, ఆర్థికంగా నిలదొక్కుకునే కుటుంబాలుగాతీర్చిదిద్దేందుకు కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి కుటుంబానికి వారి సామర్థ్యాలు, ఆసక్తులను ఆధారంగా చేసుకుని ప్రత్యేక జీవనోపాధి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. పశుపోషణ, కోళ్ల పెంపకం, చిన్నచిన్న వ్యాపారాలు, అటవీ ఉత్పత్తుల ఆధారిత ఉపాధి, వ్యవసాయ అనుబంధ రంగాల్లో శిక్షణలు ఇచ్చి ఆదాయ వనరులు పెంచాలని అధికారులకు ఆదేశించారు.చెంచు మహిళల ఆర్థిక సాధికారతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, మళ్లీ 20వ తేదీన సందర్శిస్తానని అప్పటివరకు వారికి అనువైన స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించాలని కోరారు మహిళా సంఘాల ద్వారా పొదుపు అలవాట్లు పెంపొందించి, బ్యాంకు లింకేజీలు కల్పించడం ద్వారా స్వయం ఉపాధిఅవకాశాలను విస్తరించా లని, గిరిజన యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు అందించి ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మల్లాపూర్ పెంటలో మౌలిక వసతుల కొరతపై గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, తాగునీరు, విద్యుత్, రహదారులు, ఆరోగ్య సేవలు, విద్యా సౌకర్యాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధితశాఖలఅధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పిల్లలు చదువుకు దూరం కాకుండా ఆశ్రమ పాఠశాలలు, గురుకులాల్లో ప్రవేశాలు కల్పించాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం అర్హులైన చెంచు కుటుంబాలకు చేరేలా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని, పింఛన్లు, రేషన్, ఆరోగ్య భద్రత పథకాలు, గృహ నిర్మాణ పథకాలు వంటిప్రయోజనాలు అందకుండా ఎవరూ మిగలకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. చెంచు కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు మానవీయ దృక్పథంతోపరిష్కరించాలని, గ్రామ స్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యం కేవలం సాయం అందించడం మాత్రమే కాకుండా, ప్రతి కుటుంబం గౌరవప్రదమైన జీవితం గడపగలిగే స్థాయికి తీసుకెళ్లడమేనని కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పిడి చిన్న ఓబులేష్, అచ్చంపేట ఆర్డీవో యాదగిరి గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోజుకు 15 వేల మెట్రిక్ టన్నుల సేకరణే లక్ష్యం

**- మిల్లుల వద్ద 12 గంటల్లోపు అన్ లోడింగ్ పూర్తి కావాలి**

**- నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు**

**- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



సూర్యాపేట మే 16:(విజన్ ఆంధ్ర) : జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా, డివిజన్ స్థాయి, మండల స్థాయి అధికారులతో ధాన్యం సేకరణపై వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు చేయాలని పిలుపునిచ్చారు.కొన్ని అనివార్య కారణాల వల్ల ప్రస్తుతం అనుకున్న స్థాయిలో ధాన్యం సేకరణ జరగడం లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రారంభంలో రోజుకు 5 వేల నుండి 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు తెలిపిన ఆయన.. ఇకపై ఆ వేగాన్ని పెంచి రోజుకు 15 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని, ఇందుకోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సమయానికి లారీలు రావడం లేదని, వచ్చిన లారీలను కూడా సెంటర్ ఇంచార్జ్ లు కొన్ని నిర్దిష్ట మిల్లులకు మాత్రమే ఎక్కువగా పంపిస్తున్నారని అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనివల్ల మిల్లుల వద్ద లారీలు గంటల తరబడి నిలిచిపోతున్నా యన్నారు. మండల తహశీల్దార్లు ప్రత్యేక బాధ్యత తీసుకొని, మిల్లుల వద్ద ఎక్కువ లారీలు నిలిచిపోయిన చోట త్వరితగతిన అన్ లోడింగ్ ప్రక్రియ జరిగేలా చూడాలి. అదే విధంగా మిల్లుకు చేరుకున్న లారీలు 12 గంటల లోపు అన్ లోడింగ్ పూర్తి చేయాలని, ఒకవేళ 12 గంటల లోపు అన్ లోడింగ్ ప్రారంభం కాకపోతే, వెంటనే ఆ లారీలను ప్రత్యామ్నాయ అన్ లోడింగ్ పాయింట్లకు మళ్లించాలని సూచించారు. కొనుగోలు కేంద్రం నుండి లారీలో ధాన్యం లోడింగ్ పూర్తి చేసి, 3 గంటల లోపు మిల్లుకు తరలించాలన్నారు. ఏ మిల్లుకు ఎన్ని వాహనాలు వెళ్తున్నాయి, ఎంత అన్ లోడింగ్ జరిగింది అనే రిపోర్టుతో పాటు, కొనుగోలు కేంద్రాలకు ఎన్ని లారీలు వస్తున్నాయనే పూర్తి వివరాలను రోజువారీగా ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. కొన్ని ప్రాంతాలలో హమాలీల కొరత ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని, ధాన్యం లోడింగ్, అన్ లోడింగ్ పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు మూడు షిఫ్టులలో హమాలీలు పనిచేసేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. విధుల్లో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే లేదా నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై కఠినమైన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హెచ్చరించారు.కార్యక్రమం లో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డిఆర్డిఓ పిడి సన్యాసయ్య, డిఎస్ఓ మోహనబాబు, డిసిఓ ప్రవీణ్ కుమార్, డిఎం సివిల్ సప్లయస్ శ్రీధర్ రెడ్డి, డిఎంఓ నాగేశ్వర శర్మ, ఎఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా పరిశీలనలో ప్రత్యేక చర్యలు

**- స్వచ్ఛమైన ఓటరు జాబితా కోసం జిల్లా యంత్రాంగం,**

**- జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్,**



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) మే 16 : భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) కార్యక్రమంపై తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా ఎన్నికల అధికారులు (DEOs), ఎన్నికల నమోదు అధికారులు (EROs)తో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ సి. సుదర్శన్ రెడ్డి, ఐఏఎస్ శనివారం హైదరాబాద్‌లోని సీఈఓ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా (SIR) కార్యక్రమాన్ని భారత ఎన్నికల సంఘం (ECI) త్వరలో ప్రకటించనున్నందున, మ్యాపింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేసి పురోగతి సాధించాలని కలెక్టర్లు, డిఇఓ లను ఆయన ఆదేశించారు. నాగర్ కర్నూల్ కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ హాజరై మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు 75 శాతం మ్యాపింగ్ ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఓటరు జాబితాల పరిశీలన, బూత్‌ల వారీగా వివరాల సేకరణ, సిబ్బంది సమన్వయం వంటి అంశాల్లో ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా స్థాయిలో చేపడుతున్న ఏర్పాట్లను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డికు వివరించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, సర్ ప్రక్రియలో రాజకీయ పార్టీల సహకారం ఎంతో అవసరమని, అందుకోసం వారికి పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తున్నా మని కలెక్టర్ వివరించారు. ముఖ్యంగా బూత్ స్థాయి ఏజెంట్ల నియామకంపై పార్టీలకు సూచనలు చేయనున్నట్లు, జిల్లాలో పెరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, సంబంధిత పనిభారాన్ని దృష్టిలో ఉంచుకునిఅదనంగా ముగ్గురు సహాయ అధికారులనునియమించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి ని కోరారు. అదనపు అధికారుల నియామకం ద్వారా మ్యాపింగ్, ఓటరు జాబితా పరిశీలన, ఫీల్డ్ స్థాయి పర్యవేక్షణ మరింత సమర్థవంతంగా కొనసాగుతాయని తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రతి దశను కచ్చితంగా అమలు చేస్తూ, స్వచ్ఛమైన మరియు నిష్పాక్షిక ఓటర్ జాబితా రూపకల్పనకు జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందని కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఆర్డీవోలు సురేష్ బాబు, యాదగిరి, బన్సీలాల్, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్




సిద్దిపేట జిల్లా ప్రతినిధి మే 16 : జాతీయ డెంగ్యూ దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో డిఎంహెచ్ఓ డాక్టర్ ధనరాజ్ మాట్లాడుతూ, డెంగ్యూ వ్యాధి లక్షణాలను తొలి దశలోనే గుర్తించి పూర్తిగా నిర్మూలించేంతవరకు వైద్య ఆరోగ్య సిబ్బంది కృషి చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో నిర్మూలన కార్యక్రమంలో భాగంగా సిబ్బంది దోమలు వృద్ధి చెందే నీటి నిలువల ప్రదేశాలను ముందస్తుగా గుర్తించినట్లయితే లార్వా దశలోనే వృద్ధి చెందకుండా నిర్మూలించినట్లయితే దోమలు పుట్టకుండా కుట్టకుండా కాపాడవచ్చని తద్వారా దోమల ద్వారా వచ్చే డెంగ్యూ, మలేరియా చికెన్ గున్యా, ఫైలేరియా మొదలగు వ్యాధుల నుండి ప్రజలను పూర్తిగా రక్షించవచ్చని తద్వారా జిల్లాను డెంగ్యూ రహిత జిల్లాగా మార్చవచ్చని తెలిపారు. డెంగీ నివారణకు పాటించవలసిన ముఖ్యమైన చర్యలు ఇళ్లలో, పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని, నీటి ట్యాంకులు, డబ్బాలు మూతలతో మూసి ఉంచాలని, రాత్రి పూట దోమతెర వినియోగించాలని, దోమల నివారణ కోసం జాగ్రత్తలు పాటిస్తూ దోమలను నివారించే మందులను, మస్కిటో బ్యాట్ లను వినియోగించాలని, తగిన జాగ్రత్తలు తీసుకుంటే - డెంగ్యూదూరమవుతుందని,జ్వరం, చలి, వణుకు, ఒళ్లు నొప్పులు, వాంతులు, అలసట వుంటే వెంటనే ఆరోగ్య కేంద్రానికి వచ్చి పరీక్షలు చేయించుకుని మందులు వాడాలని అన్నారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్ ఆదేశాల మేరకు కీటక జనిత వ్యాధుల నియంత్రణ అధికారి ఐతీ. శ్రీకాంత్ యాదవ్ సిద్దిపేట బస్తీ దవాఖాన ప్రాంతంలో ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీని జెండాఊపిప్రారంభించారు. అనంతరం ర్యాలీ ఉద్దేశించి వారు మాట్లాడుతూ "దోమలు పుట్టకుండా , కుట్టకుండా జాగ్రత్తలు పాటించాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి మానవహారంనిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి నవీన్ రాజ్ కుమార సోఫాన్,ఆరోగ్య విస్తరణ అధికారి కాల్వ చక్రధర్, ల్యాబ్ టెక్నీషియన్ లు కోటేశ్వర రావు, ఆంజనేయులు,శ్రీనివాస్,సంతోషరెడ్డి,బిక్షపతి, ఫైలేరియా సిబ్బంది ఫరీద్,ప్రభు, బాలమని,స్వామి, నవీన్ నాసర్పుర,అంబేద్కర్ నగర్ సిబ్బంది మరియు ఆశాలు పాల్గొన్నారు.

## స్టేట్ టాపర్ శాన్విరెడ్డికి సీఎం అభినందనల వెల్లువ..



సూర్యాపేట మే 16:(విజన్ ఆంధ్ర) : ఇటీవలే వెలుబడిన పదవతరగతి(సిబిఎస్ఈ) ఫలితాల్లో స్టేట్ టాపర్ గా నిలిచిన సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండలానికి చెందిన చిన్నారి బీరవోలు శాన్విరెడ్డిని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్,భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,డీసీసీబీ మాజీ చైర్మన్,రాష్ట్ర నాయకులు బీరవోలు సోమిరెడ్డి సమక్షంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శుక్రవారం హైదరాబాద్ లో విద్యార్థినిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చిన్నారి శాన్విని అభినందిస్తూ ఇలాగే ఉన్నత చదువులు చదివి రాష్ట్రానికి, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు పొందాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వాదించారు.స్ఫూర్తితో భవిష్యత్తులో మరింత కష్టపడి ఉన్నత చదువులు అభ్యసించి అన్ని రంగాలలో ఉత్తమ లక్ష్యాలను సాధించి, సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిస్తున్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి వివేక్ రెడ్డి,బీరవోలు విక్రమ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## మేడిపల్లి హైస్కూల్ లో ఘనంగా జిల్లా స్థాయి కళావైభవం కార్యక్రమం



బోడుప్పల్,మే16(విజన్ ఆంధ్ర ) : ప్రజాపాలనప్రగతి పాలన విద్యా వారోత్సవాలలో భాగంగా పీఎం శ్రీ మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో జిల్లా స్థాయి "కళావైభవం" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని అన్ని పీఎం శ్రీ పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖనం,నృత్యం,ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ పోటీలలో విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, కళారూపాలను ప్రతిబింబించే ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో ఏఎంఓ వేణు వివిధ మండలాల ఎంఈఓలు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యా అధికారిణి ఐ.విజయ కుమారి విజేతలకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు.విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసే ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని ఆమె పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.


## మత్తు పదార్థాల నియంత్రణపై పోలీసుల ప్రత్యేక దృష్టి

**- నార్కోటిక్ జాగిలాలతో పాన్ షాపులు, కిరాణా దుకాణాల్లో తనిఖీలు**



రాజన్న సిరిసిల్ల బ్యూరో, మే 16 (విజన్ ఆంధ్ర): జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే సూచనలతో సిరిసిల్ల, తంగళ్లపల్లి మండలాల్లో పోలీసులు నార్కోటిక్ డాగ్‌ల సహాయంతో విస్తృత తనిఖీలు నిర్వహించారు. పాన్ షాపులు, కిరాణా దుకాణాలు, బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టి అనుమానాస్పద వస్తువులను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల సరఫరా మరియు వినియోగాన్ని అరికట్టేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం నిషేధించిన గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయం, నిల్వపై సమాచారం తెలిసిన వెంటనే డయల్ 100/112 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని అధికారులు స్పష్టం చేశారు. ప్రజల సహకారంతో జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనకు మరింత సమర్థవంతమైన చర్యలు కొనసాగిస్తామని తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న స్టాఫ్ కు సన్మానం



ఖమ్మం జిల్లా బ్యూరో, మే 16 (విజన్ ఆంధ్ర) : ఖమ్మం పోలీస్ కమిషనరేట్ లో భాద్యతలు నిర్వహిస్తూ కొత్తగూడెం 5 వ బెటాలియన్ కు బదిలీపై వెళ్తున్న మినిస్ట్రియల్ సిబ్బంది సెక్షన్ సూపరింటెండెంట్ జానకిరామ్, సీనియర్ అసిస్టెంట్ షరీఫ్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా అధికారులు సిబ్బంది చేసిన సేవలను కొనియాడుతూ, కొత్త స్థానంలోనూ విజయవంతంగా విధులు నిర్వర్తించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏవో చంద్రకళ, మినిస్ట్రియల్ స్టాఫ్ పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

**- వైభవంగా విద్యా వారోత్సవాలు,**

**- విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేసిన,**

**- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్,**



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) మే16 : విద్యార్థులు పాఠ్యపుస్తకాలలోని విషయాలను మాత్రమే నేర్చుకోవడం సరిపోదని, జీవితంలో విజయవంతం కావాలంటే ఇతర రంగాల్లో కూడా చురుకుగా పాల్గొనాల్సిన అవసరం ఉందని, సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులలో ఆత్మవిశ్వాసం, వేదికపై మాట్లాడే ధైర్యం మరియు కళాత్మక ప్రతిభను పెంపొందిస్తాయని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అన్నారుప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నిర్వహించిన విద్యా వారోత్సవాలను విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాల్లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాన్ని శనివారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అత్యంత వైభవంగా జరిగింది. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, విద్యా ప్రదర్శనలు, ప్రతిభా ప్రదర్శనలతో సభా ప్రాంగణం ఉత్సాహభరిత వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు స్వాగత నృత్యాలు, జానపద కళారూపాలు, దేశభక్తి గీతాలు, సామాజిక సందేశాలతో కూడిన నాటికలను ప్రదర్శించి అతిథులను అలరించారు. విద్యార్థులు రూపొందించిన టిఎల్ఎం ను తిలకించి, విద్యార్థుల ప్రతిభను చూసి జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ. విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా సాంస్కృతిక, క్రీడా, సృజనాత్మక కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొనాలని సూచించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంలో ఇలాంటి విద్యా వారోత్సవాలు కీలక పాత్ర పోషిస్తాయని, భవిష్యత్ సమాజ నిర్మాణంలో విద్యార్థులే ప్రధాన శక్తిగా నిలుస్తారని, అందుకే వారిలో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, క్రమశిక్షణ పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైనవిద్యఅందించేందుకు ప్రభుత్వం అనేక సంస్కరణలు అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. డిజిటల్ విద్య, స్మార్ట్ క్లాస్‌రూమ్స్, మౌలిక వసతుల అభివృద్ధి, ఆంగ్ల మాధ్యమ బోధన వంటి చర్యల ద్వారా ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేస్తున్నామని చెప్పారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్నిపెంపొందించి వారిని ఉన్నత లక్ష్యాల దిశగా నడిపించాలనిసూచించారు.విద్యార్థుల సమగ్రాభివృద్ధి కోసం విద్యతో పాటు నైతిక విలువలు కూడా ఎంతో అవసరమని కలెక్టర్ అన్నారు. ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని స్పష్టంగా నిర్దేశించుకుని కృషి చేస్తే తప్పకుండా విజయం సాధించగలడనిప్రోత్సహించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా ఉన్నత స్థాయికి ఎదగగల సామర్థ్యం కలిగి ఉన్నారని, వారికి సరైన మార్గదర్శకత్వం లభిస్తే దేశానికి ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. విద్యా వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్, సైన్స్ ప్రదర్శనలు, క్రీడా పోటీలు, సాంస్కృతిక పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్ ప్రశంసాపత్రాలు, మెడల్స్, బహుమతులు అందజేశారు. బహుమతులు అందుకున్న విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, నోడల్ అధికారి కురుమయ్య, సెక్టోరియల్ అధికారులు కిరణ్ కుమార్, నూరుద్దీన్, వెంకటయ్య మురళీధర్ రెడ్డి శోభారాణి, షర్ఫుద్దీన్, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి నాగేశ్వర్ రావు, వివిధ మండలాల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఇతర అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి నిర్మాణ పనులలో వేగం పెంచాలి

**- జూన్ 2 న ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి.**

**- జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక.**




నారాయణపేట మే 16 ( విజన్ ఆంధ్ర) : నారాయణ పేట జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల నిర్మాణాలను వేగంగా చేయించి జూన్ 2 ( రాష్ట్ర అవతరణ దినం) వ రోజున ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సీహెచ్. ప్రియాంక ఆదేశించారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలాల లో వివిధ నిధులతో కొనసాగుతున్న పలు నిర్మాణ ( ఇంజనీరింగ్ వర్క్స్) పనుల పై శనివారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో ఎస్. ఈ లు, ఈ ఈ లు, డీ ఈ లు, ఏ ఈ లతో కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష జరిపారు. ముందుగా జిల్లా కేంద్రానికి సంబంధించి మెడికల్ కళాశాల, ఎంసీహెచ్, నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులు ఎంత వరకు వచ్చాయి అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అయితే మెడికల్ కళాశాల వద్ద ఒక్క బోరు కూడా పడలేదని, మరి నిర్మాణ పనులకు క్యూరింగ్ ఎలా చేస్తున్నారని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. మెడికల్ కళాశాల సమీపంలో ఒక రైతు పొలానికి చెందిన ప్రైవేటు బోరు నుంచి నీటిని క్యూరింగ్ కు వాడుకుంటున్నామని అధికారులు కలెక్టర్ కు జవాబు ఇచ్చారు. ప్రభుత్వ భవన నిర్మాణాలు ఎక్కడ జరిగినా ముఖ్యంగా మెడికల్ కాలేజీ వద్ద తప్పకుండా వాన నీటి సంరక్షణ ( ఇంకుడు గుంతలు) చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో జనరేటర్ ఎంతో అవసరమని కానీ ఎందుకు వినియోగంలో లేదని ప్రశ్నించారు. జనరేటర్ ను వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. జిల్లాలో ఏ ఏ మండలాల్లో కస్తూర్బా గాంధీ పాఠశాలలో మర మ్మతు పనులు జరుగుతున్నాయని ఆరా తీశారు. వాటితో పాటు పీఎం శ్రీ స్కూల్స్ లలో సైన్స్ ల్యాబ్స్ నిర్మాణాలను పాఠశాలల పునః ప్రారంభం నాటికి పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. 2023-24, 2024-25 సంవత్సరం నాటి పనులన్నింటినీ పూర్తి చేయాలన్నారు. మక్తల్ లో వంద పడకల ఆస్పత్రి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, అకాడమిక్ బ్లాక్ నిర్మాణం పూర్తయిందని అధికారులు తెలపగా, పనుల్లో వేగం పెంచాలని కలెక్టర్ ఆదేశించారు. మక్తల్ లో జూనియర్ కళాశాల అదనపు గదుల నిర్మాణం, అలాగే మద్దూరు ఎస్సీ బాలుర వసతి గృహా మరమ్మతు పనుల గురించి కలెక్టర్ ప్రస్తావించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో ఏమైనా మరమ్మతు పనులు ఉంటే వేసవి సెలవులు ముగిసే లోపు పూర్తి చేయాలని ఆమె స్పష్టం చేశారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రం పక్కన సమీకృత చేనేత భవన నిర్మాణం పూర్తయిందని అధికారులు తెలపగా జూన్ 2 న ప్రారంభానికి సిద్ధంగా ఉందా అని అడిగి, అంతలోపు మిగతా పనులేమైనా ఉంటే పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలన్నారు. ఇక జిల్లా కేంద్రంలోని మూడు ఓవర్ హెడ్ 10 లక్షల లీటర్ల ట్యాంకుల నిర్మాణాలు ఆగస్టు వరకు పూర్తి చేయాలని ఆమె సూచించారు. మక్తల్ పట్టణంలో మిషన్ భగీరథ నీటి సరఫరా తో పాటు సంగం బండ రిజర్వాయర్ నుంచి తాగునీటి సరఫరా కు ప్రత్యామ్నాయ పథకాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేస్తున్నట్లు మిషన్ భగీరథ ఈ ఈ లు శ్రీనివాస్ రావ్, రంగారావు తెలిపారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ.. మన్యం కొండ నుంచి జిల్లాకు మిషన్ భగీరథ పథకం ద్వారా రోజుకు ఎన్ని లీటర్ల నీటి సరఫరా జరుగుతుందో తనకు జాబితా ఇవ్వాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. జిల్లాలో మిషన్ భగీరథ పథకం ద్వారా మండలాల వారీగా ఏ ఏ పనులు జరుగుతున్నాయో ఏ ఈ లను అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత సమయంలో ఆయా పనులను పూర్తి చేయాలన్నారు. వేసవి కాలం తర్వాత పనులు చేస్తే లాభం లేదన్నారు. జిల్లాలో ఆర్ అండ్ బీ పరిధిలో జరుగుతున్న రోడ్ల పనులు, కలెక్టరేట్ నూతన భవన నిర్మాణ పనుల గురించి ఆ శాఖ అధికారులతో కలెక్టర్ చర్చించారు. పనులు మరింత వేగవంతం చేయాలన్నారు. జిల్లా మహిళా సమాఖ్య భవనాన్ని కూడా జూన్ 2 లోపు ప్రారంభానికి సిద్ధం చేయాలని తేల్చి చెప్పారు. గుండుమాల్, కొత్తపల్లి మండలాల సమీకృత భవన సముదాయాల నిర్మాణ పనులు, కాడ నిధులతో చేపట్టిన పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇంజనీరింగ్ శాఖల అధికారులతో ఇది తనకు తొలి సమావేశం అని, వచ్చే సమావేశానికి ఏ ఈ లు ఎన్ని పనులు పూర్తి చేశారో? ఎన్ని పర్యటనలు చేశారో నివేదికలతో రావాలని, ఇతర జిల్లాలకు ఇన్ ఛార్జ్ గా ఉన్నామని కారణాలు చెప్పవద్దని, ఈ జిల్లాలో ఖచ్చితంగా గురు,శుక్ర, శని వారాల్లో అందుబాటు లో ఉండాలని ఆదేశించారు. అభివృద్ధి నిర్మాణ పనులు, శంకు స్థాపనలు, ప్రారంభోత్సవాలలో విధిగా ప్రోటోకాల్ పాటించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో టీజీ ఎం ఐ డీ సి ఈ ఈ వేణు గోపాల్, పీ ఆర్ ఈ ఈ అశోక్, ఆర్ అండ్ బీ ఎస్. ఈ. వెంకట రమణ, ఆయా శాఖల డీ ఈ లు, ఏ ఈ లు పాల్గొన్నారు.

## వీక్లీ పరేడ్‌లో పోలీస్ సిబ్బందికి అదనపు ఎస్పీ సూచనలు

**- ఫిట్‌నెస్, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని పిలుపు**



రాజన్న సిరిసిల్ల బ్యూరో, మే 16 (విజన్ ఆంధ్ర): జిల్లా పోలీస్ కార్యాలయం పరేడ్ మైదానంలో జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్, సివిల్ పోలీస్, హోమ్ గార్డ్ సిబ్బందికి వీక్లీ పరేడ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే మార్గదర్శకత్వంలో నిర్వహించిన ఈ పరేడ్‌ను అదనపు ఎస్పీ చంద్రయ్య పరిశీలించారు. పరేడ్ సందర్భంగా సిబ్బంది ఆర్మ్స్ డ్రిల్, ఫుట్ డ్రిల్, లాఠీ డ్రిల్, ట్రాఫిక్ డ్రిల్‌లను ప్రదర్శించారు. అనంతరం అదనపు ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది క్రమశిక్షణతో పాటు నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందాలని సూచించారు. పోలీస్ సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ప్రతి రోజు వ్యాయామం లేదా వాకింగ్‌ను నిత్య జీవితంలో భాగంగా మార్చుకోవాలని తెలిపారు. ఆరోగ్యంగా ఉంటేనే విధుల్లో మరింత సమర్థవంతంగా పని చేయగలమన్నారు. బయట ఆహారం తగ్గించి రెగ్యులర్ హెల్త్ చెకప్ చేయించుకోవాలని సూచించారు. వీక్లీ పరేడ్‌ల ద్వారా సిబ్బందిలో ఫిజికల్ ఫిట్‌నెస్‌తో పాటు ఐక్యత, క్రమశిక్షణ పెంపొందుతాయని పేర్కొన్నారు. విధులను అంకితభావంతో నిర్వహించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ శ్రీనివాస్, ఆర్.ఐలు మధుకర్, రమేష్, ఆర్.ఎస్.ఐలు రాజు, శ్రవణ్ యాదవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రామవరంలో ఎన్‌సీడీ కార్యక్రమాల సమీక్ష.. డెంగ్యూ నివారణ ర్యాలీ నిర్వహణ



కొత్తగూడెం బ్యూరో మే 17(విజన్ ఆంధ్ర) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని రామవరం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో శనివారం ఎన్‌సీడీ కార్యక్రమాల సమీక్షతో పాటు జాతీయ డెంగ్యూ దినోత్సవ అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఎన్‌సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జగదీష్ హెల్త్ సెంటర్ పరిధిలో కొనసాగుతున్న అంటువ్యాధులు కాని వ్యాధుల నియంత్రణ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎంలతో సమావేశమై ఎన్‌సీడీ స్క్రీనింగ్ వివరాలు, బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల నిర్ధారణ శాతం, బాధితులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ప్రతి ఒక్కరికీ సకాలంలో పరీక్షలు, మందులు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. వర్షాకాలం నేపథ్యంలో దోమల నివారణ, పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ నిల్వ నీటిని తొలగించాలని, జ్వరం లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో ఎన్‌సీడీ పీఓ డాక్టర్ దినేష్, డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ వి. హరికిషన్, పీహెచ్ఎం శ్రీనివాసరావు, నర్సింగ్ ఆఫీసర్ శంకరమ్మ, ఫార్మసిస్ట్ దిలీప్, ల్యాబ్ టెక్నీషియన్ ఎం.స్పందన, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


## లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం తరఫున ప్రోత్సాహకాలు

**- ఆపరేషన్ చేయూత తో జనజీవన స్రవంతిలోకి మాజీ మావోయిస్టులు**



కొత్తగూడెం బ్యూరో, మే 17(విజన్ ఆంధ్ర) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఎదుట ఇటీవల లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టు పార్టీకి చెందిన వివిధ క్యాడర్ల సభ్యులకు తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన రివార్డులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం చెక్కుల రూపంలో అందజేశారు. మావోయిస్టు పార్టీలో పనిచేసిన సమయంలో వారి క్యాడర్‌ను బట్టి ప్రభుత్వం ప్రకటించిన రివార్డుల కింద మొత్తం 10 మంది సభ్యులకు రూ.55.60 లక్షలను పంపిణీ చేశారు. రివార్డులు అందుకున్న వారిలో ఒక స్టేట్ కమిటీ సభ్యుడు, ఒక డివిజనల్ కమిటీ సభ్యుడు, ఆరుగురు ఏరియా కమిటీ సభ్యులు, ఇద్దరు దళ సభ్యులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజు లొంగిపోయిన సభ్యుల ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించిన నగదును విలాసాలకు వినియోగించకుండా, జీవనోపాధి ఏర్పాటుకు ఉపయోగించుకోవాలని సూచించారు. జిల్లా పోలీసులు అమలు చేస్తున్న "ఆపరేషన్ చేయూత" కార్యక్రమానికి ఆకర్షితులై మావోయిస్టులు లొంగిపోతున్నారని తెలిపారు. లొంగిపోయిన వారికి పునరావాసంతో పాటు ప్రభుత్వం తరఫున అందాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు కల్పిస్తున్నామని ఎస్పీ పేర్కొన్నారు.

## ఉద్యమకారుల సమ్మేళనాన్ని విజయవంతం చేయండి - డాక్టర్ పిడమర్తి రవి



జూన్ 21 ఇంద్ర పార్క్ లో చేపట్టబోయే తెలంగాణ మద్యమకారుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తెలంగాణ ఉద్యమకారులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ పీడమర్తి రవి అన్నారు. ఉద్యమకారుల సన్న హక సమావేశం లో భాగంగా ఈరోజు హైదరాబాద్ రామంతపూర్ లో తెలంగాణ ఉద్యమకారులతో సమావేశమయ్యారు వంశ రాజుల సంఘం నాయకులతో ఆనాటి తెలంగాణ ఉద్యమ ఆలోచనలు తెలంగాణ ఉద్యమంలో అనేక రూపాలను నెమరు వేసుకొని తెలంగాణ ఉద్యమకారులకు రావాల్సిన ఫలాల గురించి జూన్ 21న నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనానికి వేలాదిగా తరలిరావాలని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చిటికెలా కృష్ణయ్య నియామకం. తెలంగాణ ఉద్యమకారుల సనం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చిటికెల కృష్ణయ్య గారిని నియమిస్తుంది నియమక పత్రం అందజేసిన ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి . ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు నిమ్మల వీరన్న, దీక్షీ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్, ఇతర తెలంగాణ ఉద్యమకారులు మరియు వంశరాజుల నాయకులు పాల్గొన్నారు

## డ్రైనేజీలు, మోరీలు శుభ్రంగా ఉంటేనే డెంగీ నివారణ సాధ్యం

**- డీఎంహెచ్‌వో డాక్టర్ తుకారం రాథోడ్**




కొత్తగూడెం బ్యూరో, మే 17(విజన్ ఆంధ్ర) : "దోమలను నివారిద్దాం.. డెంగీని అంతం చేద్దాం" అనే నినాదంతో ప్రపంచ డెంగీ దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా మలేరియా నివారణ అధికారి డాక్టర్ రామదాస్ ఆధ్వర్యంలో సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన ర్యాలీ, మానవహారం, సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ మాట్లాడుతూ దోమకాటు ద్వారా ప్రపంచవ్యాప్తంగా అనేక మరణాలు సంభవిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవడం, ప్రతి మంగళవారం, శుక్రవారం "డ్రై డే" పాటించడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చన్నారు. గ్రామాల్లో డ్రైనేజీలు, మోరీల్లో చెత్తాచెదారం వేయడం వల్ల మురుగునీరు నిల్వ ఉండి దోమలు అధికంగా పెరుగుతున్నాయని తెలిపారు. మురుగు కాలువల్లో చెత్త వేయడం ప్రజారోగ్య రక్షణ చట్టం ప్రకారం నేరమని ప్రజలు గుర్తించాలన్నారు. నీటి ట్యాంకులు, డబ్బాలు మూతలతో మూసి ఉంచడం, రాత్రిపూట దోమతెరలు వినియోగించడం, గృహాలకు దోమ జాలీలు అమర్చుకోవడం, నిండుగా బట్టలు ధరించడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. డెంగీ, మలేరియా, బోధకాలు, మెదడు వాపు వంటి వ్యాధులు దోమకాటుతో వ్యాపిస్తాయని పేర్కొన్నారు. అధిక జ్వరం, తలనొప్పి, చలి, వణుకు, ఒళ్లు నొప్పులు, వాంతులు, అలసట వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి పరీక్షలు చేయించుకుని చికిత్స పొందాలని కోరారు. "మన సంకల్పం డెంగీ రహిత భారత్" అని, ప్రజల అవగాహనతోనే ఆరోగ్యకరమైన కుటుంబం, సురక్షితమైన సమాజం సాధ్యమవుతుందని డాక్టర్ తుకారం రాథోడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ కంచర్ల వెంకటేశ్, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ కుమారస్వామి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, సీసీ రాంప్రసాద్, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ గన్య, పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ, సబ్ యూనిట్ ఆఫీసర్ జాబిశెట్టి శ్రీనివాస్, సూపర్వైజర్లు గుజ్జా విజయ, కౌసల్య సింగ్, నాగుబండి వెంకటేశ్వర్లు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు హారిక, ధరణి, రుక్సానా, ల్యాబ్ టెక్నీషియన్ రమేష్, ఫార్మసీ ఆఫీసర్ కిరణ్ కుమారి, దనసరి రాంబాబు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలి

**- వాహనాలు, హమాలీలు అందుబాటులో ఉంచాలని అధికారులకు కలెక్టర్ సూచన**


**- ఆన్‌లైన్ ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ వేగవంతం చేయాలి**

రాజన్న సిరిసిల్ల బ్యూరో, మే 16 (విజన్ ఆంధ్ర): జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. శనివారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్‌తో కలిసి వివిధ శాఖల అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి ధాన్యం కొనుగోళ్ల పురోగతిని సమీక్షించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకం, తరలింపు ప్రక్రియలు ఆలస్యం కాకుండా అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని సూచించారు. తూకం వేసిన ధాన్యాన్ని మిల్లులు, గోదాములకు తరలించేందుకు సరిపడా వాహనాలు ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట అదనపు వాహనాలు సమకూర్చాలని తెలిపారు. లోడింగ్, అన్‌లోడింగ్ పనుల్లో హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, డిమాండ్‌కు అనుగుణంగా వారి సంఖ్య పెంచాలని కలెక్టర్ స్పష్టం చేశారు. హమాలీలకు అవసరమైన సౌకర్యాలు కల్పించి పనుల్లో అంతరాయం రాకుండా చూడాలని సూచించారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించిన ఆన్‌లైన్ ట్యాబ్ ఎంట్రీలను ఆలస్యం చేయవద్దని, ఏపీఎంలు ప్రత్యేకంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణలో రెవెన్యూ, సహకార, వ్యవసాయ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా అధికారులు సెలవు రోజుల్లో కూడా క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

## కేఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో అడ్మిషన్ల కౌన్సెలింగ్ ప్రారంభం

హైదరాబాద్, మే 16 (విజన్ ఆంధ్ర) : దేశంలోని ప్రముఖ మల్టీడిసిప్లినరీ విద్యాసంస్థలలో ఒకటైన కేఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్ల కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను ప్రారంభించినట్లు అడ్మిషన్స్ డైరెక్టర్ డా.జె.శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్(ఐపీఈ), సీబీఎస్ఈ, జేఈఈ స్కోర్ల ఆధారంగా విద్యార్థులకు అడ్మిషన్లు కల్పించనున్నట్లు తెలిపారు. నగరంలోని అజీజ్‌నగర్, బాచుపల్లి, కేఎల్‌హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్ కొండాపూర్‌లకు సంబంధించిన కౌన్సెలింగ్ మే 17, 18, 19 తేదీల్లో, విజయవాడ క్యాంపస్‌కు మే 27, 28, 29 తేదీల్లో కౌన్సెలింగ్ చేపట్టనున్నట్లు తెలిపారు. ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్, అగ్రికల్చర్, లా, సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్, కామర్స్, ఫుడ్ టెక్నాలజీ వంటి విభాగాల్లో అండర్‌గ్రాడ్యుయేట్, పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సులకు అడ్మిషన్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

## డెంగ్యూ వ్యాధి నివారణలో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి - డాక్టర్ అప్పయ్య



హన్మకొండ జిల్లా ప్రతినిధి మే 16 ( విజన్ ఆంధ్ర ) : డెంగ్యూ వ్యాధి నివారణలో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి అని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రభుత్వ విభాగాలకు ప్రజల సంపూర్ణ సహకారం ఉండాలని హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్య పేర్కొన్నారు. జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ఈరోజు మచిలీబజార్ జి డబ్ల్యూ ఎం సి కమ్యూనిటీ హాల్ నుండి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వరంగల్ నగరపాలక సంస్థ అర్బన్ మలేరియా విభాగం మరియు కెఎంసి నర్సింగ్ కళాశాల సహకారంతో నిర్వహించిన ర్యాలీని ఆయన జిల్లా మలేరియా అధికారి డాక్టర్ టి మదన్ మోహన్ రావు మరియు కేఎంసి నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ తో కలిసి ప్రారంభించారు. 2025 లో మచిలీ బజార్ లో ఎక్కువ గా పాజిటివ్ కేసులు నమోదు అయినందువలన ఈ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ప్లకార్డులు నినాదాలతో కూడిన ఈ ర్యాలీ అనుమకొండ బస్టాండ్ దారిలో హనుమాన్ జంక్షన్ వరకు నిర్వహించిన అనంతరం మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే జూన్ నెలలో వర్షాలు ప్రారంభం కావడం నీటి నిల్వలు ,దోమల వృద్ధి చెందుతాయి కాబట్టి ముందుగానే ప్రజలకు అవగాహన కలిగించడంతోపాటు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేయడానికి ఈ ర్యాలీలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో గత 2025 సంవత్సరం 179 డెంగ్యూ పాజిటివ్ కేసులు నమోదు కావడం జరిగిందని,2026 జనవరి నుండి ఇప్పటివరకు 13 డెంగ్యూ పాజిటివ్ కేసులు నమోదయాయని ఆయన తెలియజేశారు. పట్టణ కుటుంబ సంక్షేమ కేంద్రం జి ఎం హెచ్ పరిదిలో 2025లో 21 డెంగ్యూ కేసులు నమోదు కావడం అలాగే మచిలీ బజార్ ప్రాంతంలో ఆరు డెంగ్యూ పాజిటివ్ లు నమోదు కావడం వల్ల ఈ ఏరియాలో ఈ ర్యాలీ నిర్వహించడం జరిగింది . ప్రతి శు క్రవారం డ్రైడే పాటించి నీరు నిలువ ఉన్నటువంటి పాత్రలన్నింటిని ఖాళీ చేసి ఆరబెట్టి తిరిగి నింపుకోవాలన్నారు లేదంటే వాటిలో దోమలు గుడ్లు పెట్టి లార్వా మృతి చెందే అవకాశం ఉందన్నారు ఆ చైన్ ను మనం అంతరాయం కలిగించాలన్నారు. జిల్లా మలేరియా అధికారి డాక్టర్ టి మదన్మోహన్రావు మాట్లాడుతూ పట్టణ పరిధిలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది జిడబ్ల్యుఎంసీ సిబ్బందితో సమన్వయంతో పనిచేయడం జరుగుతుందని అలాగే గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ విభాగం వారితో సమన్వయంతో దోమల నియంత్రణ కోసం పనిచేస్తున్నప్పటికీ తమ యొక్క ఇళ్ళను తమ యొక్క పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రజలు తమ బాధ్యతగా భావించాలన్నారు . ముఖ్యంగా తమ పరిసరాలలో వాడకుండా ఉన్నటువంటి పగిలినలద్రమ్ములు డబ్బాలు, నీటి కుండీలు వంటి నీరు నిలువ ఉండేటువంటి పాత్రలు వస్తువులు ఉండకుండా చూడాలన్నారు. ఈ ర్యాలీలో ఇన్చార్జి మలేరియా అధికారి డాక్టర్ టి మదన్ మోహన్ రావు కెఎంసి నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి. సునిత , ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రభుదాస్ జిల్లా మాస్ మీడియా అధికారి వి అశోక్ రెడ్డి, జిఎంహెచ్ వైద్యాధికారులు డాక్టర్ అనిల్, డాక్టర్ గీత , హెచ్ ఈ ఈ ఓ లు ఎల్.చంద్ర శేఖర్, ఎస్.శ్రీనివాస్ సబ్ యూనిట్ అధికారులు ఖాదర్ అబ్బాస్ పి విప్లవ కుమార్ పిహెచ్ఎన్ రామేశ్వరి, నర్సింగ్ కళాశాల లెక్చరర్లు స్రవంతి ,జ్యోతి,మాలవిక,సాహితి,రాని , హెల్త్ సూపర్వైజర్లు హెల్త్ అసిస్టెంట్లు ఏఎన్ఎంలు ఆశాలు అర్బన్ మలేరియా విభాగ సిబ్బంది స్ప్రే పంపులు, ఫాగింగ్ మిషన్లను ప్రదర్శించడం జరిగింది.

# కళలు హస్తకళలు సాంస్కృతిక దినోత్సవం

- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలు
- జిల్లా అడిషనల్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 16 ( విజన్ ఆంధ్ర ) : ప్రతి విద్యార్థిలోను నిగూఢ ప్రతిభ దాగి ఉంటుందని జిల్లా అడిషనల్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ అన్నారు. శనివారం ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలలో భాగంగా 6వ రోజు వికారాబాద్ డైట్ కళాశాలలోని సమావేశ మందిరంలో జరిగిన కళలు,హస్తకళలు, సాంస్కృతిక దినోత్సవం కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు తయారు చేసిన హస్తకళా ప్రదర్శనను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. విద్యార్థుల ప్రదర్శనను ఆసక్తిగా తిలకిస్తూ వారు తయారు చేసిన విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి లోను నిగూఢమైన ప్రతిభ దాగి ఉంటుందని,ఆ ప్రతిభ ను వెలికితీయడానికి ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు దోహదపడుతాయన్నారు. అనంతరం వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థులకు వికారాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారిణి రేణుకాదేవి అభినందిస్తూ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్, వికారాబాద్ మండల విద్యాధికారి ఎన్ బాబుసింగ్, పి ఆర్ టి యు టి ఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు/ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కడియాల చంద్రశేఖర్,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వి.యాదయ్య, డీఈవో కార్యాలయ సిబ్బంది, వికారాబాద్ బాల భవన్ -ఉపాధ్యాయులు,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ,విద్యార్థులు పాల్గొన్నారు

# జాతీయ డెంగ్యూ దినోత్సవ వేడుకలు





శేరిలింగంపల్లి. మే 16 : (విజన్ ఆంధ్ర) : రంగారెడ్డి జిల్లా.శేరిలింగంపల్లి పీహెచ్‌సీ శేరిలింగంపల్లిలో 16 మే 2026న జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, ఫీల్డ్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, జీహెచ్ఎంసీ ఎంటమాలజీ విభాగ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రజారోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు రాష్ట్ర ప్రోగ్రామ్ అధికారి-ఎన్‌సీవీబీడీసీ డా. అమర్ సింగ్ నాయక్ హాజరై, రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని వెక్టర్ బోర్న్ వ్యాధుల నివారణ చర్యలపై విలువైన సూచనలు చేశారు. జిల్లా మలేరియా అధికారి డా. చి. రాకేష్, అర్బన్ హెల్త్ ప్రోగ్రామ్ అధికారి డా. టి. వినోద్, ప్రోగ్రామ్ అధికారి డా. పూనమ్ మరియు ఏఎంఓహెచ్ డా. శ్రీకాంత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. శేరిలింగంపల్లి సిగ్నల్ నుండి రైల్వే స్టేషన్ వరకు ప్రజా అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీలో సబ్ యూనిట్ అధికారులు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, పారామెడికల్ సిబ్బంది మరియు జీహెచ్ఎంసీ ఎంటమాలజీ విభాగం పాల్గొన్నారు. డా. అమర్ సింగ్ నాయక్ జాతీయ డెంగ్యూ దినోత్సవం నిర్వహణ ప్రాముఖ్యతను వివరించారు. శేరిలింగంపల్లి మండలంలోని డెంగ్యూ కేసుల పరిస్థితిని సమీక్షించి, జిల్లా మలేరియా అధికారి మరియు ఎంటమాలజీ బృందం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డెంగ్యూ పాజిటివ్ కేసులు గుర్తించిన ఇళ్ల పరిసర 50 ఇళ్లలో పైరెథ్రం ఇండోర్ స్పేస్ స్ప్రేలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. నీటి నిల్వలు, అపరిశుభ్ర ప్రాంతాలు, హైసింత్ మొక్కలతో నిండిన చెరువులు, పొంగిపొర్లుతున్న కాలువలు మరియు దోమల పెరుగుదలకు అనుకూల ప్రాంతాలను గుర్తించి, సుమారు 200 ప్రాంతాల జీపీఎస్ గూగుల్ లొకేషన్ వివరాలను సేకరించి సిఎంసీ బృందాలు మరియు మున్సిపల్ అధికారులకు పంపించారు. డా. అమర్ సింగ్ నాయక్ ఆశా కార్యకర్తలతో ప్రత్యేకంగా మాట్లాడి యాంటీ లార్వల్ ఆపరేషన్స్ (ఏఎల్ఓ) ఎలా సమర్థవంతంగా నిర్వహించాలో ప్రదర్శించారు. ఉపయోగించని నీటి డ్రమ్‌లు, ప్లాస్టిక్ కంటైనర్లు మరియు పాత కూలర్ల లోపలి భాగాలను శుభ్రపరచడం ద్వారా దోమల పెరుగుదలను అరికట్టవచ్చని వివరించారు. పీహెచ్‌సీ శేరిలింగంపల్లి మెడికల్ ఆఫీసర్ డా. ఉమా దీపిక ఫీల్డ్ సిబ్బంది కొరతపై దృష్టి ఆకర్షించి, వెక్టర్ నియంత్రణ కార్యక్రమాల సమర్థ అమలుకు అదనపు సిబ్బంది అవసరాన్ని తెలియజేశారు. డెంగ్యూ మరియు మలేరియా ర్యాపిడ్ టెస్టింగ్ కిట్లు ఆశా కార్యకర్తలు మరియు ఏఎన్ఎంల స్థాయిలో అందుబాటులో ఉంచినట్లు తెలియజేశారు. సమాజ భాగస్వామ్యం, క్షేత్రస్థాయి పర్యవేక్షణ మరియు సమన్వయంతో డెంగ్యూ నియంత్రణ కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని తెలిపారు

# పశువుల అక్రమ రవాణాపై ఉక్కుపాదం

- చెక్‌పోస్టుల వద్ద 24 గంటలు కట్టుదిట్టమైన తనిఖీలు
- వెటర్నరీ అనుమతి పత్రాలు తప్పనిసరి
- నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు జిల్లా అదనపు ఎస్పీ రాజేష్ మీనా



వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 16 (విజన్ ఆంధ్ర): వనపర్తి జిల్లా నుంచి ఎట్టి పరిస్థితుల్లోనూ పశువుల అక్రమ రవాణా జరగకుండా పోలీసు అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు ఎస్పీ రాజేష్ మీనా ఆదేశించారు. పశువుల అక్రమ రవాణాను అరికట్టడంలో ఎలాంటి నిర్లక్ష్యానికీ తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. శనివారం పెబ్బేరు పట్టణ కేంద్రంలో భారీ స్థాయిలో నిర్వహించే పశువుల సంతను ఏఎస్పీ ఆకస్మికంగా పరిశీలించారు. అనంతరం జాతీయ రహదారి సమీపంలో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేసి, అక్కడి భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది విధుల నిర్వహణ తీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశువులను రవాణా చేసే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, వారి వద్ద తప్పనిసరిగా వెటర్నరీ అధికారుల అనుమతి పత్రాలు (ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు) ఉన్నాయా లేదా అన్నది పరిశీలించాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా, క్రూరంగా పశువులను తరలించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**రిజిస్టర్లలో వివరాలు నమోదు చేయాలి**

చెక్‌పోస్టుల్లో విధులు నిర్వహించే సిబ్బంది షిఫ్ట్‌ల వారీగా 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని, విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. తనిఖీ చేసిన ప్రతి వాహనం వివరాలను రిజిస్టర్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. చెక్‌పోస్ట్ సిబ్బందికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల సహకారంతోనే అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టగలమని, అనుమానాస్పద వాహనాల సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలపాలని కోరారు. ఈ తనిఖీల్లో కొత్తకోట సీఐ రాంబాబు, పెబ్బేరు ఎస్సై వెంకటేష్ గౌడ్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మిట్టభక్తాంజనేయ స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా మండల పూజలు

- ధ్వజస్తంభ, నవగ్రహ ప్రతిష్టాపన జరిగి నేటికి 41 రోజులు
- వైశాఖ అమావాస్య, శనివారం పురస్కరించుకొని విశేష హోమాలు
- భక్తులతో కిటకిటలాడిన దేవస్థానం.. ఘనంగా అన్నప్రసాద వితరణ



వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 16 (విజన్ ఆంధ్ర): వనపర్తి జిల్లా పెబ్బేరు పురపాలక సంఘ పరిధిలోని ఆరాధ్య దైవమైన శ్రీ స్వయంభూ మిట్టభక్తాంజనేయ స్వామి దేవస్థానంలో మండల పూజా కార్యక్రమాలు శనివారం అంగరంగ వైభవంగా, శోభాయమానంగా సాగాయి. ఆలయంలో ధ్వజస్తంభ మరియు నవగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం ముగిసి నేటికి మండల రోజులు (41 రోజులు) పూర్తయిన శుభ తరుణంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**భక్తిశ్రద్ధలతో విశేష పూజలు, హోమాలు**

వైశాఖ అమావాస్యతో పాటు శనివారం కలిసి రావడంతో ఈ రోజును పురస్కరించుకొని శ్రీ స్వయంభూ మిట్టభక్తాంజనేయ స్వామి వారికి ఆలయ అర్చకులు విశేష అభిషేకాలు, పత్రపూజలు నిర్వహించారు. అనంతరం నవగ్రహ హోమం, మన్యుసూక్త హోమం, ధ్వజస్తంభ హోమాలను శాస్త్రోక్తంగా జరిపారు. వేద పండితుల మంత్రోచ్ఛారణలు, భక్తుల శ్రీరామనామ సంకీర్తనలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది.



స్వామివారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో మిట్టభక్తాంజనేయ స్వామి దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది.

**ఘనంగా అన్నప్రసాద వితరణ**

పూజా కార్యక్రమాలు అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు భారీ ఎత్తున అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అమావాస్య, శనివారం కలిసి వచ్చిన పర్వదినం కావడంతోనే ఈ మండల పూజా కార్యక్రమాన్ని ఇంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకోవడంతో పాటు, పూజా కార్యక్రమాలను, అన్నదానాన్ని విజయవంతం చేశారని ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేరాలకు పాల్పడిన ఎవరు తప్పించుకోలేరు సిపి సుమతి

- సంచలనం సృష్టించిన వృద్ధ దంపతుల దారి దోపిడీ కేసు
- ఛేదించిన జవహర్ నగర్ పోలీసులు







విజన్ ఆంధ్ర (17)హైదరాబాద్ : మల్కాజ్‌గిరి కమిషనరేట్ పరిధిలోని జవహర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో సంచలనం సృష్టించిన వృద్ధ దంపతుల దారి దోపిడీ కేసును పోలీసులు విజయవంతంగా ఛేదించారు, నలుగురు నిందితులను అరెస్ట్ చేసి వారి నుంచి భారీ మొత్తంలో బంగారం, వెండి ఆభరణాలు, నగదు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు, కౌకూర్‌లోని మోహన్స్ గోల్ఫ్ ఎన్‌క్లేవ్‌లో నివసించే అంతర్జాతీయ ఆర్బిట్రేటర్ మురళీ మోహన్ నర్సిపురం ఇంట్లో ఈఘటన చోటు చేసుకుంది, ఇంట్లో వృద్ధ దంపతులు మాత్రమే ఒంటరిగా ఉంటున్నారని, గమనించిన నేపాల్‌కు చెందిన రాజేష్. మీనా సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో దొంగతనానికి పథకం రచించారు. ఇందు కోసం సబీనా అలియాస్ సునీత, చాంగ్, సామ్రాట్, బిస్వాల్, కమల్, జంకర్ అలియాస్ శంకర్‌లతో కలిసి ముఠాగా ఏర్పడి పుట్టిన రోజు వేడుక పేరిట ఇంట్లోకి వెళ్లి పథకం ప్రకారం మీనా, సబీనాను బాధితుడి ఇంట్లో పని మనిషిగా చేర్పించింది, రాజేష్‌ను తన భర్తగా పరిచయం చేసి ఏప్రిల్ 25నుంచి సరైన సమయం కోసం వేచి చూసిన ముఠా, మే 11న సర్వెంట్ క్వార్టర్స్‌లో మీనా పుట్టినరోజు వేడుక పేరిట నాటకం ఆడి, ఆరాత్రి రాజేష్, సబీనా, మీనా, చాంగ్, సామ్రాట్ ఇంట్లోకి ప్రవేశించగా, మిగతా నిందితులు బయట కాపలా కాశారు, రాత్రి సుమారు 8:30గంటల సమయంలో నిందితులు వృద్ధ దంపతులను బంధించి, బలవంతంగా మత్తు విష పదార్థం తినిపించి స్పృహ తప్పేలా చేశారు, అనంతరం ప్లాస్టిక్ టేపులు, గుడ్డలతో చేతులు కాళ్లు కట్టి గడ్డ పారలతో బెదిరిస్తూ, అల్మారాలు పగలగొట్టి దోపిడీకి పాల్పడ్డారు, ఇంట్లో ఉన్న సుమారు 60తులాల బంగారు ఆభరణాలు, 15కిలోల వెండి వస్తువులు, రెండు మొబైల్ ఫోన్లు, 3వేల యూఎస్ డాలర్లు సహా ఇతర విలువైన వస్తువులను అపహ రించారు, 250కి పైగా సీసీ కెమెరాల పరిశీలించిన పోలీసులు నిందితులు ఆటో, స్కూటర్‌లపై పారిపోయి యాప్రాల్ వద్ద స్కూటర్ వదిలి, అక్కడి నుంచి టాక్సీలలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకుని దేశం దాటేందుకు ప్రయత్నం చేశారని, బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు బీఎన్ఎస్ చట్టంలోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, సిపి సుమతి ఆదేశాల మేరకు దర్యాప్తు వేగంగా చేసి నిందితులను పట్టు కున్నామని, గతంలో మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దొంగతనం కేసులోనూ మీనా, రాజేష్‌ల ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు, ఘటనా స్థలంలో లభించిన వేలిముద్రలు మీనా వేలి ముద్రలతో సరిపోలినట్లు తెలిపారు, లాఅండ్ ఆర్డర్, సీసీఎస్, ఎస్ఓటీ విభాగాలతో కలిసి ఆరు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి బెంగళూరు, లక్నో, నేపాల్ సరిహద్దు ప్రాంతాలకు పంపించారు, ఐదు రోజుల పాటు సాంకేతిక ఆధారాలు, క్షేత్రస్థాయి సమాచారంతో నిందితులను గుర్తించి, నలుగురు నిందితుల ఆచూకీ కనుక్కొని, శనివారం ఉదయం సికింద్రాబాద్ లోని రేతిఫైల్ బస్ స్టేషన్ వద్ద అదుపులోకి తీసుకున్నా మని, నిందితులు తమ నేరాన్ని అంగీక రించారని, వారి వద్ద నుంచి దొంగిలించిన బంగారం, వెండి ఆభరణాలు, నగదు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు, పరారీలో ఉన్న మిగిలిన నిందితుల కోసం గాలింపు కొనసాగుతోందని, ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన పోలీసు అధికారులను కమిషనర్ అభినందించి, ప్రతిభ కనబరిచిన సిబ్బందికి బహుమతులు ప్రకటించారు

# షెడ్యూల్ ప్రకారం ఓటరు జాబితా తయారు చేయాలి

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల్ మే 16 (విజన్ ఆంధ్ర) : ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించి మ్యాపింగ్ ప్రక్రియను పూర్తిచేసి, ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకారం ఫైనల్ ఓటర్ జాబితాను తయారు చేయాల్సి ఉందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)పై శనివారం హైదరాబాద్ నుంచి ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 76.54 శాతం మ్యాపింగ్ పూర్తయిందన్నారు. గద్వాల పురపాలికలో 52.99 శాతం మాత్రమే కావడంతో మెరుగైన పనితీరు కనబరచాలని ఆదేశించారు. గద్వాల మున్సిపాలిటీలో వార్డుల వారీగా సూపర్వైజర్లు, బిఎల్వోలు, వార్డ్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించాలన్నారు. బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించేందుకు ఈనెల 19న రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఫైనల్ ఓటర్ జాబితా అక్టోబర్ 1న ప్రచురించాల్సి ఉన్నందున జూన్ 15 నుంచి 24వ తేదీ వరకు పూర్తికాని మ్యాపింగ్ ప్రిపరేషన్ చేపట్టాలన్నారు. జూన్ 25 నుంచి జూలై 24 వ తేదీ వరకు బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికి తిరిగి ఓటరు జాబితాను సమగ్రంగా రూపొందించేందుకు అవసరమైన ఓటర్ల డాక్యుమెంట్స్ సేకరించాల్సి ఉంటుందన్నారు. జూలై 24 లోగా పోలింగ్ స్టేషన్ల రేష్నలైజేషన్, జూలై 31 న ఎలక్ట్రోరల్ డ్రాఫ్ట్ ప్రచురించాల్సి ఉంటుందన్నారు. డ్రాఫ్ట్ సంబంధించి జూలై 31 నుంచి ఆగస్టు 30వ తేదీ వరకు క్లేమ్స్, అభ్యంతరాలను స్వీకరించాలన్నారు. సెప్టెంబర్ 28 లోగా క్లేమ్స్, అబ్జెక్షన్ను డిస్పోజల్ చేసి అక్టోబర్ 1న ఫైనల్ ఎలక్ట్రోరల్ పబ్లికేషన్ చేయడం జరుగుతుందన్నారు. కలెక్టరేట్లో, ఆర్డీవో కార్యాలయంలో ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసరావు, సి సెక్షన్ పర్యవేక్షకులు మంజుల, గద్వాల్ తహసిల్దార్ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల సేవలను గుర్తించడం చారిత్రాత్మకం

- తెలంగాణ ప్రభుత్వ నిర్ణయం పై టీయూఎఫ్ హర్షం
- ఉద్యమంలో కళాకారుల పాత్ర కీలకం
- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు రామకృష్ణ గౌడ్



భైంసా:మే 16 :విజన్ ఆంధ్ర. : నిర్మల్ జిల్లా: భైంసా తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ అధ్యక్షులు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై హర్షం వ్యక్తం చేశారు.తెలంగాణ ఉద్యమకారుల త్యాగాలు, సేవలను గుర్తించి వారికి తగిన గుర్తింపు కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేయడం పట్ల నిర్మల్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హర్షం వ్యక్తం చేసింది.తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి,వారి సేవలను గౌరవించేందుకు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకమని ఫోరం అధ్యక్షులు డా.ముష్కం రామకృష్ణ గౌడ్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక మంది ఉద్యమకారులు చేసిన త్యాగాలు,పోరాటాలను గుర్తిస్తూ వారికి న్యాయం చేయాలనే దీర్ఘకాల డిమాండ్‌కు ఇది సానుకూల స్పందన అని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రికి,సంబంధిత మంత్రివర్గ సభ్యులకు,కమిటీ ఛైర్మన్ సభ్యులకు నిర్మల్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.కమిటీ పారదర్శకంగా పనిచేసి నిజమైన తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి తగిన గౌరవం,గుర్తింపు అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**తెలంగాణ ఉద్యమంలో కళాకారుల పాత్ర కీలకం:టీయూఎఫ్**

తెలంగాణ ఉద్యమ సమయంలో, ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో, అదే విధంగా ప్రజలను కూడా గట్టడంలో ఉద్యమ కళాకారుల పాత్ర ఎంతో ఉందని కొనియాడారు. ఇందులో భాగంగా అష్ట దిగంబర కళాబృందం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నిర్మల్, భైంసా,పక్క జిల్లా అయినా నిజామాబాదు ప్రాంతాల్లో ఎక్కడ ఉద్యమం జరిగినా ప్రదర్శనలు ఇచ్చి ప్రజలను ఏకీకృతం చేయడంలో ప్రధాన పాత్ర పోషించారు. అందుకు గాను ఆయనకు తెలంగాణ సంబరాల్లో "ఉత్తమ కళాకారుడు" గా పురస్కారాన్ని అందజేయడం జరిగింది. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కళాకారులను కూడా ప్రభుత్వం గుర్తించడం పై తెలంగాణ ఉద్యమ కళాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 15, (విజన్ ఆంధ్ర ) ఆదిలాబాద్ జిల్లాలోని దళిత సామాజిక వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటిని యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించడమే జిల్లా యంత్రాంగం యొక్క ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దళిత సంఘాల ప్రతినిధులు, ప్రజలు తమ సమస్యలను సమావేశంలో తెలియజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు, విచారణలో వేగం పెంచాలని, బాధితులకు సత్వర న్యాయం అందించాలని పోలీస్ శాఖను ఆదేశించారు. అదేవిధంగా, దళితులకు కేటాయించిన భూముల వివాదాలను పరిష్కరించాలని, ఎస్సీ కాలనీలలో సి.సి. రోడ్లు, డ్రైనేజీ, రక్షిత మంచినీటి సరఫరా వంటి మౌలిక వసతుల కల్పనలో ఎటువంటి జాప్యం జరగకూడదని సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. విద్యార్థుల విద్యావకాశాలు, హాస్టళ్ల నిర్వహణ, బ్యాంక్ లింకేజీ రుణాల మంజూరులో అర్హులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, విద్యుత్ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులపై స్పందిస్తూ, సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యల తీవ్రతను బట్టి తక్షణ పరిష్కారం చూపాలని ఆదేశించారు. ప్రతి అధికారి తన పరిధిలో ఉన్న సమస్యలను బాధ్యతాయుతంగా పరిష్కరిస్తూ, ప్రభుత్వ పథకాలు అట్టడుగు వర్గాలకు చేరువయ్యేలా చూడాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. అనంతరం మెగా జాబ్ మేళా కు సంబందించిన పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ ఎస్.రాజేశ్వర్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి బి.సునీత కుమారి, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, ఈడి మనోహర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ ఎస్సీ కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన తెలుసుకోవాలి



ముధోల్: మే16:విజన్ ఆంధ్ర : చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవల సంస్థ (డీ ఎల్ఎస్ఏ) సీనియర్ సివిల్ జడ్జి రాధిక అన్నారు. శనివారం ముధోల్ మండలంలోని చించాల గ్రామంలో అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. బాల్యం చదువుకే పరిమితం కావాలని, పిల్లలను పనిలో పెట్టుకోవడం నేరమని స్పష్టం చేశారు. పోక్సోచట్టం, పిల్లలపై జరిగే లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పించే ఈ చట్టం గురించి క్షుణ్ణంగా వివరించారు. బాల్య వివాహాలను అరికట్టాలన్నారు. అమ్మాయికి 18 , అబ్బాయికి 21 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం చేయాలన్నారు. గ్రామంలో యువత మత్తు పదార్థాలు బానిసై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. ట్రాఫిక్ నిబంధన పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. మైనర్లకు వాహనాలను ఇవ్వకూడదని తల్లిదండ్రులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సర్వేశ్ , ఎస్సై బిట్ల పెర్సిస్, సఖి కేంద్రం సీఏ స్వాతి రాణి, డీఎంసీడబ్ల్యు సవిత,కవిత, లావణ్య,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన మండలాధ్యక్షులకు కంది శ్రీనివాస రెడ్డి సత్కారం



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మే 15 , (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా జైనథ్, భోరజ్, బేల మండలాల నూతన అధ్యక్షులుగా గడ్డం జగదీశ్వర్ రెడ్డి ,బత్తుల శ్రీనివాస్, రూప్ రావు లు నియమితులు కావడం సంతోషంగా ఉందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం తన క్యాంపు ఆఫీసు లో వారిని ఘనంగా సత్కరించారు. ఎన్నోఏళ్లుగా వారు ఆయా మండలాలలో పార్టీ కోసం కష్టపడుతున్నారన్నారు.వారి కష్టానికి తగిన గుర్తింపు లభించిందన్నారు. అంతా కలిసి కట్టుగా పని చేసి పార్టీని మరింత బలోపేతంగా తయారు చేస్తామన్నారు.వచ్చే ఎన్నికలేవైనా గెలుపే లక్ష్యంగా ముందడుగు వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు కార్యకర్తలతో పాటు పట్టణ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# జొన్నల కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనిఖీ

**రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు చేపట్టాలని సిబ్బందికి ఆదేశించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మే 16, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని కజ్జర్ల, తాంసి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాలను ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అందుతున్న సౌకర్యాలు, ధాన్యం తూకం ప్రక్రియ, తేమ శాతం నమోదు, హమాలీ వ్యవస్థ తదితర అంశాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన శ్రీకాంత్ రెడ్డి, జొన్నల విక్రయానికి వచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేసి రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని,వారి సమస్యలను వెంటనే పరిష్కరించి ప్రభుత్వ కొనుగోలు విధానం పట్ల నమ్మకం పెంచే విధంగా పనిచేయాలని సూచించారు.ఈ తనిఖీలో కజ్జర్ల సర్పంచ్ నారాయణ రెడ్డి,మార్కెట్ యార్డ్ సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## వరకట్న వేధింపుల కేసులో భర్తకు యావజ్జీవ కారాగార శిక్ష



మల్కాజిగిరి, మే 16,(విజన్ ఆంధ్ర): తన భార్యను అదనపు కట్నం కోసం వేధించి ఆమె ఆత్మహత్యకు కారణమైన కేసులో భర్తకు మల్కాజిగిరి పీడీజే కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది. 2020లో నమోదైన క్రైమ్ నంబర్ 102/2020 కేసులో భారతీయ శిక్షాస్మృతి (ఐపీసీ) సెక్షన్ 304(బి)తో పాటు ఇతర సంబంధిత సెక్షన్ల కింద విచారణ జరిపిన కోర్టు, ప్రధాన నిందితుడు గుండు శివచరణ్‌ను దోషిగా నిర్ధారించింది. నేరేడ్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటన పూర్వపరాలిలా ఉన్నాయి.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్‌కు చెందిన అర్చన అలియాస్ శివాని వివాహం జరిగిన మూడు నెలల్లోనే వరకట్న వేధింపుల కారణంగా మృతి చెందింది. అదనపు కట్నం కోసం భర్తతో పాటు అత్తింటి కుటుంబ సభ్యులు ఆమెను మానసికంగా, శారీరకంగా వేధించినట్లు దర్యాప్తులో తేలింది. ఈ వేధింపులు భరించలేక ఆమె ఆత్మహత్య కు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. దర్యాప్తు సమయంలో పోలీసులు సాక్షుల వాంగ్మూలాలు, వైద్య ఆధారాలు, పత్రాధారాలను సేకరించి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. పూర్తి విచారణ అనంతరం మల్కాజిగిరి పీడీజే కోర్టు ప్రధాన నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది. ఈ కేసు దర్యాప్తును నేరేడ్‌మెట్ పోలీసులు ఉన్నతాధికారుల పర్యవేక్షణలో నిర్వహిం చారు. మహిళలపై జరిగే నేరాలు, వరకట్న వేధింపుల విషయంలో కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు.

## కౌకూర్ పరిసర ప్రాంతాలలో విద్యుత్ భద్రతా తనిఖీలు నిర్వహించిన అధికారులు



అల్వాల్, మే 16,(విజన్ ఆంధ్ర): మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు ఆదేశాలు మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సామాజిక కార్యకర్త తుడిమెల్ల మల్లికార్జున్ శనివారం విద్యుత్ శాఖ లైన్ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్ తో కలిసి కౌకూర్ పరిసర ప్రాంతాలలో పర్యటించి, విద్యుత్ భద్రతా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో తుప్పుపట్టిన పాత విద్యుత్ స్తంభాలు, ప్రమాదకరంగా వేలాడుతున్న ఎల్.టి వైర్లు, ప్రజలకు ప్రమాదకరంగా మారిన విద్యుత్ సమస్యలను వారు పరిశీలించారు. హరిజన్ బస్తీ, మహదేవ్‌పూర్ శివాలయం గ్రౌండ్ సమీపం, రెడ్డి బస్తీ, ఇందిరా కాలనీ, హనుమాన్ టెంపుల్ మెయిన్ రోడ్ పరిసర కాలనీలలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా తుడిమెల్ల మల్లికార్జున్ మాట్లాడుతూ...వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో ప్రమాదాలను నివారించేం దుకు దెబ్బతిన్న స్తంభాలను మార్చడం, ప్రమాదకర విద్యుత్ లైన్లను తరలించడం కోసం సంబంధిత విద్యుత్ శాఖ, ఎంఎంసీ అధికారులకు ఇప్పటికే వినతిపత్రాలు అందజేయగా, అధికారులు ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్లు ప్రారంభించారని తెలిపారు. కౌకూర్, పరిసర ప్రాంతాలను విద్యుత్ ప్రమాదాల నుంచి సురక్షిత ప్రాంతాలుగా మార్చడం తమ ప్రధాన లక్ష్యమని, అనంతరం ఇతర సమీప ప్రాంతాలు, బస్తీలలో కూడా ఇలాంటి భద్రతా తనిఖీలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ప్రజల భద్రత, సంక్షేమం కోసం జరుగుతున్న నిరంతర కృషిని స్థానిక ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివరాజ్, కిరణ్, రాజ్ కుమార్, ముఖేష్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామీణ కళాకారులకు గ్లోబల్ వేదిక.. 'అహార్యాస్'

**- వెబ్‌సైట్‌ను ప్రారంభించిన కేటీఆర్**



మల్కాజిగిరి , మే 16 (విజన్ ఆంధ్ర) : భారత గ్రామీణ ప్రాంతాల్లో అపారమైన సృజనాత్మకత, నైపుణ్యం దాగి ఉందని, అలాంటి ప్రతిభకు సాంకేతికత ద్వారా ప్రపంచ స్థాయి అవకాశాలు కల్పించడం అభినందనీయమని బీఆర్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. యువ పారిశ్రామికవేత్త అవని రెడ్డి ఆధ్వర్యంలో యువత బృందం కలిసి ఏర్పాటు చేసుకున్న "అహార్యాస్" ఈ–కామర్స్ వేదిక అధికారిక వెబ్‌సైట్‌ను శు క్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ...యువ పారిశ్రామికవేత్త అవని రెడ్డి,ఆమె బృందం కలిసి ఏర్పాటు చేసుకున్న ఈ వినూత్న వేదికను ఆరన అభినందించారు. గ్రామీణ ప్రాంతాల కళాకారులు, చేతివృత్తిదారులు తయారు చేసే సాంప్రదాయ ఉత్పత్తులను ప్రపంచ మార్కెట్‌కు చేరవేయడమే "అహార్యాస్" ప్రధాన లక్ష్యమని తెలిపారు. మధ్యవర్తుల జోక్యం లేకుండా కళాకారులను నేరుగా అంతర్జాతీయ వినియోగదారులతో అనుసంధానం చేయడం ద్వారా వారికి స్థిరమైన ఆదాయం కల్పించేందుకు ఈ వేదిక దోహదపడుతుందన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయ కళలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావాలనే ఉద్దేశంతో రూపొందించినట్లు ఈ ప్లాట్‌ఫామ్ గ్రామీణ ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేయడంతో పాటు కళాకారుల జీవనోపాధిని మరింత బలోపేతం చేస్తుందన్నారు. హస్తకళలను ప్రోత్సహించడం ఈ వేదిక ముఖ్య ఉద్దేశమని ఈ సందర్భంగా ఆయన, నిర్వాహకులకు ఆల్ దీ బెస్ట్ చెప్పారు.

## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి భూమిపూజ.



హన్మకొండ జిల్లా ప్రతినిధి మే 16 ( విజన్ ఆంధ్ర ) : గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆవరణను ఆనుకుని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. టి యు డబ్ల్యూ జే ( ఐజేయు ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కే విరాహత్ అలీ, రాంనారాయణ లు రాజ్యాంగ నిర్మాత విగ్రహావిష్కరణ కోసం భూమి పూజ నిర్వహించారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు సొంత డబ్బులతో విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చారు. త్వరలో విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని పెద్దఎత్తున ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, రాష్ట్ర హౌసింగ్ వెల్ఫేర్ కన్వీనర్ వల్లాల వెంకటరమణ, రాష్ట్ర బాధ్యులు కంకణాల సంతోష్, జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి, కార్యదర్శి తోట సుధాకర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బొల్ల అమర్, ఉపాధ్యక్షులు దుర్గాప్రసాద్, జాయింట్ సెక్రెటరీ, పొడికొట్టి విష్ణువర్ధన్, ఎండీ నయీంపాషా యూనియన్ నాయకులు, జర్నలిస్టులు, పాల్గొన్నారు.

## 74% ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ పూర్తి

**- జిల్లా అదనపు కలెక్టర్ కె.వెంకటా చారి**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి 16 ( విజన్ ఆంధ్ర ) : జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియ 74 శాతం పూర్తయిందని జిల్లా అదనపు కలెక్టర్ కె.వెంకటా చారి తెలిపారు. శనివారం హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ షెడ్యూల్, మ్యాపింగ్ ప్రక్రియపై జిల్లా కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులతో సమీక్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ... రాష్టంలో త్వరలో చేపట్టే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జూన్ 15 నుండి నిర్వహించే షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటాచారి మాట్లాడుతూ... ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం చర్యలు చేపడుతామని తెలిపారు. ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. జిల్లాలో ఖాళీగా ఉన్న బూత్ స్థాయి అధికారుల నియామకానికి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి బూత్ స్థాయి ఏజెంట్ల నియామకానికి చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి ఆయన వివరించారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డిఓలు వాసు చంద్ర, అనిత, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నెమత్ హోలీ, తహసిల్దార్ లు లక్ష్మీనారాయణ, వెంకటేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధి సాధించాలి

**- చదువుతోపాటు కళలు, క్రీడలు, సాంస్కృతిక రంగాల్లోనూ రాణించాలి**

**- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**



హనుమకొండ జిల్లా ప్రతినిధి మే 16 ( విజన్ ఆంధ్ర ) : విద్యార్థులు చదువుతోపాటు కళలు, క్రీడలు, సాంస్కృతిక రంగాల్లోనూ రాణించి సర్వతోముఖాభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. శనివారం హనుమకొండలోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ ప్రైమరీ పాఠశాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో "ఆర్ట్, క్రాఫ్ట్, కల్చరల్ డే" వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్‌కు విద్యార్థినులు కోలాటంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు స్వయంగా తయారు చేసిన ఆర్ట్, క్రాఫ్ట్ వస్తువులతో ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాల్స్‌ను, చిత్రలేఖనాలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారు రూపొందించిన కళాఖండాల ప్రత్యేకతలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ విద్యార్థులు మన సంస్కృతి, సంప్రదాయాలు, కళలను ప్రతిబింబించేలా అద్భుతమైన నృత్య ప్రదర్శనలు ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు రూపొందించిన ఆర్ట్, క్రాఫ్ట్ వస్తువులు ఎంతో సృజనాత్మకంగా ఉన్నాయని ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులతో సమానంగా ప్రతిభ కనబరుస్తున్నారని పేర్కొన్నారు. కేజీబీవీల్లో ఆర్ట్, క్రాఫ్ట్ అంశాలపై శిక్షణ అందించేందుకు వృత్తి నిపుణులైన ఇన్‌స్ట్రక్టర్లు అందుబాటులో ఉన్నారని తెలిపారు. విద్యార్థులకు ఇది మంచి అవకాశమని చెప్పారు. విద్యా అంటే కేవలం పుస్తకాలు చదివి మంచి మార్కులు, ర్యాంకులు సాధించడం మాత్రమే కాదని, విద్యార్థి యొక్క సర్వతోముఖాభివృద్ధి ఆల్‌రౌండ్ డెవలప్మెంట్ అత్యంత ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. సంగీతం, నృత్యం వంటి కళల ద్వారా విద్యార్థుల మేధస్సు అభివృద్ధి చెందుతుందని శాస్త్రీయంగా నిరూపితమైందన్నారు. తల్లిదండ్రు లు కూడా తమ పిల్లలు చదువుతోపాటు ఇతర రంగాల్లో ప్రతిభ కనబరచేలా ప్రోత్సహించడం అభినందనీ యమన్నారు. ఉపయోగంలో లేని వస్తువులను పునర్వినియోగం చేసి వినూత్న క్రాఫ్ట్ ఉత్పత్తులను తయారు చేయడం పట్ల విద్యార్థులు మంచి ఆలోచనలతో ముందుకు వస్తున్నారని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సమాజం, ప్రకృతి పట్ల బాధ్యతాయుత దృక్పథాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ బాలభవన్ విద్యార్థులు "ఏకదంతాయ వక్రతుండాయ" గీతానికి, జయగిరి ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులు బంజారా గీతానికి చేసిన నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి. గిరిరాజు గౌడ్, ఎడ్యుకేషన్ ప్లానింగ్ కోఆర్డినేటర్ మహేష్, ఏఎంఓ డాక్టర్ మన్మోహన్, జీసీఈఓ సునీత, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేద ప్రజల నడ్డి విరుస్తున్న నరేంద్ర మోడీ పాలన

**- ధరలు తగ్గించే వరకు సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగుతాయి**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్,**



నాగర్‌కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): మే 16 : దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలను నిరంతరం పెంచుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలపై తీవ్రమైన ఆర్థిక భారం మోపుతోందని సీపీఐ నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి ఎస్.ఎం.డి ఫయాజ్తీవ్రంగా విమర్శించారు. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు నిర్వహించిన నాగర్ కర్నూల్ జిల్లాలో రాష్ట్ర రోకో మరియు నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ప్రజల రక్తాన్ని పిండి కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చే విధంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం పనిచేస్తోందని మండిపడ్డారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల వల్ల కేవలం వాహనదారులకే కాదు, సామాన్య ప్రజల జీవితమంతా తీవ్ర ప్రభావానికిగురవుతోం దన్నారు. రవాణా ఖర్చులు పెరగడంతో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, పేద, మధ్యతరగతి ప్రజలు జీవనం సాగించడం కష్టమైందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు వ్యవసాయ ఖర్చులు పెరిగి పంటలు సాగు చేయడం భారంగా మారిందన్నారు. ఆటో కార్మికులు, చిన్నవ్యాపారులు, కూలీలు, ఉద్యోగులు అందరూ ఈ ధరల పెంపుతో తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గినా ప్రజలకు ఎలాంటి ఉపశమనం ఇవ్వకుండా ఎక్సైజ్ సుంకాలు పెంచుతూ ప్రజలను దోచుకుంటోందని ఫయాజ్ ఆరోపించారు. పెట్రోల్, డీజిల్‌పై భారీ పన్నులు విధించి ప్రజల శ్రమను దోపిడీ చేస్తూ కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చడమే బీజేపీ ప్రభుత్వ లక్ష్యంగా మారిందన్నారు. "ప్రజల బాధలు పట్టని మోడీ ప్రభుత్వం దేశాన్ని కార్పొరేట్ పాలన వైపు నెడుతోంది. ఒకవైపు నిరుద్యోగం, మరోవైపు ధరలపెరుగుదలతో ప్రజలు తీవ్ర సంక్షోభంలో ఉన్నా కేంద్ర ప్రభుత్వం మాత్రం ప్రచార రాజకీయాల్లోమునిగిపోయింది" అని విమర్శించారు. సీపీఐ పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందని, పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఇంధన ధరలపై విధిస్తున్న అధిక పన్నులను రద్దు చేసి ప్రజలకు ఉపశమనం కల్పించాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా,దేశవ్యాప్తంగా మరింత ఉధృతంగా ఆందోళనలు చేపడతామనిహెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యుడు హెచ్ ఆనంద్ జి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మర్యాద వెంకటయ్య, ఏఐఎస్ఎఫ్ నాగర్కర్నూల్ జిల్లా కార్యదర్శి బలముల ప్రేమ్ కుమార్, డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి బండి లక్ష్మీపతి, ఎండి సయ్యద్ కాజా, ఈర్ల భూపేష్, వంకేశ్వరం శ్రీను, కొత్త రామస్వామి, ఎండి కాజా, రామచంద్రమ్మ, జి రామకృష్ణ, సత్యం,విజయ్,వెంకటస్వామి, శివ, చెన్నయ్య, సుధాకర్, కొత్తకోట కర్రన్న, బజ్జన్న, సీతయ్య, శివయ్య యాదమోని, మరియు తదితులు పాల్గొన్నారు.

# పేద ప్రజలపై అధిక భారం మోపి దోచుకోవడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమా?

**- పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలి**

**- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి**

**- హనుమకొండ డబ్బాలు జంక్షన్ లో సిపిఐ రాస్తారోకో**




హనుమకొండ జిల్లా ప్రతినిధి మే 16 ( విజన్ ఆంధ్ర ): పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచి పేద ప్రజలపై కేంద్రంలోని మోడీ ప్రభుత్వం భారం మోపిందని, కేంద్ర సర్కార్ వైఫల్యంతోనే దేశంలో ధరల పెరుగుదల అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి విమర్శించారు. శనివారం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల తగ్గించాలని డిమాండ్ చేస్తూ హనుమకొండలోని డబ్బాలు జంక్షన్ వద్ద సిపిఐ హనుమకొండ మండల సమితి ఆధ్వర్యంలో భారీ ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. ఈ రాస్తారోకో తో భారీ ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి మాట్లాడుతూ కేంద్ర మోడీ ప్రభుత్వం రోజురోజుకు ధరలను పెంచి పేద ప్రజలపై అధిక భారం మోపుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచడం వలన నిత్యవసర సరుకుల ధరలు పెరగడంతో పాటు రవాణా చార్జీలు కూడా పెరుగుతాయని, దీంతో పేద ప్రజలు ఇబ్బందుల పాలవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగియగానే కేంద్ర ప్రభుత్వం వాణిజ్య సిలెండర్ల ధరలను రూ. 993 పెంచడంతో రూ.3100కు చేరుకున్నదని, గృహ అవసరాల గ్యాస్ సిలెండర్ పై రూ.50 పెంచడం, అలాగే పెట్రోల్, డీజిల్ మీద లీటరు రూ. 3, పెంచడం జరిగిందని, దీంతో ప్రజల మీద మూలిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా ఉందని వారన్నారు. కేంద్ర ప్రభుత్వం తాజాగా పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ సిలెండర్ ధరల వలన నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ద్రవ్యోల్బణం పెరిగి ప్రజలపై ఆర్థిక భారాలు పడతాయని అన్నారు. అమెరికా– ఇరాన్ యుద్ధం వలన భారతదేశానికి ఎలాంటి ప్రమాదం లేదని, చమురు, గ్యాస్ నిల్వలు ఉన్నాయని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం ఎందుకు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచుతున్నట్లని దుయ్యబట్టారు. వాహనదారులను, పేద ప్రజలను కేంద్ర ప్రభుత్వం నిలువు దోపిడీ చేస్తుందని విమర్శించారు. పేద ప్రజలపై అధిక భారం మోపి దోచుకోవడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమా అని ప్రశ్నించారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజా ఆగ్రహానికి కేంద్ర ప్రభుత్వం గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ రాస్తారోకో కార్యక్రమంలో సిపిఐ హనుమకొండ మండల కార్యదర్శి ఎన్ ఎ స్టాలిన్, మండల సహాయ కార్యదర్శి గుంటి రాజేందర్, నాయకులు పొనుగోటి రాము గోపాల్ చారి, పూజారి అమృతయ్య, కట్కూరి కృష్ణ, కోడపాక బాబు, మామునూరి దామోదర్, గుడికందుల శివ, పూజారి నరేందర్, కేతపాక ప్రసాద్, మాలోత్ మంగ, నలువాల సంధ్య, తాటికంటి మమత, గుంటి రజిత తదితరులతో పాటు వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## సార్ ఈ వార్త వచ్చే విధంగా చూడండి

**- అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ**



నారాయణపేట మే 16 ( విజన్ ఆంధ్ర) : నారాయణపేట జిల్లా కేంద్రంలో శనివారం అమావాస్య సందర్భంగా అఖిల భారత అయ్యప్ప సేవా సమితి,కాకర్ల సురేష్ వెల్ఫర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండు వేసవిని పురస్కరించుకుని పాదచారులకు మజ్జిగ వితరణ చేశారు. ఈ కార్యక్రమాన్ని అయ్యప్ప గురు స్వాములు మనోహర్ ప్రసాద్ గౌడ్,కే.భీమయ్య గౌడ్ ప్రారంబించారు. ఈ సందర్భంగా అయ్యప్ప సేవా సమితి, కాకర్ల సురేష్ వెల్ఫర్ ట్రస్ట్ సంయుక్తంగా చలివేంద్రం నిర్వహిస్తూ ప్రజల దాహం తీర్చడం అభినందనీయం అన్నారు. వారికి ప్రజా సేవ చేసే శక్తి స్వామివారు ప్రసాదించాలని కోరారు.

**గురు స్వాములకు ఘన సన్మానం**

మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని ప్రారంబించిన గురు స్వాములు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మనోహర్ ప్రసాద్ గౌడ్,మాజీ సర్పంచ్ కే. భీమయ్య,కాకర్ల భీమయ్య,కూరగాయల వ్యాపారి శశికాంత్ యాదవ్,శంభులింగం లను సురేష్ వెల్ఫర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

## ధాన్యం దిగుమతులలో మిల్లర్లు అలసత్వం వీడాలి

**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



మెదక్ విజన్ ఆంధ్ర మెదక్ బ్యూరో : ధాన్యం దిగుమతులలో అలసత్వం వహించిన మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ ప్రతిమా సింగ్ హెచ్చరించారు రబీ మార్కెటింగ్ సీజన్ 2025–26 (యాసంగి) సందర్భంగా జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించేందుకు అన్ని రైస్ మిల్లర్లు పీపీసీల నుండి ధాన్యాన్ని దిగుమతి చేసుకొని కస్టమ్ మిల్లింగ్ ఆపరేషన్స్‌లో తప్పనిసరిగా పాల్గొనాలని పలు మార్లు ఆదేశాలు జారీ చేయబడ్డాయని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. కొనుగోలు కేంద్రాల ధాన్యం దిగుమతులపై కలెక్టర్ మాట్లాడుతూ కష్టం మిల్లింగ్ ఆపరేషన్లో తప్పనిసరిగా పాల్గొనాలని పలుమార్లు వెల్లడించిన మిల్లర్లు ఆ మాటలు పెడచెవిని పెట్టి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీని దృష్టిలో పెట్టుకుని ,మేసర్స్ శ్రీ సాయి లక్ష్మీ ట్రేడర్స్, పాపన్నపేట మండలం మరియు మేసర్స్ భవాని ఇండస్ట్రీస్, రామాయంపేట్ వారు పీపీసీల నుండి కేటాయించిన ధాన్యాన్ని దిగుమతి చేసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పాటు ప్రభుత్వ ఆదేశాలను పాటించకపోవడం గమనించబడినది. దీనివల్ల రైతులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి మరియు ధాన్యం కొనుగోలు ప్రక్రియకు ఆటంకం ఏర్పడుతుందన్నారు. ఈ నేపథ్యంలో, సంబంధిత జి.ఓ నిబంధనల ప్రకారం పై రైస్ మిల్లులను పాడి ప్రొక్యూర్‌మెంట్ మరియు కస్టమ్ మిల్లింగ్ ఆపరేషన్స్ నుండి తక్షణ ప్రభావంతో బ్లాక్ / బ్లాక్‌లిస్ట్ చేయడం జరిగినది. తదుపరి ఆదేశాలు వెలువడే వరకు ఆయా రైస్ మిల్లులకు ఎటువంటి ధాన్యం కేటాయింపు చేయబడవని వెల్లడించారు. అలాగే, జిల్లాలోని అన్ని రైస్ మిల్లర్లు ప్రభుత్వ ఆదేశాలను తప్పనిసరిగా పాటిస్తూ పీపీసీల నుండి ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని, లేనిపక్షంలో సంబంధిత రైస్ మిల్లులపై కూడా కఠిన చర్యలు తీసుకోబడతాయని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

# ఈనెల 18న ప్రకృతి విపత్తులపై మాక్ ఎక్సర్సైజ్‌ను పకడ్బందీగా నిర్వహించాలి

**- మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించే ఏడు ప్రాంతాల్లో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి**

**- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**

**-ఆ జిల్లా కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించిన కలెక్టర్**



హనుమకొండ జిల్లా ప్రతినిధి , మే 16 ( విజన్ ఆంధ్ర ) : రెవెన్యూ, పోలీస్, ఎస్‌డీఆర్ఎఫ్, అగ్నిమాపక, మున్సిపల్, తదితర శాఖల సమన్వయంతో ఈనెల 18న నిర్వహించనున్న ప్రకృతి విపత్తులపై మాక్ ఎక్సర్సైజ్‌ను విజయవంతంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం నిర్వహించనున్న మాక్ ఎక్సర్సైజ్ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ, ప్రకృతి విపత్తులు, ప్రమాదాలు సంభవించినప్పుడు వివిధ శాఖలు సమన్వయంతో తక్షణ రక్షణ, సహాయక చర్యలు ఎలా చేపడతాయో ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ మాక్ ఎక్సర్సైజ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హనుమకొండ నగర పరిధిలోని టీఎన్‌జీఓస్ కాలనీ ఫేజ్–2, వివేక్‌నగర్, సమ్మయ్యనగర్, ప్రగతినగర్, గోపాలపూర్, టీవీ టవర్ కాలనీ, యూపీహెచ్‌సీ లస్కర్‌సింగారం ప్రాంతాల్లో ఈ మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగే ఈ కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పటిష్టంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. మాక్ డ్రిల్ నిర్వహణకు సంబంధించి ట్రాన్స్‌పోర్టేషన్, కమ్యూనికేషన్స్, అగ్నిమాపక సేవలు, సమాచారం మరియు ప్రణాళిక, అత్యవసర సహాయం మరియు ఆశ్రయ కేంద్రాలు, వైద్య సేవలు, వ్యవసాయం, పశుసంవర్ధక సంక్షేమం, విద్యుత్, ఇంధన సరఫరా తదితర విభాగాలకు సంబంధించిన అవసరమైన బృందాలు, పరికరాలు, వనరులు, లాజిస్టిక్ సదుపాయాలను ముందస్తుగా సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులకు సూచించారు మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించే ప్రాంతాల్లో ప్రజలకు ముందస్తు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రకృతి విపత్తులు సంభవించిన సమయంలో ప్రభుత్వం చేపట్టే రక్షణ చర్యలపై స్థానికులకు వివరించాలని తెలిపారు. బల్దియా స్వచ్ఛ ఆటోల ద్వారా ఆయా ప్రాంతాల్లో ముందస్తుగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించే ఏడు ప్రాంతాల్లో అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. శ్రీనివాస్, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, డీఎంహెచ్‌వో డాక్టర్ అప్పయ్య, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎండి. ఆయూబ్ అలీ, హనుమకొండ ఏసీపీ నరసింహారావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి సుదర్శన్ రెడ్డి, ఎస్‌డీఆర్ఎఫ్ అధికారి రవి, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ విభాగం సూపరింటెండెంట్ నాగరాజు, మున్సిపల్, రెవెన్యూ, పోలీస్, ఎస్‌డీఆర్ఎఫ్, అగ్నిమాపక తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టుల అభ్యున్నతికి నేనెప్పుడూ అండగా ఉంటా..

**- హనుమకొండ జిల్లా జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో లబ్ధి చేకూర్చే కృషి చేస్తా..**

**- టి యు డబ్ల్యూ జే ( ఐజేయు ) మహా సభలో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని..**




హనుమకొండ జిల్లా ప్రతినిధి మే ( విజన్ ఆంధ్ర ) : హనుమకొండ జిల్లా వర్కింగ్ జర్నలిస్టులకు నా వంతుగా ఎల్లప్పుడు అండగా ఉంటానని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు అన్నారు. శనివారం రోజున హనుమకొండ ప్రెస్ క్లబ్ లో జరిగిన టి యు డబ్ల్యూ జే ( ఐజేయు ) మహా సభకు కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమైందన్నారు. ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువస్తూ సమాజానికి దిశానిర్దేశం చేసే బాధ్యత జర్నలిస్టులపై ఉందని పేర్కొన్నారు. కష్టనష్టాలను ఎదుర్కొంటూ ప్రజల కోసం పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. హనుమకొండ జిల్లా జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఆరోగ్య భద్రత, ఇండ్ల స్థలాలు, అక్రిడిటేషన్ తదితర అంశాల్లో తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం టి యు డబ్ల్యూ జే ( ఐజేయు ) జిల్లా నాయకులు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ని ఘనంగా సన్మానించి, జర్నలిస్టుల పట్ల చూపుతున్న ఆదరణకు కృతజ్ఞతలు తెలిపారు. అంతక ముందు విధి నిర్వహణలో పలు కారణాల చేత మృతి చెందిన జర్నలిస్టుల మౌనం వహిస్తూ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులు, సంఘ నాయకులు పాల్గొన్నారు.

# మే 20న దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్




కొత్తగూడెం బ్యూరో, మే 17(విజన్ ఆంధ్ర) : ప్రజారోగ్య పరిరక్షణతో పాటు కెమిస్టుల భవిష్యత్తు రక్షణ కోసం మే 20, 2026 బుధవారం దేశవ్యాప్తంగా ఒకరోజు మెడికల్ షాపుల బంద్ నిర్వహించనున్నట్లు తెలంగాణ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ , ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ ప్రకటించాయి. దేశవ్యాప్తంగా 12.40 లక్షలకుపైగా మెడికల్ వ్యాపారులు, డిస్ట్రిబ్యూటర్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎ ఐ ఒ సి డి ఆధ్వర్యంలో ఈ బంద్ చేపడుతున్నట్లు వెల్లడించారు. ఫార్మసీ రంగాన్ని ప్రభావితం చేస్తున్న పలు సమస్యలపై కేంద్ర ప్రభుత్వానికి పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు తీసుకోలేదని సంఘాలు ఆరోపించాయి. ఈ-ఫార్మసీల నియంత్రణ సడలింపుల వల్ల భౌతిక ధృవీకరణ లేకుండా మందుల విక్రయం జరుగుతోందని, ఒకే ప్రిస్క్రిప్షన్‌ను పలుమార్లు వినియోగించే పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నాయి. ఎ ఐ ఆధారిత నకిలీ ప్రిస్క్రిప్షన్ల ద్వారా యాంటీబయోటిక్స్, అలవాటు చేసే మందులు సులభంగా అందుబాటులోకి రావడం ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశాయి. అలాగే పెద్ద కార్పొరేట్ సంస్థలు భారీ డిస్కౌంట్లతో చిన్న మెడికల్ షాపుల మనుగడను దెబ్బతీస్తున్నాయని తెలిపాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఔషధ సరఫరా వ్యవస్థపై దీని ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నాయి. కోవిడ్ సమయంలో జారీ చేసిన జి. ఎస్‌ఆ.ర్ . 220(ఇ) నోటిఫికేషన్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని, ఈ-ఫార్మసీలకు సంబంధించిన జి .ఎస్ .ఆర్. 817(ఇ) నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని, కార్పొరేట్ సంస్థల అనైతిక డిస్కౌంట్లను అరికట్టాలని డిమాండ్ చేశాయి. ఈ సందర్భంగా టి టి సి డి ఎ అధ్యక్షుడు కె. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి టి. రాజు మాట్లాడుతూ, ప్రభుత్వం మే 20 నాటికి నిర్ణయం తీసుకోకపోతే నిరవధిక ఆందోళనకు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు.

# డెంగ్యూ వ్యాధి వ్యాప్తిని అరికట్టాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి**



హన్మకొండ జిల్లా ప్రతినిధి మే 16 ( విజన్ ఆంధ్ర ) : జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చింతల్, వరంగల్ పరిధిలో ర్యాలీ నిర్వహించి సమావేశము నిర్వహించడం జరిగినది . సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ సంవత్సర నినాదం " సమాజంలో అందరూ ఐక్యంగా నివారణ చర్యలు చేపట్టడం ద్వారా డెంగ్యూ వ్యాధిని నిర్మూలించడం " తో డెంగ్యూ రహిత సమాజం కోసం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రదర్శనశాలను తిలకించి సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి నివారణ కోసం ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, వ్యాధి చికిత్స కంటే వ్యాధి నివారణ ముఖ్యమని తెలిపారు. అదేవిధంగా రానున్న వర్షాకాలము ను దృష్టిలో ఉంచుకొని ఇప్పటినుండి వ్యాధి ప్రభావిత ప్రాంతాలలో వైద్య శిబిరాలు నిర్వహించాలని, వైద్య సిబ్బంది ఇంటింటి జ్వర సర్వే నిర్వహించి రక్త పరీక్షలు చేయాలని తెలిపారు. డెంగ్యూ వ్యాధిగ్రస్తులు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా త్వరగా కోలుకోవచ్చని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం డెంగ్యూ వ్యాధి అదుపులోనే ఉందని, ప్రజలు కూడా తమ సామాజిక బాధ్యతలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధుల బారిన పడకుండా ఉండాలని కోరారు. మరియు తమ ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని జ్వరం వచ్చిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రులలో సంప్రదించి వైద్య చికిత్స పొందాలని కోరారు. జిల్లా మలేరియా అధికారి కే రజిని మాట్లాడుతూ ప్రతి మంగళ శుక్రవారాలలో డ్రైడే పాటించాలని, నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో యాంటీ లార్వల్ ఆపరేషన్లు చేపట్టాలని వైద్య సిబ్బందిని కోరారు. వరంగల్ మహా నగర పాలక సంస్థ వైద్యాధికారి రాజేష్ మాట్లాడుతూ మునిసిపల్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న డెంగ్యూ వ్యాధి నివారణ చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమములో డిప్యూటీ డిఎం & హెచ్ఓ డాక్టర్ ప్రకాష్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఇఫ్తికార్ అహమ్మద్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ అరుణ్, డాక్టర్ విజయకుమార్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ బి.దిలీప్, డాక్టర్ వేద కిరణ్, డాక్టర్ శ్రవణ్, డాక్టర్ దిలీప్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, హెచ్ఈఓ లు సదానందం, విజయేంద్ర కుమార్, మనోజ, మున్సిపల్ సూపర్వైజర్ మధుకర్, వైద్య సిబ్బంది కుమారస్వామి, చక్రపాణి, కోర్నేల్ స్థానిక వైద్య సిబ్బంది ఏఎన్ఎం లు, ఆశాలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి..

**- ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలి..**

**- అధికారులకు కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశం**




కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో) మే 16.కరీంనగర్ నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసి లక్ష్య సాధన దిశగా సమన్వయంతో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఆర్డీవోలు, తహసీల్దార్లతో శనివారం సాయంత్రం నిర్వహించిన సమీక్ష సమావేశంలో మ్యాపింగ్ పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దశను ప్రణాళి కాబద్ధంగా అమలు చేస్తూ ఎలాంటి జాప్యానికి తావులేకుండా పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మ్యాపింగ్ ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించి వేగవంతంగా ముందుకు తీసుకెళ్లాలని, ఫీల్డ్ స్థాయిలో పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలి. పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశం. కరీంనగర్‌లోని పద్మనగర్, ఆరేపల్లిలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అందించేందుకు అన్ని రకాలుగా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనుల పురోగతి, మౌలిక సదుపాయాలు, పెండింగ్ అంశాలపై నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంకా మిగిలి ఉన్న పనులను వెంటనే పూర్తి చేసి ఇండ్లను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. విద్యుత్, నీటి సరఫరా, పారిశుద్ధ్యం వంటి అన్ని సౌకర్యాలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ పనుల పూర్తి చేసే అంశంపై ప్రత్యేక దృష్టి సారించి సమయపాలనతో ముందుకెళ్లాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ డి శ్రీనివాస్ రెడ్డి కరీంనగర్ ఆర్డిఓ మహేశ్వర్ తహసీల్దారులు లక్ష్మీ నరసింహారావు, నరేందర్ వెంకటలక్ష్మి తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# జూన్ 24 నుంచి ప్రత్యేక ఓటరు సవరణ ఇంటింటి సర్వే

**- ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి**

**- సీఈఓ సుదర్శన్ రెడ్డి**



కొత్తగూడెం బ్యూరో మే 17 (విజన్ ఆంధ్ర) : రాష్ట్రవ్యాప్తంగా జూన్ 24 నుంచి జులై 25 వరకు నిర్వహించనున్న ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ (ఎస్ఐఆర్) ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులతో ఎస్ఐఆర్ మ్యాపింగ్ పురోగతి, ఇంటింటి సర్వే ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐడీఓసీ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ జూన్ 15 నుంచి 22 వరకు సర్వే ప్రారంభానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. జూన్ 24 నుంచి బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాల ద్వారా ఓటర్ల వివరాలు సేకరిస్తారని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు తమ పరిధిలోని బీఎల్ఓల పేర్లు, మొబైల్ నంబర్లు, పోలింగ్ కేంద్రాల వివరాలు తెలిసేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. వీఐపీ, వీవీఐపీ ఓటర్ల పేర్ల మ్యాపింగ్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రముఖుల పేర్లు ఓటరు జాబితాలో లేకపోయే పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఫారం-6, 7, 8 ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి మరణించిన, బదిలీ అయిన ఓటర్ల వివరాలను ధృవీకరించి రికార్డులను నవీకరించాలని సూచించారు. ప్రతి బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి మినిట్స్‌ను భద్రపరచాలని ఆదేశించారు. బీఎల్ఓలకు ప్రత్యేక అవగాహన, ఐటీ బృందాలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. బీఎల్ఓలు మొబైల్ యాప్‌ను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. ఒకే కుటుంబ సభ్యుల పేర్లు ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోందని తెలిపారు. ఇప్పటివరకు 17 వేల మ్యాపింగ్ పూర్తి చేశామని వెల్లడించారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవో మధు, ఎన్నికల సూపరింటెండెంట్ రంగప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# వజ్రోత్సవ వేడుకలు -మామిడి వైవిధ్య ప్రదర్శన




సంగారెడ్డి, మే, 16(విజన్ ఆంధ్ర బ్యూరో ) : సంగారెడ్డిలోని ఫల పరిశోధనా కేంద్రం, ఎస్.కె.ఎల్.టి. జి.హెచ్.యు, తమ 60 ఏళ్ల ఘనకార్యానికి గుర్తుగా "వజ్రోత్సవ వేడుకలు,మామిడి వైవిధ్య ప్రదర్శన"ను శనివారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్, ముఖ్య అతిథి వి. నాగిరెడ్డి, ఐఏఎస్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా డా. ప్రకాష్ పాటిల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, ఏఐసీఆర్పీ ఆన్ ఫ్రూట్స్, ఐసీఏఆర్-ఐఐహెచ్ఆర్, బెంగళూరు. డా. ఎ. కిరణ్ కుమార్, డైరెక్టర్, టీజీఎస్ఓసీఏ, తెలంగాణ ప్రభుత్వం. ఈ కార్యక్రమంలో ఎస్.కె.ఎల్.టి.జి.హెచ్.యు వైస్-ఛాన్సలర్ డా. డి. రాజిరెడ్డి అధ్యక్షోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమానికి డా. ఎ. భగవాన్ (రిజిస్ట్రార్), డా. డి. లక్ష్మీనారాయణ (పరిశోధన సంచాలకులు), డా. టి. సురేష్ కుమార్ (విస్తరణ సంచాలకులు) డా. నటరాజన్ (పరీక్షల నియంత్రణాధికారి) ఈ కార్యక్రమానికి ముఖ్య సూత్రధారులుగా వ్యవహరించారు. స్థానిక ప్రజలకు, రైతులకు మామిడి జన్యుద్రవ్యాల యొక్క విస్తారమైన వైవిధ్యాన్ని ప్రదర్శించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఈ ప్రదర్శనలో మొత్తం 300కు పైగా మామిడి రకాలను ప్రదర్శించారు. వాటిలో, సుమారు 10 రంగుల రకాలు, 39 రసం రకాలు, 30 వాణిజ్య రకాలు, 6 ఆఫ్-సీజన్ రకాలు, 12 ఊరగాయ రకాలు మరియు దాదాపు 200కు పైగా తినే రకాలను ప్రజల వీక్షణ కోసం ప్రదర్శనకు ఉంచారు. ఈ సంవత్సరం, స్టేషన్ యొక్క ఘనమైన ఉనికికి 60 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, వజ్రోత్సవ వేడుకలను కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా, బోధన, బోధనేతర సిబ్బంది మరియు క్షేత్రస్థాయి సిబ్బందితో సహా పూర్వ ఉద్యోగులందరినీ, మొత్తం 60 సంవత్సరాల కాలంలో వారు అందించిన ముఖ్యమైన సేవలకు గాను సత్కరించారు. ప్రముఖులు స్టేషన్‌లో తమ పని కాలంలోని అనుభవాలను పంచుకున్నారు. పునరుజ్జీవన సాంకేతికత, ఫెర్టిగేషన్ వంటి వివిధ సాంకేతిక పరిజ్ఞానాలను ప్రదర్శించారు. మామిడిలో అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానం, పంట కోతానంతర వ్యాధుల నివారణ సాంకేతికత, బ్యాగింగ్ టెక్నాలజీ మరియు యాంత్రిక కత్తిరింపు సాంకేతికతలను కూడా రైతుల సమావేశానికి ప్రదర్శించి, వివరించారు. మే 17వ తేదీన కూడా ఈ మేళా రైతులతో పాటు స్థానిక ప్రజల కోసం తెరిచి ఉంటుంది. అందువల్ల అందరూ మేళాను సందర్శించే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరడమైనది. మే 17,న మామిడి ఉత్పత్తులపై ఒక పోటీని నిర్వహించాలని ప్రణాళిక చేయబడింది, కాబట్టి ఆసక్తి ఉన్న వ్యక్తులు అందులో పాల్గొనాలని కోరడమైనది.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను సీజ్ చేసిన పోలీసులు.

***అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు..***



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి మే 16.( విజన్ ఆంధ్ర ) : కొమురం భీం అసిఫాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం ఉదయం సమయంలో పోలీసులు వాహన తనిఖీలలో భాగంగా చిర్రకుంట ఎక్స్ రోడ్డు లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకొని, వాటి డ్రైవర్లను విచారించగా ఇసుక రవాణాకు సంబంధించిన సరైన వాహన పత్రాలు చూపించాలని కోరగా, ఎటువంటి సరైన పత్రాలు చూపించలేకపోయారు. అనంతరం ఆయా ట్రాక్టర్ల వివరాలను స్కానర్ ద్వారా పరిశీలించగా, వాటి వివరాలు సక్రమంగా నమోదు కాలేదని మరియు సంబంధిత సమాచారం అందుబాటులో లేదని గుర్తించబడింది. దీంతో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నందుకు ఆ మూడు ట్రాక్టర్లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించి, ఆయా డ్రైవర్లు మరియు యజమానులపై వేర్వేరుగా కేసులు నమోదు చేసినట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ పి. బాలాజీ వర ప్రసాద్ తెలిపారు. అదేవిధంగా,చిర్రకుంట పెద్దవాగు నుండి ఇసుకను తగిన అనుమతులు మరియు సంబంధిత పత్రాలు అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


# ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కొరకు ఏర్పాట్లు

**-కలెక్టర్ కె హరిత**




ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి మే 16 (విజన్ ఆంధ్ర) జిల్లాల్లో జూన్ 25 నుండి ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను చేపట్టడానికి అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నట్లు కలెక్టర్ కె హరిత అన్నారు ,శనివారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో హైదరాబాద్ నుండి ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణపై రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరోల్ కార్యాలయం నుండి రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరోల్ అధికారి సి సుదర్శన్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యువరాజ్ మార్మట్ ,ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 25 నుండి జూలై 24 వరకు జిల్లాలో చేపడుతున్న వోటరు ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నట్లు కలెక్టర్ అన్నారు, భూ త్ స్థాయి అధికారులు నియామకం వారికి గుర్తింపు కార్డుల జారీ బి ఎల్ ఓ లకు బీ ఎల్ ఓ యాప్ పై శిక్షణ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించి వాటి ప్రాముఖ్యత తెలియజేయడం జరుగుతుందన్నారు, రాజకీయ పార్టీల నుండి బూత్ సాయి ఏజెంట్ల జాబితా తీసుకోవడం ఎన్యూమరేషన్ ఫారం పై బి ఎల్ ఓలు బి ఎల్ ఏ లకు శిక్షణ ఇవ్వడం భూత్ స్థాయి అధికారులు ప్రతిరోజు ఇంటింటికి వెళ్లి ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీచేయడం ఓటర్లు నింపిన పారాలను బీ ఎల్ ఓ లు తిరిగి సేకరించడం వివారాలన్నీటిని బిఎల్ఓ యాప్ లో నమోదు చేయడం వంటి వాటిపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని జిల్లాల్లో సిరిపూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాలకు కలిసి 678 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని ఓటరు మ్యాపింగ్ ప్రక్రియ కొనసాగుతుందని నెల చివరివరకు 90% మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు 1200 వోటర్లు పైన పోలింగ్ కేంద్రాలను రేషనలైజేషన్ ప్రక్రియ చేపడతామని కలెక్టర్ తెలిపారు ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మావలలో శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి దంపతులు



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 16, (విజన్ ఆంధ్ర) అదిలాబాద్ జిల్లా మావల మండల కేంద్రంలో స్థానిక శివాలయంలో ప్రవీణ్ శర్మ ఆధ్వర్యంలో వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణల మధ్య అభిషేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి దంపతులు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివలింగానికి ప్రత్యేక అభిషేకం చేసి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ,సొంత గ్రామంలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉంది. గ్రామ ప్రజలంతా ఐక్యంగా ఉండి సంప్రదాయాలను కొనసాగించడం అభినందనీయం. పరమశివుని ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఇకముందు జరుగబోయే కార్యక్రమాలకు కూడా ప్రతి ఇంటి నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరితగతిన అన్లోడింగ్ చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**



విజన్ ఆంధ్ర మెదక్ బ్యూరో : ధాన్యాన్ని త్వరితగతిన అన్లోడింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మిల్లర్లను ఆదేశించారు. ఘన్పూర్ మండలంలోని పలు రైస్ మిల్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. రైస్ మిల్లర్లు అన్లోడింగ్ ప్రక్రియ స్పీడ్ అప్ చేయాలని, హమాలీల కొరత లేకుండా చూడాలని, అధికారుల ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులు గంటల తరబడి వేచి ఉండకుండా తక్షణమే ధాన్యం దిగుమతి చేపట్టి, తూకం ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. అకాల వర్షాల సంభవిస్తే రైతులు తీసుకొచ్చిన ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన టార్పాలిన్లు, నిల్వ సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం అన్‌లోడింగ్‌లో ఆలస్యం జరిగితే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బందితో తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది

**-టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**



సంగారెడ్డి, మే, 16(విజన్ ఆంధ్ర బ్యూరో ) : కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా శనివారం నాడు సంగారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జరిగిన విద్యా వారోత్సవాలకు నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాశాల లో ఆన్లైన్ తరగతుల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన మానిటర్ లను ఆమె లాంఛనంగా ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి ముచ్చటించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల విద్యార్థినులు అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు. భవిష్యత్తు పై స్పష్టమైన దృష్టి తో ఇప్పటినుండే కష్టపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్, ప్రిన్సిపాల్ సునీత, లెక్చరర్ శ్రీనివాస్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు

# ట్రేడింగ్ పేరుతో మోసం .. సైబర్ నేరస్తుడిని పెట్టుకున్న ఖమ్మం పోలీసులు



ఖమ్మం జిల్లా బ్యూరో, మే16 (విజన్ ఆంధ్ర) : ఆన్లైన్ లో ట్రేడింగ్ మరియు ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 18 లక్షల రూపాయలు మోసం చేసిన కేసులలో ఇద్దరిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు పట్టుకున్నారు . వీరిని ఆంధ్ర ప్రదేశ్ రాష్టశీ లోని వెస్ట్ గోదావరి జిల్లాలోని తాడేపల్లిగూడెం లో అరెస్టు చేసినట్లు తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం జిల్లాకు చెందిన ప్రైవేట్ ఉద్యోగికి సామాజిక మాధ్యమాల్లో పరిచయం అయి ఆన్లైన్ లో ట్రేడింగ్ మరియు ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశ చూపారు. వాట్సప్ మరియు ట్రేడింగ్ లింకుల ద్వారా సుమారు 18 లక్షలు రూపాయలు కొల్లగొట్టారు . ట్రేడింగ్ ఇన్వెస్ట్మెంట్ చేసి మోసం చేసిన కేసులోనే కాకుండా వివిధ కేసులలో నిందితుడు గా ఉన్న అక్కౌంట్ హోల్డర్ అయిన సింగంశెట్టి సురేష్ (32) వెస్ట్ గోదావరి జిల్లాలోని తాడేపల్లిగూడెం లో అరెస్టు చేసి ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరిచి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైమ్ డి. ఎస్పీ, పీహెచ్. ఫణిందర్, టాస్క్ లో పాల్గొన్న ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ భూక్యా రవి కుమార్ , ఎస్పై లు రశీజిత్ కుమార్ , విజయకుమార్ లను,హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస రావు ,కానిస్టేబుల్స్ భాను మూర్తి , ,కృష్ణ ప్రసాద్ ,నాగేశ్వరావ్ మరియు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బం దిని ఖమ్మం సీపీ సునీల్ దత్ ప్రత్యేకంగా అభినందించారు.

## స్వయం సహాయక సంఘాల ఆధారిత కమ్యూనిటీ క్రెచ్ ప్రారంభం



హైదరాబాద్, మే 1 (విజన్ ఆంధ్ర) : పట్టణ ప్రాంతాల్లో తక్కువ ఆదాయ వర్గాలకు అందుబాటు ధరల్లో బాలల సంరక్షణ సేవలను అందించేందుకు మొబైల్ క్రెచెస్, మిషన్ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ పావర్టీ ఇన్ మునిసిపల్ ఏరియాస్(మెప్మా), జిహెచ్ఎంసీ సంయుక్తంగా నగరంలో స్వయం సహాయక సంఘాల(ఎస్హెచ్) ఆధ్వర్యంలో కమ్యూనిటీ శిశు క్రెచ్ కేంద్రాన్ని మెప్మా మిషన్ డైరెక్టర్ డి.దివ్య ఐఏఎస్ చెట్ల మీద ప్రారంభించినట్లు నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ పేద కుటుంబాలు ఎదుర్కొంటున్న రెండు కీలక సమస్యలు, సురక్షితమైన బాలల సంరక్షణ సేవలు, మహిళలకు ఉపాధి అవకాశాలు ఈ కేంద్రం ద్వారా పరిష్కారం పొందనున్నాయని పేర్కొన్నారు. 'కేర్ సర్కిల్స్' మోడల్ ద్వారా స్థానిక ఎస్హెచ్ మహిళలకు శిక్షణ ఇచ్చి 'కేర్‌ప్రెన్యూర్స్'గా నియమిస్తూ, తమ సమాజంలోనే చిన్నారుల సంరక్షణ కేంద్రాలను నిర్వహించేలా అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ కె.సత్యనారాయణ, జిహెచ్ఎంసీ యూసీడీ జాయింట్ కమిషనర్ దేవేందర్ రెడ్డి, మెప్మా ప్రతినిధి సుజాత, యూఎన్డీపీ ప్రతినిధి కరీనా, జిహెచ్ఎంసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ పద్మ, మాజీ కార్పొరేటర్ మహ్మద్ అబ్దుల్ సలామ్ షాహిద్ పాల్గొన్నారు.

## బిసి స్టడీ సర్కిల్ సంగారెడ్డి ఆధ్వర్యంలో ఏ ఐ లైఫ్ స్కిల్స్ పైన నాలుగు రోజుల శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం



సంగారెడ్డి, మే, 17( విజన్ ఆంధ్ర బ్యూరో )ద: బిసి స్టడీ సర్కిల్ సంగారెడ్డిలో మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ వారి సహకారంతో "ఏ ఐ,లైఫ్ స్కిల్స్ " పై 4 రోజుల వర్క్ షాప్/శిక్షణను ఈనెల 21 నుండి 26– వరకు నిర్వహించనున్నట్లు సంగారెడ్డి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి శ్రీ. ఎ. జగదీష్ శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు లైఫ్ స్కిల్స్ ,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏ ఐ ) యొక్క ప్రాథమిక అంశాలు, వివిధ అప్లికేషన్ లపై అవగాహన కల్పించడం మరియు జీవనోపాధి కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించే విధంగా తీర్చిదిద్దడం ఈ వర్క్ షాప్ యొక్క ఉద్దేశ్యం. ఆసక్తి గల సంగారెడ్డి మరియు మెదక్ జిల్లాలకు చెందిన అభ్యర్థులు ఈనెల 18నుండి 20 సాయంత్రం వరకు బిసి స్టడీ సర్కిల్ కార్యాలయం, వెలుగు ఆఫీస్ క్యాంపస్, బైపాస్ రోడ్, సంగారెడ్డి నందు ఆఫీస్ వేళలలో నేరుగా వచ్చి వరకు దరఖాస్తు చేసుకోగలరు. మరిన్ని వివరాలకు ఫోన్ నెం.08455–277015, 9494390803 లను సంప్రదించగలరు.

## శాంతినగర్‌లో పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడి

**- 7 మంది అరెస్ట్.. రూ.33 వేల నగదు స్వాధీనం**

కొత్తగూడెం బ్యూరో, మే 17 (విజన్ ఆంధ్ర) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతినగర్ శివార్లలో అక్రమంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు మెరుపుదాడి నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు రహస్యంగా కొనసాగుతున్న పేకాట స్థావరంపై పోలీసులు ఆకస్మికంగా దాడి చేయగా, అక్కడ పేకాట ఆడుతున్న 8 మందిలో 7 మందిని అదుపులోకి తీసుకున్నారు. మరో వ్యక్తి పరారైనట్లు పోలీసులు తెలిపారు. దాడిలో రూ.33 వేల నగదును స్వాధీనం చేసుకుని నిందితులను అన్నపురెడ్డిపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రమాకాంత్ తెలిపారు. పేకాట స్థావరాలపై పోలీసులు చేపడుతున్న చర్యలను స్థానికులు అభినందించారు. పట్టుబడిన నిందితులపై అన్నపురెడ్డిపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు.

## అగ్నిప్రమాదాలపై అవగాహన

మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 16,(విజన్ ఆంధ్ర ) : అగ్నిప్రమాదాలు



సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మంచిర్యాల అగ్నిమాపాక సిబ్బంది శనివారం వెంకటేశ్వర షాపింగ్ మాల్ లో పనిచేసే వర్కర్లకు అవగాహన కల్పించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగినప్పుడు భయ భ్రాంతులకు గురి కాకుండా అగ్నిమాపక పరికరాల వినియోగం, మంటలను అదుపులోకి తీసుకవ చ్చి భవనాల నుంచి ఎలా బయటికి రావడం, పొగనిండిన గదుల్లో నుంచి బయటపడడంపై తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఇళ్లల్లో సిలిండర్ నుండి ఒక్కసారిగా మంటలు వ్యాప్తి చెందినప్పుడు తడి లాంటి గుడ్డను సిలిండర్ పై చుట్టూ వేయాలని అన్నారు. అగ్నిమాపక పరికరం తో స్ప్రే చేసినప్పుడు నిల్చొని వెళ్లకుండా కిందకు వంగుతూ వెళ్లాలని, ముందుగా మన సేఫ్టీ చూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో అగ్నిమాపాక సిబ్బంది రమేష్, చందర్, వెంకటేశ్వర షాపింగ్ మాల్ యజమాని రవి, సిబ్బంది విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాలలో రాణించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 16,(విజన్ ఆంధ్ర ) : విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాలలో రాణించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో విద్యా వారోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన కళలు, హస్త కళలు, సాంస్కృతిక దినోత్సవ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో విద్యా వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కోలాటం, తోలుబొమ్మలాట, బొమ్మల ప్రదర్శన, పేరిణి శివతాండవం, ఒగ్గు కథ, లంబాడి/ఆదివాసి నృత్యం, చిత్రలేఖనం, హస్తకళలు వంటి అంశాలలో విద్యార్థులు ఆసక్తి కలిగి ఉండాలని, కళలతో పాటు క్రీడా రంగంలో రాణించాలని తెలిపారు. వివిధ రంగాలలో నైపుణ్యత సాధించడం ద్వారా నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ అలవడతాయని, టీం వర్క్ పై అవగాహన కలుగుతుందని తెలిపారు. ఏ రంగంలో అయినా గెలుపు, ఓటములు ముఖ్యం కాదని ప్రయత్నించడం మొదటి విజయమని తెలిపారు. వేసవిలో విద్యార్థుల కొరకు ప్రత్యేక వేసవి శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, వివిధ అంశాలలో విద్యార్థులకు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ఐఆర్ ను పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలి

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**
**- ఖమ్మం జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియలో పురోగతి**
**- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**







ఖమ్మం జిల్లా బ్యూరో, మే16(విజన్ ఆంధ్ర): ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ కార్యక్రమం, మ్యాపింగ్ పురోగతిని సమీక్షించారు. ఖమ్మం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎన్నికల అధికారులు తమ బృందాలను సమన్వయం చేసుకుని మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన ఎస్ఐఆర్ షెడ్యూల్ ప్రకారం జూన్ 15 నుండి 24 వరకు సన్నాహక చర్యలు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ కాలంలో బీఎల్ఓ లు, ఎన్నికల సిబ్బందికి ఎస్ఐఆర్‌పై పూర్తి స్థాయి శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి బీఎల్ఓకు ఎస్ఐఆర్ నిబంధనలు, విధి విధానాలు, ఫీల్డ్ వెరిఫికేషన్ విధానం, ఫారాల నిర్వహణపై పూర్తి అవగాహన, పట్టు ఉండేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. శిక్షణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు. ముసాయిదా జాబితా ప్రచురణ అనంతరం ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలు, కొత్త క్లెయిమ్‌లు, దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి మాత్రమే నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తుపై ఫీల్డ్ స్థాయిలో విచారణ నిర్వహించాలని, ఎటువంటి ఫిర్యాదును నిర్లక్ష్యంచేయరాదని సూచించారు. జూలై 31 నుండి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ జరుగుతుందని, సెప్టెంబర్ 28 వరకు వాటి పరిష్కార ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. తుది ఓటరు జాబితాను అక్టోబర్ 1న ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు. మ్యాపింగ్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధుల పాత్ర కేవలం ఇళ్ల గుర్తింపు, వ్యక్తుల గుర్తింపుకు మాత్రమే పరిమితం కావాలని స్పష్టం చేశారు అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ గత వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఖమ్మం జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియలో మంచి పురోగతి సాధించామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఇచ్చిన అన్ని సూచనలను అధికారులు పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆదేశించారు. ప్రజల వద్ద నివాస ధ్రువీకరణకు సంబంధించిన ధ్రువపత్రాలు లేని సందర్భాల్లో ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం వ్యవహరించాలని సూచించారు. స్థానిక అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో స్థానిక పరిస్థితులపై పూర్తి అవగాహన, పట్టు ఉన్న సమర్థులైన బీఎల్‌వోలను నియమించాలని ఆదేశించారు. ఏ ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా అత్యంత జాగ్రత్తగా పనిచేయాలని తెలిపారు. అన్ని బీఎల్‌వోలకు పూర్తిస్థాయి శిక్షణ అందించాలని, క్షేత్రస్థాయిలో ప్రజలతో మాట్లాడే సమయంలో ఎవరూ నిర్లక్ష్యంగా లేదా అనవసర వ్యాఖ్యలు చేయరాదని స్పష్టం చేశారు. ఏదైనా ఓటరు పేరు జాబితాలో లేకపోతే అందుకు గల కారణాన్ని స్పష్టంగా తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ కార్యక్రమం యొక్క ప్రధాన అజెండా అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మిస్ కాకుండా చూడటమేనని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి అభ్యంతరం, క్లెయిమ్, దరఖాస్తును క్షేత్ర స్థాయిలో పూర్తిస్థాయిలో పరిశీలించి పారదర్శకంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. బీఎల్‌వోలు, ఎన్నికల సిబ్బంది ప్రజల్లో విశ్వాసం పెంపొందించేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీఓ శ్రీనివాస్, సంబంధిత జిల్లా అధికారులు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ అన్సారి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం

**- తరుగు పేరుతో రైతులను ఇబ్బందిపెడితే కఠిన చర్యలు**
**- కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేసేందుకు ప్రత్యేక చర్యలు**
**- 167 కొనుగోలు కేంద్రాలకు ప్రత్యేక అధికారుల నియామకం - జిల్లా కలెక్టర్ అంకిత్**



కొత్తగూడెం బ్యూరో మే 17 (విజన్ ఆంధ్ర) : రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని జిల్లా కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు. జిల్లాలో ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోందని ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తూ కొనుగోలు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు . రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన 167 కొనుగోలు కేంద్రాలకు 167 మంది ప్రత్యేక అధికారులను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. ఆయా కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొనే సమస్యలను వెంటనే పరిష్కరించడంతో పాటు కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి జాప్యం చోటుచేసుకోకుండా ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తున్నారని వెల్లడించారు. ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారిస్తూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, టార్పాలిన్లు, తూకం యంత్రాలు, హమాలీలు, రవాణా సదుపాయాలు తదితర అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. రైతులు తీసుకువచ్చే ధాన్యం, మొక్కజొన్నను వేగవంతంగా కొనుగోలు చేసి వెంటనే నిల్వ కేంద్రాలకు తరలించే విధంగా సమన్వయ చర్యలు చేపట్టామని తెలిపారు. జిల్లాలో మొత్తం 94,198 ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరగగా, సుమారు 2,44,915 మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనా వేయబడిందని కలెక్టర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ.2,400 చొప్పున రైతులకు అందిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాకు సంబంధించి 94,822 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటివరకు 11 కొనుగోలు కేంద్రాల ద్వారా 32,546.350 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. కొనుగోలు చేసిన మొక్కజొన్నలో 19,595.350 మెట్రిక్ టన్నులను ఇప్పటికే గోదాములకు తరలించామని, మిగిలిన 12,951 మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కూడా త్వరితగతిన తరలించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో నిల్వలు పేరుకుపోకుండా అవసరమైన రవాణా సౌకర్యాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. లారీల కొరత లేకుండా చర్యలు తీసుకుంటూ నిరంతర లోడింగ్ ప్రక్రియ కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో గన్నీ సంచులు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా 6,50,927 గన్నీ బ్యాగులు సిద్ధంగా ఉంచినట్లు కలెక్టర్ తెలిపారు. మొక్కజొన్న నిల్వ కోసం జిల్లాలోని కొదాడ, బాదలాపురం, మత్తంపల్లి, కుక్కడాం, కరేపల్లి, యెల్లందు, కొత్తగూడెం, లక్ష్మీదేవిపల్లి తదితర ప్రాంతాల్లోని శాస్త్రీయ గోదాములను గుర్తించినట్లు తెలిపారు. మొత్తం 41,814 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం ఉన్న గోదాముల్లో ప్రస్తుతం 19,622 మెట్రిక్ టన్నుల స్థలం వినియోగంలో ఉండగా, ఇంకా 22,192 మెట్రిక్ టన్నుల ఖాళీ నిల్వ స్థలం అందుబాటులో ఉందన్నారు. ధాన్యం తేమ శాతం, తరుగు తదితర అంశాల పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ముఖ్యంగా రైస్ మిల్లర్లు తరుగు పేరుతో అనవసర కోతలు విధించినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణలో ఎటువంటి రాజీ ఉండదని తెలిపారు. ఈ ఏడాది జిల్లాలో అధిక స్థాయిలో ధాన్యం దిగుబడి నమోదవుతున్న నేపథ్యంలో నిల్వల కోసం ప్రత్యామ్నాయ స్థలాలను కూడా ప్రత్యేకంగా గుర్తించి సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అందుబాటులో ఉన్న ఫంక్షన్ హాళ్లు, గోదాములు, పాఠశాల భవనాలను తాత్కాలిక నిల్వ కేంద్రాలుగా వినియోగిస్తూ లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని తెలిపారు . రైతులు ఎటువంటి సమస్యలు ఎదుర్కొన్నా వెంటనే సంబంధిత ప్రత్యేక అధికారులకు లేదా జిల్లా అధికారులకు సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. ఆరుగాలంశ్రమించి పండించిన రైతుల పంటను ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు

## దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద




వరంగల్ జిల్లా ప్రతినిధి మే16(విజన్ ఆంధ్ర); వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శంభునిపేటలో శనివారం సమగ్ర శిక్ష తెలంగాణ మరియు (దివ్యాంగుల ఉపకరణాల సంస్థ) సంయుక్త ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థులకు సహాయక ఉపకరణాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద పాల్గొని దివ్యాంగులకు 115 సహాయక ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులు ఎప్పుడూ ఆత్మస్థైర్యం కోల్పోకూడదని, జీవితంలో ఎల్లప్పుడూ సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు.దివ్యాంగులకు దేవుడు అసాధారణ ప్రతిభను ప్రసాదించాడని, ఆ ప్రతిభను వెలికితీయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన మనోవికాస కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గత విద్యా సంవత్సరంలో ఆగస్టు నెలలో నిర్వహించిన అసెస్‌మెంట్ క్యాంపులో అర్హులుగా గుర్తించిన 99 మంది దివ్యాంగ విద్యార్థులకు గాను మొత్తం 115 సహాయక ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ ఉపకరణాలలో బ్రెయిలీ కిట్లు, మొబైల్ ఫోన్లు, వీల్ చెయిర్లు, వినికిడి యంత్రాలు మరియు ఇతర అవసరమైన ఉపకరణాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు, డా. కె. శ్రీనివాస్, డిఎం&హెచ్ డా. సాంబశివరావు మండల విద్యాశాఖ అధికారి ప్రసాద్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఫీక్,, ప్రత్యేక ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ నెల 18వ తేదీ నుండి ప్రత్యేక కార్యక్రమాలు

**- జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి హనుమంత రెడ్డి**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 16,(విజన్ ఆంధ్ర ) : ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీ నుండి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి హనుమంత రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18వ తేదీ నుండి 23వ తేదీ వరకు జిల్లాలో "యూత్ అండ్ స్పోర్ట్స్" థీమ్ కార్యక్రమాలలో భాగంగా యువతలో ఆరోగ్య చైతన్యం, క్రీడాస్ఫూర్తి, నాయకత్వ లక్షణాల అభివృద్ధి లక్ష్యంగా వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 18వ తేదీన ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు "ఫిట్ అండ్ యాక్టివ్ తెలంగాణ" కార్యక్రమం నిర్వహించబడుతుందని, ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తా నుండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల– జిల్లా క్రీడాధికార సంస్థ మైదానం వరకు మరథాన్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. యువతలో ఉత్సాహాన్ని నింపే విధంగా ఏరోబిక్స్, జుంబా డాన్స్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలోని యువత, విద్యార్థులు, క్రీడాకారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# జిల్లా ప్రజలకు ప్రశాంత వాతావరణం కల్పించడమే, నేర రహిత సమాజాన్ని నిర్మించడం లక్ష్యం.

**- ఎలాంటి నేరాలకు, అసాంఘిక కార్యకలాపాలకు, బెదిరింపులకు, దందాలకు పాల్పడరాదు**
**- పద్ధతి మార్చుకొని వారిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తాం**
**- జిల్లాలో ఇప్పటివరకు 6 గురిపై పిడి యాక్ట్ నమోదు.**
**- రౌడీ షీటర్లు సస్పెక్ట్ షీటర్లతో ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు సమావేశం.**
**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 16, ( విజన్ ఆంధ్ర) రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లు ప్రవర్తన మార్చుకోకపోతే అన్ని రకాలుగా అణచివేస్తామని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. శనివారం స్థానిక ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ లో జిల్లా లోని రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లతో ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పాల్గొని వారికి సూచనలు చేయడం జరిగింది. రౌడీయిజం, గుండాయిజం ప్రజలను మోసం చేయడం, బెదిరించడం లాంటివి చేస్తే చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సత్ప్రవర్తన కలిగిన వారికి రౌడీషీట్లు తొలగించి సరైన న్యాయం చేస్తామని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలను బెదిరించడం, డబ్బులు వసూలు చేయడం, రౌడీయిజం చేయడం లాంటివి మానుకోవాలని సూచించారు. రౌడీ షీటర్ల పై ఉన్న కేసుల వివరాలను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ, నమోదైన కేసులను న్యాయస్థానాల నందు శిక్షలు పడేవిధంగా కృషి చేస్తూ బాధితులకు న్యాయం చేస్తామని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు ప్రశాంత వాతావరణ కల్పించడానికి తన వంతు పూర్తిస్థాయిలో కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లు ఉన్నా, మళ్ళీ తిరిగి గంజాయి దందా మట్కా దందా, రౌడీ ఇజం, హత్యలు, హత్యాయత్నాలు, నేరాలు, ప్రజలను బెదిరించడం, కొట్లాటలు, గొడవలు, దొంగతనాలు, ల్యాండ్ మాఫియా, భూములను ఆక్రమించడం, నకిలీ పత్రాలను సృష్టించడం లాంటివి తిరిగి మొదలుపెట్టిన వారిపై పిడి యాక్టర్ నమోదుకు సైతం వెనకాడ బోనని హెచ్చరించారు. అదేవిధంగా సోషల్ మీడియాలో కత్తులతో పోస్టులు పెట్టడం, రెచ్చగొట్టడం, రౌడీయిజాన్ని ప్రోత్సహిస్తూ ప్రజలను భయభ్రాంతులను గురి చేయడం, లాంటివి చేస్తే సహించేది లేదని తెలిపారు. నేరాలు లేని సమాజాన్ని తయారు చేయడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. రాత్రి సమయాలలో అనవసరంగా బయటకు తిరగవద్దని సూచించారు. జిల్లాలో గత సంవత్సరం 1300 పైగా రౌడీ షీట్స్ సస్పెక్ట్ షీట్స్ నమోదు అయి ఉండగా వాటిలో సత్ప్రవర్తనగా ఉన్న 500 షీట్స్ తొలగించడం జరిగిందని, నూతనంగా 300 జత చేసి పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ప్రతివారం పోలీసులు పిలిచినప్పుడు, ఇంటికి వచ్చినప్పుడు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, శిక్షణ ఐపీఎస్ రాహుల్ కాంత్, ఏఆర్ డీఎస్పీ కమతం ఇంద్రవర్ధన్, సిఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, కే ఫణిధర్, కర్ర స్వామి, ఎస్సైలు విష్ణువర్ధన్, అశోక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డులలో పాయల్ శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 16, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో, జైనథ్ మార్కెట్ యార్డు లకు జొన్న పంటలు అమ్మడానికి మార్కెట్ యార్డులకు వచ్చిన రైతులకు అండగా నిలుస్తూ పాయల్ శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం కొనసాగుతోంది. శనివారం ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో జొన్న పంటలు అమ్మడానికి వచ్చిన రైతులకు ఫౌండేషన్ ప్రతినిధులు అన్నదానం నిర్వహించారు. అలాగే జైనథ్ మార్కెట్ యార్డులో కూడా ఐదవ రోజు అన్నదాన కార్యక్రమం కొనసాగుతోంది.

# ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై కార్యక్రమం



అదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 16, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ మరియు కామర్స్ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ డా. అతి బేగం అధ్యక్షతన విద్యా వారోత్సవాల సందర్భంగా ఆరవ రోజు ఉదయం 11 గంటలకు ఏఐ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం అన్ని కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. నూతన ఆవిష్కరణల గురించి ప్రొజెక్టర్ పై విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రఘు గణపతి, జగ్గారం, కోటయ్య, చంద్రకాంత్, స్వప్న, నరేష్, కునాల్, గజానన్ ఇతర బోధన సిబ్బంది మరియు ఎన్ఎస్ఎస్ క్యాడెట్లు పాల్గొన్నారు.

# బాలకేంద్రంలో ఘనంగా 'కళలు, హస్తకళల సాంస్కృతిక దినోత్సవం

**- ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ రాజర్షిషా**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 16, (విజన్ ఆంధ్ర) చదువుతో పాటు విద్యార్థులు మన సంస్కృతి, సాంప్రదాయాల పట్ల అవగాహన పెంచుకోవాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ప్రజాపాలన- ప్రగతిప్రణాళిక విద్యా వారోత్సవాల్లో భాగంగా శనివారం పట్టణంలోని బాలకేంద్రంలో కళలు, హస్తకళలు, సాంస్కృతిక కార్యక్రమాల దినోత్సవాన్నిఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, విలక్షణమైన కళా నైపుణ్యాలను వెలికితీసేందుకు ఈ విద్యా వారోత్సవాలు ఒక అద్భుతమైన వేదిక అని కొనియాడారు. విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, లలిత కళలు, హస్తకళలు, సాంస్కృతిక రంగాలలో కూడా రాణించాలని పిలుపునిచ్చారు. అలాగే జిల్లాలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు, అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. చదువుతో పాటు విద్యార్థులు మన సంస్కృతి, సాంప్రదాయాల పట్ల అవగాహన పెంచుకోవాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలను, వారు స్వయంగా తయారు చేసిన పలు ఆర్ట్ & క్రాఫ్ట్ వస్తువులను కలెక్టర్ ఎంతో ఆసక్తిగా తిలకించారు. తదుపరి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసపత్రాలను కలెక్టర్ అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్, ఇంచార్జి జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, ఏఎంఓలు లక్ష్మణ్, అజయ్, మాస్టర్ మెట్టు రవి, దత్తు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాదు వ్యవసాయ మార్కెట్ యార్డ్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆకస్మిక తనిఖీ

**- రైతులతో ముఖాముఖి, సమస్యల పరిష్కారానికి తక్షణ ఆదేశాలు జారీ**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 16, (విజన్ ఆంధ్ర) రైతులకు ఇబ్బందుకు కలగకుండా, మార్కెట్ యార్డులో సమస్యల పరిష్కారానికి తక్షణ చేపట్టాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. శనివారం ఆదిలాబాదు వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన నేరుగా మాట్లాడి, కాంటా (తూకం) నిర్వహణ, పట్టీల జారీ, మార్కెట్‌లో మౌలిక వసతుల కల్పనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, ఫిర్యాదులపై సానుకూలంగా స్పందిస్తూ, మార్కెట్‌లో నెలకొన్న రద్దీని, రైతులపై ఉన్న భారాన్ని తగ్గించడానికి ప్రస్తుతమున్న కాంటాలకు అదనంగా మరో ఐదు కాంటాలను (తూకం కేంద్రాలను) తక్షణమే పెంచాలని అధికారులను ఆదేశించారు. అలాగే, రైతులకు ఇబ్బంది కలగకుండా కజ్జర్ల, తలమడుగు గోదాములలో సైతం తగిన ఏర్పాట్లను పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా వృద్ధ రైతుల పట్ల అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించి, మొదటి ప్రాధాన్యత ఇచ్చి, కాంటా పూర్తి చేయాలన్నారు. దీనితో పాటు మార్కెట్ యార్డ్‌లో రైతులకు కనీస వసతుల కల్పనలో ఎలాంటి అలసత్వం వహించవద్దని హెచ్చరించారు. ఎండ తీవ్రత దృష్ట్యా రైతులకు నీడ కోసం అవసరమైన చోట టెంట్లు (షామియానాలు) ఏర్పాటు చేయాలని, స్వచ్ఛమైన త్రాగునీటి సదుపాయం కల్పించాలని ఆదేశించారు. అలాగే, రాత్రి వేళల్లో రైతుల రక్షణ, వారి తెచ్చిన పంట దొంగతనాలకు గురికాకుండా ఉండేందుకు మార్కెట్ యార్డ్ పరిధిలో నైట్ సెక్యూరిటీని మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. ప్రతి రోజు 20 వేల గన్ని సంచులు మార్కెట్ కు రావడం జరుగుతుందని, అధిక మొత్తం లో మార్కెట్ కు జొన్న పంటను తీసుకు రావడం జరుగుతుందని, రవాణా, హమాలీల కొరత సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అంతకుముందు రాంపూర్ రోడ్ లో గల చాణక్య జిన్నింగ్ మిల్ లో 90 వేల బస్తాల సామర్థ్యం గల గోదామును కలెక్టర్ పరిశీలించి, అధికారులకు సిబ్బందికి దిగుమతి ప్రక్రియలో వేగం పెంచలన్నారు. ఈ పరిశీలనలో అడిషనల్ కలెక్టర్ ఆర్.ఎస్.చిత్రు, మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మార్కెటింగ్ అధికారి గజానన్, రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, ఇతర అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# రూపాయికి 'డాలర్' దెబ్బ!!

## రికార్డు స్థాయికి పతనం...




**- చమురు ధరల మంట.. పెట్టుబడుల తరలింపు...**

**- పెరుగుతున్న డాలర్ విలువ...**

**- ఎందుకిలా? పరిష్కారాలేంటి?**




**రామగుండం, మే 16 (విజన్ ఆంధ్ర) :** అంతర్జాతీయ మార్కెట్లో అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి విలువ మునుపెన్నడూ లేని విధంగా అత్యంత దిగువ స్థాయికి పడిపోతోంది. ఇటీవలి కాలంలో రూపాయి విలువ ఏకంగా రూ96 మార్కును దాటి (₹96.14 కి)రికార్డు స్థాయి పతనాన్ని నమోదు చేసింది. ఈ ఏడాదిలోనే రూపాయి దాదాపు 7% పైగా క్షీణించి, ఆసియాలోనే అత్యంత బలహీనమైన కరెన్సీగా నిలిచింది. అసలు రూపాయి ఎందుకు పడిపోతోంది? దీనివల్ల సామాన్యుడిపై, దేశ ఆర్థిక వ్యవస్థపై పడే ప్రభావం ఏమిటి? ఈ గండం నుంచి గట్టెక్కే మార్గాలేవో క్లుప్తంగా పరిశీలిద్దాం.

### రూపాయి పతనానికి ప్రధాన కారణాలు

### ముడి చమురు ధరల మంట

పశ్చిమ ఆసియాలో (ముఖ్యంగా అమెరికా-ఇరాన్ మధ్య) నెలకొన్న యుద్ధ ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ ధరలు బారెల్‌కు 109 డాలర్ దాటాయి. భారతదేశం తన అవసరాలకు కావాల్సిన చమురులో 85% పైగా దిగుమతి చేసుకుంటుంది. చమురు ధరలు పెరిగినప్పుడు, వాటిని కొనుగోలు చేయడానికి భారత్ ఎక్కువ మొత్తంలో డాలర్లను చెల్లించాల్సి వస్తుంది. దీనివల్ల డాలర్‌కు డిమాండ్ పెరిగి రూపాయి విలువ పడిపోతుంది.

### భారీగా తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు

ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అస్థిరత కారణంగా విదేశీ ఇన్వెస్టర్లు భారతీయ స్టాక్ మార్కెట్ల నుండి తమ పెట్టుబడులను వెనక్కి తీసుకుంటున్నారు. సురక్షితమైన ఆస్తిగా భావించే అమెరికా వైపు ఈ పెట్టుబడులు తరలిపోతుండటంతో దేశంలో డాలర్ల నిల్వలు తగ్గి, రూపాయిపై ఒత్తిడి పెరుగుతోంది.

### అమెరికా వడ్డీ రేట్లు & బలమైన డాలర్

అమెరికా ఆర్థిక వ్యవస్థ నిలకడగా ఉండటం, అక్కడ వడ్డీ రేట్లు ఆశాజనకంగా ఉండటంతో అంతర్జాతీయంగా 'డాలర్ ఇండెక్స్' బాగా బలపడింది. ప్రపంచవ్యాప్తంగా ఇన్వెస్టర్లు డాలర్లను కొనుగోలు చేయడానికి మొగ్గు చూపుతున్నారు.

### రూపాయి పతనంతో వచ్చే సమస్యలు ముంచుకొస్తున్న 'దిగుమతి చేసుకున్న ద్రవ్యోల్బణం'

రూపాయి బలహీనపడితే మనం దిగుమతి చేసుకునే ప్రతి వస్తువు ధర పెరుగుతుంది. దీని ప్రభావం నేరుగా సామాన్యుడిపై పడుతుంది.

### ఇంధన ధరల భారం


ముడి చమురు దిగుమతి భారం పెరగడంతో దేశీయంగా లీటర్ పెట్రోల్, డీజిల్ ధరలు 3 వరకు పెరిగాయి. ఇంధన ధరలు పెరిగితే రవాణా ఖర్చులు పెరిగి నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతాయి.

### కరెంట్ అకౌంట్ లోటు పెరుగుదల

ఎగుమతుల కంటే దిగుమతుల విలువ విపరీతంగా పెరిగిపోవడం వల్ల దేశ ఆర్థిక బ్యాలెన్స్ దెబ్బతింటుంది.

### పరిశ్రమలపై ప్రభావం

ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, ఏవియేషన్ (విమానయానం), కెమికల్స్ వంటి దిగుమతులపై ఆధారపడే రంగాలు భారీగా నష్టపోతాయి. విదేశాల్లో చదువుకునే విద్యార్థుల ఖర్చులు, విదేశీ ప్రయాణాలు మరింత ప్రియం అవుతాయి.




### గండం నుండి గట్టెక్కే మార్గాలు (పరిష్కారాలు)

రూపాయి మరింత పతనమై ₹100 మార్కును తాకకుండా నిరోధించడానికి ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాల్సి ఉంది.

### ఆర్బీఐ జోక్యం

రిజర్వ్ బ్యాంక్ తన వద్ద ఉన్న విదేశీ మార్పిడి నిల్వల నుండి డాలర్లను మార్కెట్లోకి విడుదల చేయడం ద్వారా రూపాయి పతనాన్ని తాత్కాలికంగా అడ్డుకోవచ్చు.

### అనవసర దిగుమతులపై నియంత్రణ

ఇప్పటికే ప్రభుత్వం బంగారం, వెండిపై దిగుమతి సుంకాలను 6% నుండి 15%కి పెంచి డాలర్ల ప్రవాహాన్ని అడ్డుకునే ప్రయత్నం చేసింది. ఇలాంటి మరికొన్ని విలాసవంతమైన వస్తువుల దిగుమతులను తగ్గించాలి.

### ఎగుమతులకు ప్రోత్సాహం

ఐటీ, ఫార్మా, టెక్స్‌టైల్స్ వంటి ఎగుమతి రంగాలను బలోపేతం చేయడం ద్వారా దేశంలోకి డాలర్ల రాకను పెంచాలి. రూపాయి పతనం ఎగుమతిదారులకు లాభదాయకం కాబట్టి, దీనిని అవకాశంగా మార్చుకోవాలి.

### రూపాయిలోనే అంతర్జాతీయ వ్యాపారం

రష్యా, యూఏఈ వంటి దేశాలతో చేసినట్లుగా ఇతర దేశాలతో కూడా డాలర్లతో సంబంధం లేకుండా నేరుగా 'రూపాయి' కరెన్సీలోనే వాణిజ్యం సాగించేలా ఒప్పందాలను విస్తృతం చేయాలి. ప్రస్తుత అంతర్జాతీయ భౌగోళిక-రాజకీయ పరిస్థితులు రూపాయిని కలవరపెడుతున్నప్పటికీ, భారతదేశ స్థూల ఆర్థిక మూలాలు బలంగానే ఉన్నాయి. ముడి చమురు ధరలు అదుపులోకి వచ్చి, అంతర్జాతీయ ఉద్రిక్తతలు తగ్గితేనే రూపాయి మళ్లీ కోలుకునే అవకాశం ఉంది.



# ఇసుక కొరతతో నిర్మాణ రంగం కుదేలు..!

**- ఇసుక లేక పనులు లేవు - పనులు లేక జీవనం లేదు..**

**- రాంపుల లేమి బిల్లుల జాప్యం ఉపాధి కోల్పోతున్న కార్మికులు.**

**- ట్రాక్టర్ యజమానుల నుంచి తాపీ మేస్త్రిల వరకు తీవ్ర సంక్షోభం..**

**పాల్వంచ ప్రతినిధి, మే 16 (విజన్ ఆంధ్ర) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో ఇసుక కొరత తీవ్ర స్థాయికి చేరుకుంది. అధికారిక ఇసుక రాంపులు లేకపోవడం, ఉన్న ఒక్క రాంప్ నుంచే తొలకాలు జరిపినా నెలల తరబడి బిల్లులు పెండింగ్‌లో ఉండటం, స్థానిక వాగుల నుంచి ఇసుక తరలిస్తే అధికారుల కేసులు, వాహనాల సీజ్ చర్యలు చేపట్టడం వంటి పరిణామాలతో ట్రాక్టర్ యజమానులు, కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల వరకు నిర్మాణ రంగానికి ఆధారంగా నిలిచిన వందలాది మంది ట్రాక్టర్ యజమానులు ప్రస్తుతం అప్పుల భారంతో కుంగిపోతున్నారు. డీజిల్ ధరలు, వాహనాల మెయింటెనెన్స్ ఖర్చులు పెరుగుతున్న తరుణంలో పని లేక ఆదాయం ఆగిపోవడంతో చాలా మంది వాహనాలను నిలిపివేసే పరిస్థితి ఏర్పడింది. మరోవైపు రోజువారీగా ట్రాక్టర్లపై ఆధారపడి జీవించే డ్రైవర్లు, కూలీలు ఉపాధి లేక పస్తులు ఉండే పరిస్థితి నెలకొంది.

### ఆరునెలలైనా రాని బిల్లులు..!

ప్రభుత్వ అనుమతులతో ఇసుక తొలకాలు నిర్వహించినా బిల్లులు ఆరునెలల వరకు విడుదల కాకపోవడం పరిస్థితిని మరింత క్లిష్టంగా మారుస్తోంది. అప్పులు చేసి పనులు చేసిన ట్రాక్టర్ యజమానులు బిల్లుల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమయానికి చెల్లింపులు లేకపోవడంతో బ్యాంకు ఈఎంఐలు, ఫైనాన్స్ వడ్డీలు చెల్లించలేక ఆర్థికంగా కుదేలవుతున్నామని చెబుతున్నారు.

### స్థానిక వాగుల నుండి ఇసుక తీస్తే కఠిన చర్యలు..

ఇసుక కొరత నేపథ్యంలో కొంతమంది స్థానిక వాగుల నుంచి ఇసుక తరలించేందుకు ప్రయత్నిస్తే పోలీస్, రెవిన్యూ, అటవీ, మైనింగ్ అధికారులు కేసులు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ తవ్వకాలను అరికట్టాల్సిన అవసరం ఉన్నప్పటికీ, ప్రత్యామ్నాయంగా అధికారిక రాంపులు ఏర్పాటు చేయకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని ప్రజలు అంటున్నారు.

### నిలిచిపోయిన నిర్మాణాలు..

ఇసుక అందుబాటులో లేకపోవడంతో పట్టణంలో అనేక నిర్మాణ పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. వ్యక్తిగత గృహ నిర్మాణాలతో పాటు ప్రభుత్వ పథకాల కింద నిర్మిస్తున్న ఇండ్ల పనులు కూడా ఆలస్యమవుతున్నాయి. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అవసరమైన ఇసుక దొరకక లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేసినా, నిర్మాణ సామగ్రి అందుబాటులో లేక పనులు ముందుకు సాగడం లేదని బాధితులు వాపోతున్నారు.

### ఉపాధి కోల్పోతున్న తాపీ మేస్త్రిలు..

నిర్మాణ రంగం స్తంభించడంతో తాపీ మేస్త్రిలు, సెంటరింగ్ కార్మికులు, మజ్దూర్లు కూడా ఉపాధి కోల్పోతున్నారు. రోజువారీ కూలిపై ఆధారపడే కుటుంబాలు ఆదాయం లేక ఆర్థికంగా కష్టాల్లోకి జారుతున్నాయి. ఇసుక లేక పనులు లేవు.. పనులు లేక జీవనం లేదు అనే పరిస్థితి నిర్మాణ రంగ కార్మికులలో కనిపిస్తోంది.

### ప్రభుత్వం వెంటనే స్పందించాలి..

ప్రస్తుత పరిస్థితిని ప్రభుత్వం అత్యవసర సమస్యగా గుర్తించాలని ప్రజలు, ట్రాక్టర్ యజమానులు, కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అధికారిక ఇసుక రాంపులకు వెంటనే అనుమతులు ఇవ్వడం, స్థానిక అవసరాలకు అనుగుణంగా కొత్త రాంపులు ప్రారంభించడం, పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయడం ద్వారా మాత్రమే పరిస్థితి మెరుగుపడుతుందని వారు చెబుతున్నారు. లేనిపక్షంలో ట్రాక్టర్ యజమానులు అప్పుల బారిన పడి రోడ్డున పడే ప్రమాదం ఉందని, వేలాది మంది కూలీలు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణ రంగాన్ని నిలబెట్టాలంటే ఇసుక సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

# మైనర్ బాలిక వాంగ్మూలం నమోదు

హైదరాబాద్,మే16 : మైనర్ బాలికపై లైంగిక దాడి ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి భగీరథ్‌పై పోక్సో కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. బాధితురాలి వాంగ్మూలాన్ని పోలీసులు నమోదు చేశారు. మేడ్చల్ మెజిస్ట్రేట్ ఎదుట బాధితురాలు, ఆమె తల్లి వాంగ్మూలాలను 40 నిమిషాల పాటు రికార్డు చేశారు. ఇప్పటికే బాధితురాలి వాంగ్మూలాలను రెండుసార్లు పోలీసులు నమోదు చేశారు. మరోవైపు, భగీరథ్ దేశం దాటిపోకుండా పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. అతడి కోసం 5 బృందాలు గాలిస్తున్నాయి. భగీరథ్‌పై పోక్సో కేసు నమోదవ్వడంతో అతడితో టచ్‌లో ఉన్నవారిపై, స్నేహితులు, బంధువుల ఇళ్లపై పోలీసులు నిఘా ఉంచినట్లు సమాచారం. బంజారాహిల్స్‌లోని బండి సంజయ్ ఇంట్లో ఒక బృందం తనిఖీలు చేపట్టింది.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.